
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 280, పేజీలు : 12 వెల : 6.50

విద్యుత్‌షాక్‌తో ఏనుగు మృతి 3లో

50 వేల మందికి నాలుగే టాయిలెట్లు
గాజాలో దీనస్థితి 5లో

# ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

## ● ఆహారశుద్ధి రంగంలో ప్రత్యేక కృషి ● జిల్లాకు ఓ ఆహార కేంద్రం ● మిల్లెట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్‌ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలసాగులో రైతులకుఅన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఉద్యాన పంటల ఉత్పత్తులకు పెట్టుబడికి తగిన గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. ప్రత్యామ్నయ పంటల సాగులో భాగంగా ఉద్యాన పంటలు,చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యాన రైతు ఆయా తరుణాల్లో సైతం ఆర్థికంగా పరిపుష్టంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆహరశుద్ది రంగంలో తమ ప్రభుత్వం ఇప్పటికే పలు అడుగులు ముందుకు వేసిందని, పెద్దపెద్ద సంస్థలు ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చాయన్నారు. ఈ రంగంలోను రూ.వందల కోట్లుపెట్టుబడులు వస్తున్నాయన్నారు.

జిల్లాకో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను టార్గెట్‌గా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారు.మొత్తం 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి రావాల్సి వుందన్నారు. చిరుధాన్యాల విషయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. మిల్లెట్ బోర్డు ఏర్పాటు దిశలో చర్యలు ముందుకు సాగుతున్నాయన్నారు. రైతులను ఉద్యానపంటల సాగుదసలో ప్రోత్సహించేందుకు అన్నిరకాలుగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థికవనరుగా గుర్తించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు.అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు. ఆహారశుద్ది రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు.

రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ది రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్దితి గతులకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ది విధానం అమల్లోకి వచ్చినందున రైతు భరోసా కేంద్రాలు ప్రాధమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్షకేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ప్రాసెసింగ్ రంగంలో మామిడి, అరటితో, చీనీ, బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన రంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన

≫2



బుధవారం 96వ పడిలోకి ప్రవేశించిన బిజెపి అగ్రనేత అద్వానీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

# అద్వానీకి 96 వసంతాలు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ అగ్ర నేత, మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వాని (ఎల్‌కే అద్వాని) 96 వ సంవత్సరంలో అడుగుపెట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్ ఢిల్లీలోని అద్వానీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పలువురు కేంద్రమంత్రులు, పార్టీ సీనియర్‌నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు చెప్పి ఆశీస్సులు అందుకున్నారు. 1927 నవంబరు 8న ఆయన జన్మించారు. బిజెపి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 2 లోక్‌సభస్థానాలున్న బిజేపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడంలో అద్వానీదే కీలక పాత్రగా చెప్పవచ్చు.

### ఐఆర్ఆర్ కేసుపై

# ఎసిబి కోర్టులో విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాల చేసారన్న అభియోగాలపై చంద్రబాబుపై నమోదైన కేసులో విజయవాడ ఎసిబి కోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఈ విచారణను ఈ నెల 29వ తేదికి వాయిదావేసింది.ఐఆర్ఆర్ కేసులో మాజీ మంత్రి పి,నారాయణ అక్రమాలకు పాల్పడ్డారని నేటి విచారణ సందర్భంగా సిఐడి పిటిషన్ వేసింది. ఐఆర్ఆర్ కేసు విచారణను ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఇక చంద్రబాబు స్కిల్ స్కామ్‌పై క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే సుప్రీం కోర్టు తీర్పు రిజర్వు చేసింది.ఈ తీర్పు నేడు వెలువడుతుందని చంద్రబాబు న్యాయవాదులు భావించారు. అయితే తీర్పు వెలువడలేదు. మరో పక్క ఈ నెల 9న చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ జరుగుతుంది. సుప్రీం కోర్టు చంద్రబాబు కేసుల విషయంలో వెలువరించే నిర్ణయాన్ని అనుసరించి కొన్నికేసుల్లో పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు విచారించే అవకాశం ఉంది.

### ఆస్తుల కేసులో సిఎం జగన్‌కు

# తెలంగాణ హైకోర్టు నోటీసులు

### హరిరామజోగయ్య పిల్ విచారణ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** ఆస్తుల కేసులో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి.. తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదావేసింది. 2024లో ఎపి శాసనసభ ఎన్నికలు జరిగేలోగా జగన్‌పై నమోదైన కేసులను తేల్చాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ మాజీ ఎంపి, కాపు సంక్షేమ సంఘం నేత హరిరామ జోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రావణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. పిటి షనర్ తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం ప్రజాప్రయోజన వ్యాజ్యంగా విచారించేందుకు అంగీకరించింది. పిల్‌గా నమోదు చేసి నంబరింగ్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. జగన్‌తో పాటు సిబిఐని కూడా ప్రతివాదిగా చేర్చాలని ధర్మాసనం నోటీసులు జారీ

≫2

కోటంకలో పరువు హత్య 2లో

### 'నాట్ బిఫోర్ మి'

# విచారణ నుంచి తప్పుకొన్న జడ్జి

### ఎంపి రఘురామ పిటిషన్

**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తూ వైకాంగ్రెస్ పార్టీ రెబెల్ ఎంపి కనుమూరి రామకృష్ణంరాజు దాఖలు చేసిన ప్రజావ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సిఎం జగన్.ఆయన బంధుగణం, వివిధ కంపెనీలకు రూ.కోట్లులో అనుచిత లబ్ధి చేకూరులా వైకాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, రూపొందించిన పాలసీలపై సిబిఐ దర్యాప్తు కోరుతూ రఘురామ ఫిల్ వేసారు.

దీనిపై " నాట్ బీఫోర్‌మీ" అంటూ విచారణ నుంచి జస్టిస్ రఘునందనరావు తప్పుకున్నారు.ఈ పరిస్థితుల నడుమ రఘురామ ఫిల్ విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించారు. నర్సాపురం నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా లోక్‌సభ సభ్యునిగా గెలిచిన రఘురామ కృష్ణరాజు మూడేళ్లకుపైగా తన పార్టీపై ధ్వజమెత్తున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పలు పిటిషన్లు వేసారు. తాజాగా ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలుచేస్తూ పిటిషన్‌ను వేసారు.ఈ

≫2

# వారికి సామాజిక న్యాయం తెలుసా?



### బస్సు యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్నదొర

### వైఎస్సార్సీ, టిడిపి పాలనల మధ్యగల తేడాను ప్రజలు గమనించాలి : మంత్రి

**మెంటాడ (విజయనగరం జిల్లా), నవంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక స్పృహ. సామాజిక న్యాయం అంటే ఏంటో టిడిపి నాయకులకి, జనసేన నాయకులకి తెలియదని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. ఈ కారణంగానే టిడిపి నాయకులు, జనసేన నాయకులు వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర గురించి అవహేళనగా మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం విజయనగరం జిల్లా సాలూరు నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్సీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. అంతకు ముందు మెంటాడ మండలం పోరాం గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాజన్నదొర మాట్లాడుతూ టిడిపి పాలనకు, వైఎస్సార్సీ పాలనకు మధ్య ఉన్న తేడాని గమనించాలని ప్రజలకు సూచించారు. అంబేడ్కర్, జ్యోతిబా పూలే, జగ్జీవన్ రామ్, అల్లూరి సీతా రామరాజు, కొమురం భీం గురించి టిడిపి నాయకులు, జనసేన నాయకులకు తెలియదని ఆక్షేపించారు. వీళ్లందరి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోని భగవద్గీత, బైబిల్,ఖురాన్ లాగా భావించబట్టే జగన్ హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారని రాజన్నదొర స్పష్టం చేశారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఒక్క హామీని కూడా టిడిపి నెరవేర్చలేదని అపహాస్యం చేశారు. గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలకే దిక్కులేదంటే తగుదునమ్మా అంటూ ఇప్పుడు మళ్లీ టిడిపి కొత్త హామీలతో జనంలోకి వస్తోందని ఎద్దేవా చేశారు.

వైఎస్సార్సీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర విజయవంతంగా కొనసాగుతోందన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు చేపట్టిన ఈ యాత్రకి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. ఉత్తరాంధ్రా ప్రాంతానికి చెందిన వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనేదే సిఎం జగన్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఒక గిరిజనుడికి ఉప ముఖ్యమంత్రి పదవి లభించిందని, వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులయ్యారని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఉదహరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో

≫2

## ● ఇసుక కేసు

### చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ

# 22కు వాయిదా



**విజయవాడ, నవంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత ఇసుక విధానం ముసుగులో అవినీతికిపాల్పడ్డారని, రాష్ట్ర ఖజానాకకు భారీగా నష్టం తెచ్చారంటూ సిఐడి విపక్షనేత నమోదు చేసిన కేసులో చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఈ నెల 22వ తేదికి వాయిదా వేసారు. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సిఐడిని ఆదేశించింది.రాజకీయ కార్యకలాపాలకు తనను దూరంగా ఉంచాలని, న్యాయ విచారణ ప్రక్రియలో మునిగిపోయేలా చేయాలని, ఇతరత్రా తనను మానసికంగా వేధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో ఆరోపించారు.తనను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ ఉద్దేశమని చంద్రబాబు తన పిటిషన్‌లో కోర్డుకకు వివరించారు. వైకాంగ్రెస్‌పార్టీ పాలనలో ఇసుక అక్రమాలు,అవినీతిపై తాను,ఇతర ప్రతిపక్షాలు కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామన్నారు. తమ నోళ్లు మూయించాలనే తమపై కేసు పెట్టారని తెలిపారు.ప్రభుత్వం ప్రతీకారానికి పాల్పడుతుందన్నారు.ఈ అంశాన్ని విచారిస్తామని, సిఐడి కౌంటరు దాఖలుచేయాలని హైకోర్టు ఆదేశించింది. ఇప్పటికే చంద్రబాబుకు అనారోగ్య కారాణాలతో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్‌లభించింది. నిన్న హైదారాబాద్‌లో ఆయనకు కంటి శస్త్ర చికిత్స జరిగింది.

**ఫైబర్‌నెట్ స్కామ్ కేసు సుప్రీంకోర్టులో విచారణ**

సిఐడి చంద్రబాబును నిందితునిగాపేర్కొంటూ కేసు నమోదు చేసింది..ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు తన లాయర్ల ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈకేసు విచారణను గతంలో సుప్రీంకోర్టు ఈ నెల 9కి వాయిదా వేసింది. గురువారం ఈ కేసు విచారణ జరుగాల్సి వుంది.ఈ కేసు కన్నా ముందు చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా వివిధ కేసుల్లో తనను అక్రమంగా చేర్చారంటూ సుప్రీం కోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయ స్థానం తీర్పును ప్రకటించే అవకాశం ఉంది.

### 'దిశ' యాప్ పేరుతో

# ఏదో దందా?

### పురుషుల మొబైల్స్‌లోకి ఎలా వెళ్తోంది?

### టిడిపి కార్యకర్తలపై 60 వేల తప్పుడు కేసులు

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనాసుర పాలనలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆవేదన వ్యక్తం చేవారు.. తెచ్చిన దిశా చట్టానికి దిక్కూమొక్కూ లేదన్నారు. మహిళల భద్రత అంటూ సర్కారు తెచ్చిన దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని పేర్కొన్నారు మహిళలు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన దిశ యాప్ పురుషుల మొబైల్‌లో బలవంతంగా డౌన్ లోడ్ చేయించటం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఇదే విషయాన్ని ప్రశ్నించిన అనకాపల్లి జిల్లా రేగుపాలెంకు చెందిన సైనికుడు సయ్యద్ ఆలీముల్లాపై పోలీసులు గూండాల్లా దాడి చేయటం దారుణమని పేర్కొన్నారు. దేశభద్రత కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టే సైనికుడు, ఎపికి వస్తే ఆయన ప్రాణాలకు రక్షణలేని దుస్థితి నెలకొందని లోకేష్ వ్యాఖ్యానించారు.

**సైకో కళ్లల్లో ఆనందం కోసమే తప్పుడు కేసులు:**

తప్పుడు కేసులు బనాయించటంలో కొంతమంది పోలీసులు గిన్నిస్‌బుక్‌లో స్థానం కోసం పోటీ పడుతున్నట్టుగా కన్పిస్తోందని లోకేష్‌పేర్కొన్నారు. రొంపిచర్లకుచెందిన నరసరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డిని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల కేసు విచారణకంటూ తీసుకెళ్లి అక్రమ మద్యం కేసులో ఇరికించారని ఆరోపించారు.

గత నాలుగున్నరేళ్లుగా టిడిపి కార్యకర్తలు, నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా 60వేల తప్పుడు కేసులు బనాయించారని దుయ్యబట్టారు. సైకో సిఎం కళ్లల్లో ఆనందం కోసం న్యాయదేవత కళ్లకు గంతలుకట్టి టిడిపి కేడర్‌ను ఇబ్బందుల పాల్జేస్తున్న కొంతమంది పోలీసులు త్వరలో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

### బస్సు దుర్ఘటన కేసు

# డ్రైవర్, డిపోమేనేజర్ సస్పెన్షన్

### మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వోద్యోగాలివ్వడానికి హామీ




**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ఇటీవల జరిగిన ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించనున్నారు. ప్రభుత్వం ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయించింది. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నారు. సిఎం ఆదేశాలకు అనుగుణంగానే మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ వెన్నెల శ్రీను ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపారు. ప్రమాద ఘటనలో మృతురాలు మోతాని కుమారి కుమారుడు కిశోర్‌బాబుకు అతని అర్హతలను అనుసరించి క్లాస్-4 ఉద్యోమివ్వాలని ప్రతిపాదించారు.చనిపోయిన మరో చిన్నారి చెర్రీ తండ్రి ఎలిషాను ప్రభుత్వ డ్రైవర్‌గా మార్చాలని తహసీల్దార్ ప్రతిపాదన చేసారు.

ఎలిషా ప్రస్తుతం రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వర రావువద్ద ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆర్టీసీలోనే అవుట్ సోర్సింగ్


≫2

# నేటినుంచి 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం

### గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం: సజ్జల

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.ఈ విషయంలో గత ప్రభుత్వ హాయంలో 17వ స్దానంలో ఉంటే, సిఎం జగన్ పాలనలో 9వ స్దానంలో ఉన్నామన్నారు.కరోనా కారణంగా రెండేళ్లు ఆర్థిక సంక్షోభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పని చేసామన్నారు.ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ఆపలేదన్నారు.ఏపీలో ఈ నెల 9 నుంచి "వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం ప్రారంభమవుతుంది. సిఎం జగన్ పాలనలో జరిగిన సంక్షేమం.అభివృద్ధిని ప్రజలకు ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ యంత్రాంగం ప్రజల ముందు ఉంచుతుంది.సచివాలయాల ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుపెడతారు.ఇది కదా అభివృద్ధి అంటే అని అధికార యంత్రాంగం ప్రజలకు నేరుగా వివరిస్తుంది.ఈ సందర్భంగా బుధవారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగున్నర

≫2



బుధవారం డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌లో ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్‌సింగ్, సిఎం పుష్కర్ సింగ్‌తో రాష్ట్రపతి ముర్ము

## ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

≫ రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు. దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టం కాగలమనే నమ్మకం, గ్యారెంటీని కలుగుతుందన్నారు. రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, ఇతరంశాలపైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఆయా పథకాలను అమలు చేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలు మార్గదర్శకాలు, సూచనలు చేసారు. రైతులకు అవసరమైన పనిముట్లను రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. తమ ప్రభుత్వం ఆహారశుద్ధిరంగంలో తీసుకుని వస్తున్న విధానాల వలన టమోటా సహా ఆయా పండ్లతోటలకు నష్టాలు లేని పరిస్థితులు ఏర్పడనున్నాయన్నారు.
రైతులు మార్కెట్ ఆటుపోటులను తట్టుకునే దిశలో చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి తాము అమలులోకి తెచ్చిన పాలసీకి మంచి స్పందన లభిస్తుందన్నారు. చిరుధాన్యాలకు మార్కెటింగ్‌ను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చిరుధాన్యాలను అందించే దిశలో చర్యలు తీసుకున్నామన్నారు.



ఆగ్రాలోని తాజ్‌మహల్ వద్ద యమున ఒడ్డున పేరుకుపోయిన చెత్తా చెదారం. అదే వాయు కాలుష్యానికి కారణం

# రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆదేశాలు బేఖాతరు

**అమరావతి, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలను కలెక్టర్లు, కిందిస్థాయి అధికారులు ఖాతరుచేయటం లేదని, ప్రతిపక్షాలు, ప్రజల విజ్ఞప్తులను కూడ బుట్టదాఖలు చేస్తున్నారని టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతోపాటుపార్టీ శ్రేణులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికార పార్టీ అండతో తప్పులు చేస్తున్న క్రిందిస్థాయి ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. చాలా చోట్ల జిల్లా కలెక్టర్లు, ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలను అమలు చేయటం లేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఆదేశాలు ఇచ్చారు. ఎన్ని అమలయ్యాయి.. తప్పుచేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై దృష్టిపెట్టి కఠినంగా వ్యవహరించాలని రాష్ట్రఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఈబృందంలో టిడిపి నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎ షరీఫ్, వర్ల రామయ్య, పరుచూరి అశోక్‌బాబు, పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.
అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.. ప్రజలు వైఎస్సార్సీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పసిగట్టిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం ఓటర్ల జాబితాలో అవకతవకలకు తెరలేపిందని, దొంగ ఓట్లుసృష్టించటం, అర్హుల ఓట్లు తొలగించటం అనే తంతుని నిరంతరం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా దొంగఓట్ల కోసమే జగన్‌రెడినడ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు కన్పిస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఉపాధ్యాయులు, కొందరు ప్రభుత్వాధికారులు ఎన్నికల వ్యవస్థలో కీలకంగా పనిచేసేవారన్నారు. కానీ జగన్‌రెడ్డి ఒక దుర్బుద్ధితో వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ఆ వ్యవస్థలు ఎన్నికల ప్రక్రియలో వేలు పెట్టటం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం రివాజుగా మారిందన్నారు. ఈ మాట ఏం అనటం లేదని, అన్ని పార్టీలు, ప్రజలే అంటున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మీడియాలో వచ్చే కథనాలు కూడ ప్రజల అభిప్రాయాన్ని ధృవీకరిస్తున్నాయని తెలిపారు.

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చెట్టుకి ఓటుహక్కు కల్పించారు:**
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఒక చెట్టుని ఓటర్ల జాబితాలో ఓటు హక్కు ఉన్న వ్యక్తిగా ఈ ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. ఒక్కో వ్యక్తికి మూడు, నాలుగుచోట్ల దొంగఓట్లు కల్పించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాధారణ వ్యక్తులకు కాదు, ఏకంగా ప్రభుత్వ పెద్దలు, మంత్రులుగా ఉన్నవారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు. అనిల్‌కుమార్ ఎవరో ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా? అనిప్రశ్నించారు. ఇలాంటి అనైతిక పద్ధతుల్లో మరీ ముఖ్యంగా కేవలం దొంగ ఓట్లతోనే వచ్చేఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## ప్రజల విజ్ఞప్తులు బుట్టదాఖలు

### దొంగ ఓట్లు, అర్హుల పేర్లు తొలగింపుపైనే ప్రభుత్వం దృష్టి

### ఎన్నికల కమిషన్‌ను కలసిన అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు

**ప్రతిపక్షాల విజ్ఞప్తులు, ఎన్నికల సంఘం ఆదేశాలను జిల్లా కలెక్టర్లు, అధికారులు బుట్టదాఖలు:**
ఎప్పటికపుడు ఎన్నికల ప్రక్రియలోజరిగే తప్పులు, ఓటర్ల జాబితాకు సంబంధించిన తప్పుల్ని స్థానికంగా ఉండే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తున్నామని, వారు స్పందించకపోతే ఎపుడూ వీలైతే అపుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలుస్తున్నామని తెలిపారు. కానీ పైస్థాయి నుంచి వచ్చే ఆదేశాలను జిల్లా కలెక్టర్లు బుట్టదాఖలు చేస్తున్నారని తెలిపారు. దొంగ ఓట్లు, అర్హులైన ఓట్లు తీసేసిన దానికి సంబంధించి ఆధారాలతోసహా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తున్నా వారుస్పందించటం లేదన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో**
ఓట్ల సమస్యలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే. వాటిని పరిష్కరించకుండా మరలా కొత్త ఫామ్6, ఫామ్7, ఫామ్ 8 ఇతర ఇవరాలు అడగటం సరికాదన్నారు. కొత్త ఓటర్ల చేర్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగించటం అదేవిధంగా ఓటర్ల జాబితాను సరి చేయటం అనేది ఎన్నికల ప్రక్రియలో చాలా కీలకమని అన్నారు.. గతంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ చేసినపుడు పైన చెప్పిన మూడు



అంశాలకు సంబంధించి అధికారులు, బిఎల్వోలు ఓటర్ల నుంచి సమాచారం సేకరించేవారన్నారు. కానీ గత నెలలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన డ్రాఫ్ట్‌ఓటర్ లిస్ట్ చూశాక ఆ సమాచారంపై క్షేత్ర స్థాయి సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోలేదని అర్థమైందన్నారు.. ఫామ్6, ఫామ్7, ఫామ్8 వివరాలు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో కన్పిస్తున్నాయి గానీ, ఓటర్ల జాబితా సవరణలో వాటికి సంబంధించిన మార్పులు, చేర్పులు కన్పించటం లేదన్నారు.. 2లక్షల 9వేల ఫామ్6 దరఖాస్తు చేస్తే, ఆ వివరాలు ఎన్నికల కమిషనప్ వెబ్‌సైట్‌లో నమోదయ్యాయని అన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాటికి సంబంధించిన ఓటర్ల చేర్పుల ప్రక్రియ జరగలేదన్నారు. అలాగే ఫామ్ 7 దరఖాస్తులు 5.58 లక్షలు ఇచ్చామని, ఓటర్ల జాబితాలో సవరణలుసూచిస్తే, ఫామ్ 8 దరఖాస్తులు 7.18 లక్షల వరకు ఎన్నికల కమిషన్‌కు అందించామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 214123
2nd Prize Rs.7000/- 89539
3rd Prize Rs.3500/-
08468 18397 39857 43346 46344
55185 65550 76102 85834 93130
4th Prize Rs.200/-
0207 0592 2000 2275 4361 4372 5342
6121 8330 9315
5th Prize Rs.100/-
0273 0510 2860 5576 5691 6023 7705
7992 9036 9609
6th Prize Rs.50/-
0052 1311 3011 4775 6055 7341 8571
0090 1447 3042 4920 6186 7589 8624
0093 1570 3324 5035 6382 7609 8689
0185 1662 3395 5051 6662 7642 8868
0199 1714 3541 5296 6690 7724 8946
0530 1716 3748 5363 6749 7733 9127
0556 1976 3967 5379 6752 7746 9456
0682 2041 4050 5488 6766 7767 9470
0685 2109 4114 5519 6831 7847 9737
0722 2144 4145 5528 6880 7850 9797
0790 2145 4149 5800 7148 7938
0844 2287 4170 5809 7209 7946
1127 2380 4485 5900 7248 8009
1159 2406 4592 5928 7275 8235
1212 2641 4683 5990 7312 8461

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 126709
2nd Prize Rs.7000/- 35733
3rd Prize Rs.3500/-
02652 06692 10367 21197 41215
44352 50696 56958 58768 63530
4th Prize Rs.200/-
1185 1423 2347 3036 3460 4331 5342
5486 9234 9458
5th Prize Rs.100/-
3216 3367 4756 5206 5650 6496 7135
8714 9556 9805
6th Prize Rs.50/-
0038 1206 2648 4874 6762 7744 8991
0200 1459 2826 4955 6821 7820 9119
0273 1547 2947 5215 6837 8006 9171
0308 1671 2997 5251 6948 8021 9518
0314 1690 3106 5280 7067 8027 9536
0685 1792 3189 5382 7108 8044 9645
0743 1913 3439 5402 7334 8147 9769
0808 1975 3913 5424 7403 8333 9784
0894 2091 4041 5646 7457 8378 9915
0921 2158 4089 5709 7600 8408 9992
0923 2205 4376 5776 7603 8510
0947 2217 4404 5867 7605 8633
1109 2228 4463 6216 7622 8696
1125 2484 4510 6491 7680 8801
1129 2613 4710 6536 7730 8837

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 325978
2nd Prize Rs.7000/- 56528
3rd Prize Rs.3500/-
00948 01462 06504 23251 29970
31317 41508 59685 86221 87795
4th Prize Rs.200/-
1925 2641 4485 5171 5265 5648 8411
8766 8824 9276
5th Prize Rs.100/-
1618 1945 2502 5103 6853 7600 8565
8951 9231 9941
6th Prize Rs.50/-
0006 1735 3183 4909 6365 7877 8888
0012 1752 3394 5121 6402 7887 8972
0076 1787 3405 5153 6522 7929 8993
0119 1821 3457 5175 6549 8053 9026
0267 1879 3535 5312 6567 8081 9056
0303 1960 4122 5342 6709 8095 9223
0344 2116 4239 5517 7200 8139 9455
0379 2138 4258 5528 7237 8170 9546
0506 2257 4312 5602 7346 8194 9553
0598 2504 4351 5718 7457 8283 9752
1149 2725 4454 5737 7512 8321
1301 2771 4467 6042 7679 8571
1342 2776 4514 6142 7731 8603
1608 2999 4571 6232 7754 8639
1694 3172 4894 6277 7829 8739

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 273856
2nd Prize Rs.7000/- 70147
3rd Prize Rs.3500/-
03995 04894 05035 28049 37160
50008 59140 80140 96882 97590
4th Prize Rs.200/-
0020 2653 3472 4918 7045 8222 8619
8838 9195 9898
5th Prize Rs.100/-
1087 1268 2125 3642 4054 4094 5702
5916 8213 8438
6th Prize Rs.50/-
0210 1855 3457 4248 5950 8033 9312
0581 1975 3471 4295 5959 8037 9374
0741 2082 3532 4343 5964 8157 9608
0778 2236 3554 4491 6053 8307 9614
0792 2293 3588 4515 6215 8327 9669
1063 2452 3620 4651 6702 8346 9725
1084 2479 3774 4666 6723 8410 9760
1242 2657 3801 5148 6870 8528 9782
1280 2768 3860 5214 6951 8614 9858
1352 2817 3991 5228 7168 8683 9983
1414 2867 4070 5424 7257 8774
1623 2898 4078 5525 7509 8795
1743 2903 4157 5820 7555 9000
1776 3062 4167 5835 7817 9166
1837 3229 4212 5883 7963 9278

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 542263
2nd Prize Rs.7000/- 99810
3rd Prize Rs.3500/-
05068 09984 11764 11812 18818
36472 48078 53241 76017 99801
4th Prize Rs.200/-
0034 1476 1738 2266 2411 2459 3726
4478 7201 7630
5th Prize Rs.100/-
0294 0873 1399 2534 3057 3370 4692
4825 5286 7220
6th Prize Rs.50/-
0042 1253 2957 4115 6051 7597 8564
0087 1304 3082 4190 6116 7638 8742
0101 1307 3137 4486 6397 7724 8927
0280 1331 3220 4490 6516 7755 9143
0414 1396 3379 4633 6539 7847 9148
0451 1603 3570 4642 6613 7881 9204
0539 1687 3580 4705 6650 8011 9208
0626 1961 3603 4891 6791 8146 9792
0669 1991 3657 4966 6799 8159 9830
0824 2177 3720 5064 6864 8189 9871
1021 2194 3755 5280 7060 8197
1159 2375 3848 5381 7221 8239
1178 2442 3854 5418 7327 8335
1216 2741 4030 5628 7351 8420
1245 2953 4052 5705 7426 8512

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 984260
2nd Prize Rs.7000/- 78656
3rd Prize Rs.3500/-
03804 04114 06490 15254 32205
32923 36431 47938 61040 93105
4th Prize Rs.200/-
0616 2995 3823 5577 6922 7364 8152
8481 9535 9713
5th Prize Rs.100/-
1320 1569 3660 4233 4786 5405 5762
6912 7109 8513
6th Prize Rs.50/-
0196 1933 3247 4956 6443 7792 9256
0730 2033 3249 5097 6466 7933 9280
0797 2160 3710 5146 6662 8070 9351
0811 2281 3726 5193 6762 8211 9358
1002 2290 3735 5194 6811 8229 9414
1017 2418 3979 5227 6887 8298 9544
1032 2498 4144 5323 6888 8319 9577
1144 2605 4169 5340 6891 8623 9740
1168 2610 4249 5437 6941 8726 9881
1176 2744 4277 5452 7076 8937 9930
1255 2954 4391 5721 7106 9086
1541 3080 4407 5767 7407 9137
1581 3112 4556 5971 7588 9154
1755 3175 4878 6167 7589 9165
1781 3203 4952 6417 7629 9236

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 414304
2nd Prize Rs.7000/- 62830
3rd Prize Rs.3500/-
39565 47800 53518 69336 69507
80050 80720 81547 81927 95821
4th Prize Rs.200/-
1680 2182 3039 4249 6306 6527 8571
9692 9863 9865
5th Prize Rs.100/-
0039 1837 4248 4392 4584 4589 4699
7437 7933 8640
6th Prize Rs.50/-
0052 1860 3425 4721 6109 7331 9365
0091 1880 3469 4812 6166 7470 9409
0220 1944 3582 4813 6187 7635 9417
0373 2042 3896 4858 6276 7656 9489
0744 2512 3902 4872 6447 7839 9598
0815 2628 3970 4953 6507 8033 9715
0888 2667 4001 5184 6513 8116 9751
0990 2767 4223 5231 6592 8358 9779
1136 2886 4228 5264 6868 8623 9818
1240 2910 4438 5269 6872 8637 9933
1389 3026 4549 5335 6876 8721
1419 3208 4553 5514 6970 8950
1423 3270 4563 5523 7067 9021
1492 3274 4674 5571 7176 9142
1624 3361 4686 5913 7200 9171

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 816224
2nd Prize Rs.7000/- 84853
3rd Prize Rs.3500/-
01775 13809 15823 16349 28496
42555 46888 61850 66603 76632
4th Prize Rs.200/-
0125 3107 3391 4405 4735 6080 7714
7888 8208 8434
5th Prize Rs.100/-
0897 1727 1786 5078 5163 6620 7484
8012 8086 9599
6th Prize Rs.50/-
0038 2007 3261 4319 5832 7168 8258
0194 2022 3365 4577 5845 7235 8597
0372 2223 3384 4632 5878 7269 8603
0595 2339 3480 4688 5879 7415 8777
0597 2438 3641 4978 5891 7435 9014
0639 2547 3661 5059 5892 7604 9072
1007 2579 3685 5107 6212 7719 9100
1045 2600 3714 5112 6310 7754 9366
1307 2711 3782 5149 6509 7796 9435
1347 2717 3882 5231 6661 7827 9576
1396 2745 4020 5335 6800 7972
1453 2873 4076 5402 6833 8003
1552 3023 4094 5517 6900 8010
1807 3049 4122 5610 7034 8017
1929 3135 4145 5638 7145 8102

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 647445
2nd Prize Rs.7000/- 36181
3rd Prize Rs.3500/-
12021 16298 30786 40217 60300
63712 68445 75147 75299 95426
4th Prize Rs.200/-
0533 0594 1701 2617 5421 5935 8039
8728 8770 8911
5th Prize Rs.100/-
0392 1237 1867 2682 3521 4628 4894
7747 8179 9424
6th Prize Rs.50/-
0014 1691 2904 4009 5593 7514 8969
0030 1732 2991 4057 5708 7853 9003
0110 2078 3131 4064 5873 8219 9130
0305 2110 3147 4224 5879 8238 9143
0474 2283 3160 4281 5924 8348 9479
0514 2302 3325 4417 6079 8354 9524
0530 2368 3342 4437 6469 8408 9707
0700 2396 3430 4692 6522 8428 9745
0854 2425 3491 4700 6576 8433 9769
0978 2595 3512 4764 6683 8482 9966
1133 2633 3532 4807 6730 8517
1167 2661 3546 4812 6882 8801
1295 2690 3672 5216 6945 8818
1357 2781 3770 5244 6965 8865
1615 2858 3816 5527 7059 8959

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 746897
2nd Prize Rs.7000/- 38175
3rd Prize Rs.3500/-
16514 40904 42850 45849 48673
52296 58665 76435 82652 91326
4th Prize Rs.200/-
3116 3464 3971 4206 4306 4601 5007
5842 7907 8899
5th Prize Rs.100/-
0774 1310 1841 3566 3832 4269 4901
7070 7655 9063
6th Prize Rs.50/-
0271 1078 3191 4549 5871 7344 8460
0287 1082 3277 4606 5893 7347 8547
0337 1342 3394 4664 5969 7506 8572
0386 1652 3571 4702 6168 7520 8949
0395 1718 3593 4759 6184 7597 9214
0411 1746 3606 4846 6197 7682 9393
0473 1776 3694 4857 6230 7835 9777
0518 1879 3961 4895 6292 7884 9908
0608 2031 4077 5240 6304 7954 9982
0630 2174 4110 5312 6423 8035 9997
0654 2351 4153 5363 6564 8217
0687 2445 4155 5369 6786 8227
0837 2848 4156 5488 6915 8339
0851 3035 4397 5511 6931 8418
0991 3095 4476 5553 7177 8422

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 685310
2nd Prize Rs.7000/- 52632
3rd Prize Rs.3500/-
17334 28211 28968 39145 39702
41567 63122 74606 85816 96217
4th Prize Rs.200/-
4248 4809 6457 6649 6680 7147 7937
9121 9237 9577
5th Prize Rs.100/-
2105 3518 3809 4282 4412 6122 6511
6604 7505 7577
6th Prize Rs.50/-
0055 2038 3161 4286 6458 7870 9681
0362 2087 3225 4321 6508 7882 9704
0386 2117 3245 4481 6524 7911 9717
0629 2268 3408 4990 6756 8019 9752
0662 2467 3511 5017 6774 8193 9773
0769 2578 3533 5083 6854 8204 9874
0890 2597 3593 5400 7204 8566 9878
0944 2651 3614 5401 7330 8614 9915
1203 2690 3630 5655 7425 8639 9922
1256 2818 3636 5713 7464 8887 9986
1322 2829 3774 5791 7517 9234
1340 2830 3911 5928 7601 9483
1411 2837 4080 6083 7605 9564
1706 2838 4139 6345 7655 9608
2035 3103 4165 6422 7794 9625

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 816242
2nd Prize Rs.7000/- 27155
3rd Prize Rs.3500/-
16515 27674 38103 49105 49836
51605 62951 73525 84263 95181
4th Prize Rs.200/-
0146 0853 2482 2840 2929 4219 4935
7929 9747 9794
5th Prize Rs.100/-
0985 1396 2677 3848 4784 7920 8285
8436 8984 9245
6th Prize Rs.50/-
0020 1929 3219 4658 6557 8111 9454
0179 2135 3365 4688 6574 8123 9502
0197 2157 3685 4721 6769 8420 9567
0739 2531 3787 4868 6903 8502 9615
0990 2587 3805 4921 6952 8650 9633
1013 2623 4048 4966 6994 8695 9725
1146 2635 4083 5168 7070 8838 9808
1206 2775 4226 5249 7256 8894 9845
1483 2789 4238 5546 7461 8953 9921
1523 2878 4239 5697 7545 9005 9977
1528 2881 4252 5912 7766 9010
1566 2954 4407 6086 7850 9090
1819 2979 4428 6115 7868 9225
1865 3024 4502 6443 8063 9401
1899 3031 4512 6490 8098 9433

## తుమ్మల ఇంట్లో పోలీస్ సోదాలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబరు 8 :** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నివాసాల్లో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. నగరంలోని గొల్లగూడెంలో తొలుత పోలీసులు ఈ సోదాలు జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్‌లోని శ్రీసిటీలో కూడా ఏకకాలంలో వరుస సోదాల పరంపర కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఉదయం తుమ్మల తన నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన అనంతరం పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల సతీమణితో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. తుమ్మల ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉన్నట్లు వచ్చినఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బు, ఇతర వస్తువులు లభించలేదని సమాచారం. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజాస్వామ్యం అంటే మరచిపోయి చిల్లర పనుల కోసమే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయంగా తనను ఎదుర్కొలేక చివరి ప్రయత్నంగా పోలీసులను వాడుకుంటున్నాడని మంత్రి హోదాలో డిపాజిట్ కోసమే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ హయాంలో ఖమ్మంలో ప్రజాస్వామ్యం అంటే మరచిపోయారని ఓటమి ఖరారైందని ఆవేశంతో ఇలాంటి కుట్రలు కుయుక్తులు ఎతుగడలకు పాల్పడటమేగాక పోలీసులు కూడా ఎందుకు సహకరిస్తున్నారో అంతుపట్టడం లేదన్నారు. కేసిఆర్ లాంటివాడే తన ముందు బచ్చా అని, మంత్రి అజయ్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. తన ఇంట్లో సోదాలు చేసినంత మాత్రన తాను తనతోవున్న కార్యకర్త కూడా బెదరదని ఈ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

## కోటంకలో పరువు హత్య

**గార్లదిన్నె, నవంబరు 8 ప్రభాతవార్త :** అనంతపురంజిల్లా గార్లదిన్నె మండల పరిధిలోని కోటంక గ్రామంలోని కోమల(17) పరువు హత్యకు గురైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోమల అదే గ్రామానికి చెందిన రమణ రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం తెలియడంతో కోమల తల్లిదండ్రులు అంజమ్మ, ఎర్రితాతలు, కూతురు ప్రేమను మానుకోమని హెచ్చరించినా, మానుకోకపోవడంతో మంగళవారం సాయంత్రం కొడుకు రాముతో ముగ్గురు కలిసి ఉరివేసి హత్య చేసినట్లు పోలీసులకు తెలియజేసి స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలియజేశారు. సంఘటనా స్థలానికి సిఐ అస్రార్ బాషా, గార్లదిన్నె పోలీస్ సిబ్బంది చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వారు తెలియజేశారు.

## తప్పుకొన్న జడ్జి

≫పిటిషన్ నేడు విచారణకు రాగా న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు విచారణ పరిధి నుంచి తప్పుకున్నారు. రఘురామకృష్ణరాజు ఇంకా వైఎస్సార్సీలోనే కొనసాగుతున్నప్పటికి విపక్ష టిడిపి సానుభూతి పరునిగా ఉన్నారు. ఈ కేసు విచారణ మరో వారంలోపు నూతన బెంచి విచారించే అవకాశం ఉందంటున్నారు. సిఎం జగన్ ఆయన బంధు గణం ప్రభుత్వపరంగా అవినీతికి పాల్పడుతున్నారని రఘురామ ఆరోపిస్తున్నారు.

## 'వై ఆంధ్రా నీడ్స్ జగన్' కార్యక్రమం

≫ఏళ్ల పాలన గమనిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రానికి సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. వారిని మరింతంగా అభివృద్ధి చేసేందుకు 2019లో ఎపి జిఎస్‌డిపి 22వ స్థానంలో ఉందన్నారు. గత 2021-22 ఆర్థిక సంవత్సరంలో జాతీయస్థాయిలో రాష్ట్రం దేశంలో జీఎస్‌డీపీలో ప్రదమ స్దానంలో చేరిందన్నారు. 22-23 ఆర్థిక సంవత్సరంలోను రాష్ట్రం జాతీయ స్థాయిలో తన ఉనికిని బలీయంగా చాటుకుందన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రూ16,500 కోట్లతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చామని తెలిపారు. వ్యవసాయంలో ఒకప్పుడు 27వ స్థానంలో ఉంటే ఇప్పుడు దేశంలో 6వ స్దానంలో రాష్ట్రం ఉందన్నారు. వృద్ధిరేటు 8శాతం సాధించామన్నారు, తలసరి ఆదాయంలో ప్రస్తుం9వ స్థానంలో ఉన్నామన్నారు.."వైఆంధ్రా నీడ్స్ జగన్" కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేదన్నారు. వివక్షకు చోటులేదన్నారు. మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు, వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్ళాలన్నారు,. మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం సిఎం జగన్‌దన్నారు,, జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నించి బొక్కబోర్లా పడ్డాయ న్నారు. చంద్రబాబు అవినీతి విశ్వరూపం ప్రజలు గుర్తించారన్నారు.

## డిపోమేనేజర్ సస్పెన్షన్

≫ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మరో మృతుడు యడ్లపల్లి వీరయ్య సోదరీమణులు స్వప్న, విజయరాణిల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమివ్వాలని తహసీల్దార్ ప్రతిపాదించారు. ఇక ప్రమాద ఘటనపై విచారణ జరిపిన కమిటీ ప్రమాదానికి తగిన శిక్షణ లేకుండా డ్రైవర్ ప్రకాశం బస్సు నడిపినందునే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించింది. ఆయనకు ఆటోగేర్ సిస్టమ్ బస్సు నడపడంలో తగిన శిక్షణ లేదని ఆరోపించింది. ఈ విషయాన్ని గుర్తించని ఆటోనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వివి లక్ష్మి నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదికను అనుసరించి డ్రైవరుతో సహా ఇద్దరు అధికారులు సస్పెండయ్యారు. మరోపక్క ప్రమాద ఘటన రోజు ప్రాథమిక విచారణ ఆర్టీసీ సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు ఈ ప్రమాదానికి గురైన డ్రైవరుకు 62ఏళ్లవారని, అనుభవం కలిగిన వారని ప్రమాదం ఎందుకు జరిగిందో విచారిస్తామని చెప్పడం విశేషం!

## హైకోర్టు నోటీసులు

≫చేసింది. ఇంతకు మునుపు సాంకేతిక కారణాలతో పిల్‌గా పరిగణించలేమని రిజిస్ట్రీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయమై తుది నిర్ణయం తీసుకోవాలని సిజే ధర్మాసనం ముందుంచింది. ధర్మాసనం సూచించిన సాంకేతిక అంశాలతో మార్పులు చేస్తూ హరిరామజోగయ్య మళ్లీ పిటిషన్ వేశారు. ఈ పిల్‌పై ఈ రోజు విచారణ జరిగింది. జగన్‌పై సిబిఐ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మరోమారు శాసనసభ ఎన్నికలకు వెళుతున్నారని, ఆయనపై నమోదైన కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని విచారణ వేగవంతం అయ్యేలా సిబిఐని ఆదేశించాలని పిల్‌లో జోగయ్య కోర్టుకు నివేదించారు.
ప్రజాప్రతినిధులపై దాఖలైన కేసులను వీలైనంత త్వరగా తేల్చాలని సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన కేసుల విషయాన్ని ప్రస్తావించారు. జగన్‌పై నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## న్యాయం తెలుసా?

≫వైద్య కళాశాలల ఏర్పాటు కూడా ఇందులో భాగమేనన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది పూర్తయితే వందలాది మంది యువతకి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.
వైఎస్సార్సీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధించిన ఘనత ఒక్క సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అనుసరించిన సామాజిక న్యాయం వల్లనే వెనుకబడిన వర్గాలకు చెందిన ఎంతో మంది నామినేటెడ్ పదవులు, రాజకీయ పదవులు పొందారని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులుగా అయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్రా ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి, కురుపాం, గజపతినగరం ఎమ్మెల్యేలు పాముల పుష్పశ్రీ వాణి, బొత్స అప్పల నరసయ్య తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఏకాదశి ఉ.10.41, ఉత్తర రా.9.57
వర్జ్యం లేదు, దు.ఉ.9.57-10.42
2) మ.2.30-3.16
శుభసమయం ఉ.5.00-5.40,
స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నడవడికలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**వృషభం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభించవు.

**మిథునం :** అనుకున్న విధంగా పనులను పూర్తి చేయగలుగుతారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**సింహం :** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది.

**కన్య :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**తుల :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం :** ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధించగలుగుతారు. ప్రయోజనాలకు ముప్పువాటిల్లదు.

**ధనుస్సు :** అవరోధాలను అవలీలగా అధిగమించగలుగుతారు. మీ ఆంతర్యం అర్థం చేసుకోవడం కష్టం.

**మకరం :** విస్తారమైన చర్చలను సాగిస్తారు. కార్యక్రమాలలో స్పష్టత లోపిస్తుంది. లౌక్యం లోపిస్తుంది.

**కుంభం :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. ధనలాభం.

**మీనం :** ధనాన్ని ఇచ్చిపుచ్చుకునే విషయంలో జాగ్రత్తలు పాటించండి. ధన వ్యయ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# 100మంది రుత్వికులతో శివయ్యకు కోటి బిల్వార్చన: అమ్మవారికి కోటి కుంకుమార్చన

## డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహణకు బుధవారం జరిగిన అర్చకులు, అధికారులు, ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానించారు. ధర్మకర్తల



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఓ కెవి సాగర్‌బాబు, అలయ స్థలపతి డాక్టర్ స్వామినాధన్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ ముఖ్య అధికారులతో వివిధ ఆంశాలపై చర్చించారు.

**కార్తీక మాసం ప్రత్యేకంగా ఉండాలి:** సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు. ఈ ఏడాది కార్తీక మాసం పురస్కరించుకొని స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించుటకు చైర్మెన్ ప్రతిపాదించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2012లో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు రికార్డుల్లో ఉందని చైర్మెన్ వివరించారు. అయితే చైర్మెన్ శ్రీనివాసులు ప్రతిపాదనపై స్పందించిన ఆలయార్చకులు, స్థలపతి, ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కనీసం వందమంది రుత్వికులు కావాలని అలాగే వేదపండితుల సారథ్యంలో పది రోజులు పడుతుందని వివరించగా అందుకు ఇఓ కెవి సాగర్‌బాబు ఆమోదించారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా..** కార్తీక మాసం మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెల్లవారు జాము 4గంటల నుంచే దర్శనాలు, మహిళా భక్తులకు కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక స్థలం కేటాయించాలని చైర్మెన్ సూచించారు. ఈ నెల 17న నాగుల చవితి సందర్భంగా ఆలయం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ వివరించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. నాగుల చవితి నాడు రుద్రపాదాల వద్ద ఉన్న నాగశిలలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని చైర్మెన్ అధికారులకు సూచించారు. కార్తీక మాసంలో ఆలయం నిర్వహించే ఉత్సవాల్లో ప్రత్యేకత చోటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చైర్మెన్ తో పాటు ఇఓ కెవి సాగర్‌బాబు, స్థానాచార్యులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు రామనాథన్ గురుకుల్, వరదాగురుకుల్, పౌరోహితులు అర్ధగిరిస్వామి, ఇఇ నూకారత్నం, డెప్యూటీ ఇఓ జే.వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఎకె ధనపాల్, డిఇ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, నాగభూషణంనాయక్, నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో'

### జగన్‌రెడ్డి విద్యార్థులకు చేసిన మోసంపై అవగాహన కార్యక్రమాలు

### వర్సిటీలను వైఎస్సార్సీ కార్యాలయాలుగా మార్చిన ప్రభుత్వం

### జగన్ మోసాలపై డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు

### తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టుపటించారని, విద్యార్థులకు జరిగిని అన్యాయంపై వారిలో చైతన్యం కలిగిస్తామని తెలుగునాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానం ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగునాడు విద్యార్థి విభాగం పార్లమెంటరీ అధ్యక్షులు, కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భవిష్యత్‌కార్యాచరణపై చర్చించారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 18న 'విద్యార్థి మేలుకో- భవిష్యత్ కాపాడుకో' కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 22 వరకు నెల రోజులపాటు విద్యార్థులకు జగన్‌రెడ్డి చేసిన మోసంపై వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.. అదేవిధంగా జగన్‌రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులోజరిగిన అన్యాయంపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.. నాణ్యమైన విద్యను దూరంచేశారని,



బుధవారం సమావేశంలో మానం ప్రణవ్ గోపాల్ తదితరులు

విశ్వవిద్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు.. మనబడి -నాడు నేడు, విద్యాకానుక, బైజూస్‌వంటి పథకాలను అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నారని విమర్శించారు.. పీజీ విద్యార్థులకు ఫీజురీయిఎంబర్స్‌మెంట్‌ను రద్దుచేశారని, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను నిర్వీర్యంచేశారని దుయ్యబట్టారు.. ఇలాంటి పథకాలను పట్టించుకోకపోవటం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరంచేశారని దుయ్యబట్టారు.. విద్యార్థి లోకానికి జగన్‌రెడ్డి చేసిన మోసాలపై డిసెంబర్7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామన్నారు. అంతేకాకుండా అనేక అవగాహన ర్యాలీలు , సదస్సులు, సమావేశాలు నిర్వహించి విద్యార్థులందరినీ ఏకతాటిపై తెస్తామన్నారు. ప్రత్యేక హోదా అంటూ విద్యార్థులను రెచ్చగొట్టి తీరా అదికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారన్నారు. రాబోయే రోజుల్లో అదే విద్యార్థులు జగన్‌రెడ్డిని ఇంటికి పంపించటం ఖాయమన్నారు.



## ఎస్వీజూలో గాయపడిన ఏనుగు మృతి

**తిరుపతి,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లాలో ముగ్గురు వ్యక్తులు, కొన్ని పశువులపై దాడిచేసి ప్రాణాలు తీసిన మగ ఏనుగు(16)తిరుపతి ఎస్వీజూలో సంరక్షణలో ఉంటూ గాయాలతో మృతి చెందింది. అడవిలో యథేచ్ఛగా సంచరించే ఈ ఏనుగు తిరుపతి ఎస్వీజూలో నెలన్నరరోజులుగా ఉంటున్నా కోపోద్వితమైన ప్రవర్తనతో తరచుగా గాయాలు చేసుకుని చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని ఎస్వీజూ క్యూరేటర్ వివరించారు. గత ఆగస్టునెలలో చిత్తూరుజిల్లా గుడిపాల మండలం ఆరుల్‌పురం గ్రామ సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులపై దాడిచేసి హతమార్చడం, కొన్ని పశువులను హతమార్చి పంటలను ధ్వంసం చేసిన మగ ఏనుగును ఆగస్టు 31న బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ప్రత్యేకంగా కొయ్యతో తయారుచేసిన వసతిలో ఉంచి సంరక్షిస్తున్నామన్నారు. అయితే అది గాయాలకు గురవడంతో ప్రతిరోజూ జూ పశువైద్యులు చికిత్స చేస్తున్నారు. అయితే వైద్యానికి సహకరించక అనారోగ్యంతో ఇబ్బంది పడింది. చివరకు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. జూ పార్కు వైద్యుడు డాక్టర్ నవీన్, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఆచార్య డాక్టర్ ఆనందరావు సిబ్బంది సమక్షంలో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

# సోషల్‌మీడియాలో అనుచిత పోస్టింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

### - ఎపి సిఐడి చీఫ్ సంజయ్, సైబర్ క్రైమ్ ఎస్పీ హర్షకుమార్

### -సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు - ప్రతిపక్షాలపై అనుచిత పోస్టింగ్‌లు పెట్టేవారిని వదిలిపెట్టం - న్యాయమూర్తులు, సిఎం కుటుంబసభ్యులపైన పోస్టింగ్‌లు పెట్టిన వారిని గుర్తించాం

**విజయవాడ,నవంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాలు(సోషల్‌మీడియా)లో అనుచిత పోస్టుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు.. ఈ విషయంలో బాధితులు ఎవ్వరైన వారి పక్షాన సీఐడీ నిలుస్తుందన్నారు. ప్రతిపక్షాలపై అసభ్యకరమైన పోస్టులపై కుడా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసుకుంటే ఎదురయ్యే పరిస్థితులపై విజయవాడ, విశాఖల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఇందులో మీడియా సంస్థలను భాగస్వాములను చేస్తామన్నారు. బుధవారం సాయంత్రం సైబర్ క్రైమ్ ఎస్పీ హర్షకుమార్‌తో కలిసి ఆయన ప్రచార విభాగం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియాలో అసభ్యమైన, అవమానకరమైన, అశ్లీలమైన పోస్టింగులను నియంత్రిస్తూ ఆ రంగంలో సుహృద్భావ వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర సీఐడీ కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్ పూర్తి నిఘా పెట్టిందన్నారు. నకిలీ ఖాతాలతో సామాజిక మాధ్యమాలను పెట్టే వారు తమను గుర్తించలేరనే భ్రమతో ఉన్నారన్నారు. అది చాలా సాధారణ ప్రకియ అన్నారు. వారిని తెలికగా గుర్తించి




సమావేశంలో సీఐడీ చీఫ్ సంజయ్, హర్షకుమార్

చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం జగన్‌పైన ఆయన కుటుంబ సభ్యులపైనా అనుచిత పోస్టులను పెడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిపైన కఠిన చర్యలుంటాయన్నారు. హైకోర్టు జడ్జిలపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారన్నారు. ఇటీవల మహిళా న్యాయమూర్తి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపైనా దృష్టి పెట్టామన్నారు. ఈ మధ్య కాలంలో మంత్రులపైనా అనుచిత పోస్టులను పెట్టినవారిపై కచ్చితంగా చర్యలుంటాయన్నారు. ప్రతిపక్ష నేతలపైనా సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులను పరిశీలిస్తున్నామన్నారు. సోషల్ మీడియాను అనుచిత పోస్టులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. గత ఏడాది 1450 పోస్టుల, ఈ ఏడాది 2164 సోషల్ మీడియాలో వచ్చిన అభ్యంతరకర మేసేజ్‌లను తొలిగించామన్నారు. న్యాయ వ్యవస్థపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు సాగిస్తే చాలా తీవ్రమైన చర్యలుంటాయన్నారు. అవసరమైతే వారి ఆస్తుల జప్తు చేస్తామన్నారు. ఇతర దేశాలలో ఉండి, అశ్లీల, అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేసామన్నారు. ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులకు సీఐడీ ప్రత్యేక బృందాలను పంపించామన్నారు. యూకె, అమెరికా దేశాలకు సీఐడీ బృందాలు పంపామన్నారు.. ఇప్పటికే 45 కేసుల్లో ఐదిగురిపై ఎల్‌వోసి ప్రోసీడింగ్స్ చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో అసభ్యకరపోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. హైకోర్టు న్యాయమూర్తిపైన అనుచిత పోస్టింగ్‌లు పెట్టిన 19మందికి నోటీసులు ఇచ్చామన్నారు. ఇందులో మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న కుడా ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరుతో గోరంట్ల రామ్ అకౌంట్‌హ నడుపుతున్నారన్నారు. ఆయనకు నోటీసులు ఇచ్చామన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకర మెసేజ్‌లు పెట్టే 2972 మందిపై సైబర్‌బుల్లింగ్ షీట్స్ ఓపెన్ చేసామన్నారు. సీఎం ఆయన కుటుంబ సభ్యులని ఉద్దేశించి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న అకౌంట్లు గుర్తించామన్నారు. సోషల్ మీడియా పేరుతో పరిధి దాటి అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిని కఠినంగా శిక్షించే రీతిలో కేసులు నమోదు చేస్తామన్నారు. యువతను రెచ్చగొట్టి మరి పోస్టింగ్‌లు పెట్టిస్తు న్నారని, ఎవ్వరు గుర్తించరు కేసులు ఉండవని నమ్మిస్తున్నారు.

## 'హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి'

### జెఎన్‌టియు గురజాడ విద్యాలయం

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త (ప్రతినిధి):** వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెఎన్‌టియు గురజాడ విద్యాలయం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టళ్ల నుంచి బయటకు వచ్చారు. విద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. వసతి గృహాల ఇన్‌చార్జిలకు తమ సమస్యలు విన్నవించినా పట్టించుకోకపోవడంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్ఐ ఎఐఎస్‌ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు విద్యార్థులకు మద్దతు పలికాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం విద్యార్థులు ఎండను సైతం లెక్క చేయలేదు. తమ డిమాండ్ల పరిష్కారానికి అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలనే డిమాండ్‌తో విద్యార్థులు బైఠాయించారు. మెస్ నిర్వహణ బాగోలేదని వాష్ రూమ్‌లకు తలుపులు లేవని తాగునీటి సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల సమక్షంలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు శ్రీకుమార్ వచ్చి సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. అయితే విద్యార్థులు అంగీకరించలేదు. ఉపకులపతి రావాలని పట్టుబట్టారు.

ఈ నేపథ్యంలో ఉపకులపతి కె.వెంకట సుబ్బయ్య వచ్చి వసతిగృహాల ఇన్‌ఛార్జిలకు విద్యార్థులకు వినతులు ఇవ్వాలని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

# తిరుమల సమాచారం



## అపురూప భాండాగారాలు తాళపత్రగ్రంథాలు

### - డిజిటలైజ్ సమాచారం పుస్తకరూపంలో: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** మన పూర్వీకులు మనకు అందించిన అపురూప విజ్ఞాన భాండాగారాలైన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు సూచించారు. సాహిత్య, శాస్త్ర, సాంకేతిక తదితర అనేక అంశాలపై మన పూర్వీకులు తాళపత్ర గ్రంధాలలో లిఃంచారని, చాలా సంవత్సరాల క్రితం టిటిడి విలువైన తాళపత్ర గ్రంధాలను ఎస్వీ ప్రాచ్యపరిశోధన సంస్థ (ఓఆర్ఐ)కి ఇచ్చిందన్నారు. మ్యానుస్క్రిప్ట్ ప్రాజెక్టు ద్వారా అనేక విలువైన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయడానికి ఎస్వీ యూనివర్సిటీ , ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం పరసప్పర సహకారంతో పనిచేయాలన్నారు. అవసరమైన స్కానర్లను టిటిడి సమకూరుస్తుందన్నారు. ఓఆర్ఐ నుండి వచ్చిన తాళపత్ర గ్రంధాలను డిజిటలైజ్ చేసిన తరువాత తాళపత్రాలు, కాఫీలను వారికి తిరిగి అందిస్తామన్నారు. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని టిటిడి పుస్తకరూపంలో ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. బుధవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో టిటిడి జెఇఓ సదాభార్గవి, తిరుపతి ఎస్వీయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ రాజారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, ఎస్వీయూ ప్రాచ్చపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్లు ,టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వార దర్శనమ్ - ఆన్‌లైన్ టిక్కెట్లు కోటా 10న విడుదల

### - శ్రీవాణి బ్రేక్ దర్శనం అదే రోజు

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలేశుని ఆలయంలో డిసెంబర్ 23 నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనమ్ కోసం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కోటాను ఈనెల 10వతేదీ శుక్రవారం ఉదయం విడుదల చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 10గంటలకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేల శ్రీవాణి దర్శన టిక్కెట్లు అదే రోజు మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఐటి విభాగం ఏర్పాట్లు చేసింది. అదేరోజు సాయంత్రం 5గంటలకు గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను తెలుసుకుని ముందుగానే ఆన్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది. ప్రసిద్ధ హిందూ వైష్ణవదేవాలయం తిరుమల వెంకన్న ఆలయంలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా భక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో



ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని తెరచి పదిరోజులపాటు దర్శనమ్ కల్పిస్తారు. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. పదిరోజుల దర్శన టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయవిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

## అలిపిరిలో విశ్రాంతి మండపంపై పురావస్తు శాఖకు టిటిడి లేఖ

### - పునర్‌నిర్మాణం కోసం పురావస్తుశాఖ అనుమతి కోరాం :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలో పురాతన మండపాలు శిధిలావస్థకు చేరుకునేస్థాయిలో ఉన్నాయని, అందుకే వాటిని పున:నిర్మించాలని ఆలోచనతో ఉన్నామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అయితే పురాతన కట్టడాలు తొలగించి మళ్ళీ యధావిధిగా అక్కడి స్థంబాలను, కళాఖండాలను పున:నిర్మాణంలో ఉపయోగిస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం కూలిపోయే ప్రమాదంలో ఉంటే రాతి మండపాన్ని పున:నిర్మించామని, పాత మండపంలోని శిల్పాలను, కళాఖండాలను అదే రీతిలో కొత్తమండపంలో ఏర్పాటు చేశామన్నారు. కొత్తమండపాన్ని కొద్దిగా ఎత్తు పెంచి ఉత్సవ మూర్తులు వేంచేపునకు, ఉత్సవాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండేలా తయారు చేశామని వివరించారు. పురావస్తుశాఖ నిబంధనలు పాటించామని తెలిపారు. అలిపిరి వద్ద విశ్రాంతిమండపం శిథిలావస్థకు చేరు కుందని, కూలిపోయే స్థితిలో ఉందన్నారు. మరమ్మతులు చేయడానికి వీలులేకపోవడం వల్ల పున:నిర్మాణం తప్పనిసరి అని సాంకేతికి నిపుణులు నివేదిక సమర్పించారని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ అలిపిరివద్ద విశ్రాంతిమండపం పున:నిర్మాణం చేపట్టే విష యంలో కొందరు పురావస్తుశాఖ అనుమతి తీసుకుని నిర్మించాలని వ్యక్తీకరించారని చెప్పారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు లేఖ రాశామని, పురావస్తుశాఖ అనుమతి అవసరమా లేదా తెలియజేయాలని కోరామన్నారు. అనుమతి అవసరమైతే అను మతులు ఇవ్వాలని, లేకపోతే టిటిడినే పున:నిర్మిస్తుందని లేఖలో పేర్కొన్నామని ఇఓ స్పష్టం చేశారు. పురావస్తుశాఖ అనుమతి నిచ్చిన తరువాత విశ్రాంతిమండపంలోని రాతి స్తంభాలను, పైకప్పులో ఉన్న రాతిబండలను ఉపయోగకరంగా ఉన్న పరికరాలను తిరిగి ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఉప యోగం లేని పరికరాల స్థానంలో కొత్తవాటిని ఉపయోగించి నిర్మిస్తామని ధర్మారెడ్డి స్పష్టం చేశారు. దీనిపై అనవసర అపోహాలు చేయడం మంచిదికాదన్నారు.

## కళా విశారద డాక్టర్ సురభి లక్ష్మీశారదకు అరుదైన గౌరవం

### - ఈజిప్ట్ కైరో భారత రాయబార కార్యాలయంలో సత్కారం




**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కళా విశారద డాక్టర్ సురభి లక్ష్మీశారదకు అరుదైన గౌరవం లభించింది. ఒయాసిస్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్, భారత ప్రభుత్వం సంయుక్తంగా ఈజిప్ట్ కైరో భారత రాయబార కారాృలయంలో ఏకతాన్ భారతీయ కళల సమాహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి, ఆంధ్రనాట్యంతో సహా భారతీయ నాట్యవిన్యాసాలను ప్రదర్శించారు. హైదారాబాద్ కేంద్రంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను, జాతీయ స్థాయిలోను నాట్య ప్రదర్శనలు చేసి మంచి గుర్తింపును పొందిన డాక్టర్ సురభి లక్ష్మీశారద బాలగోపాల తరంగం. జావలీను ఏకతాన్ భారతీయ కళల సమాహారంలో నర్తించి. అభినయించారు. ఈజిప్ట్‌లో పళ్ళెంపై తొలిసారిగా నృత్య ,అభినయ విన్యాసం చేసిన డాక్టర్ సురభి లక్ష్మి శారదకు మంచి ప్రశంసలు లభించాయి. డీసీఎం గుప్తా టీఎస్, ఈజిప్ట్ కైరో భారత రాయబార కారా ృలయం ప్రతినిధి ప్రజాష్ కుమార్ చౌదరి డాక్టర్ సురభి లక్ష్మి శారదకు కలా శ్రేష్ట సమ్మాన్ అవార్డును ప్రధానం చేసారు. ఘనంగా సత్కరించారు.

వార్త

పాఠకుడు కాకుండా
రచయిత కాలేడు.

- హేరీ గోల్డెన్

# పొల్లుమాటలతో జారుతున్న ప్రతిష్ట


కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే చేయగలిగింది ఏమీ లేదంటారు. కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లు మాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగే కొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలకపదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందిన వారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులు, గల్లీ లీడర్లు, పరిణితి చెందని ఆవేశపరులు ఏవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి? గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో కొందరు నేతలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వాడుతున్న భాష, వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరమే కాదు జుగుప్సాకరంగా కనిపిస్తున్నది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు నేతలు ఉపయోగిస్తున్నభాష, చేస్తున్న విన్యాసాలు చూసి ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారు. ఎందుకు అలా మాట్లాడుతున్నారు? ఏమి ఆశించి అలా వ్యవహరిస్తున్నారు? ఇప్పటికిప్పుడు వారికి అర్థంకాకపోయినా భవిష్యత్‌లో అనుభవంలోకి రాకతప్పదు. విమర్శలు, ప్రతివిమర్శలు ఉండాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. కానీ అవి నిర్మాణాత్మకంగా ఉండాలి. ఆలోచించదగినవిగా ఉండాలి. గౌరవప్రదంగా ఉండాలి. అంతేకానీ ఆవేశంలోనో లేక మరేదో మనసులో పెట్టుకొని ప్రత్యర్థులను తూలనాడితే వారి గౌరవ ప్రతిష్టలను వారే కోల్పోయే పరిస్థితులు వస్తాయి. కొన్నిసార్లు సొంత పార్టీ నుంచి కూడా ఇబ్బందులు రాకతప్పదు. గతంలో కాంగ్రెస్‌పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడిగా చెలామణి అవుతున్న మణిశంకర్ అయ్యర్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోడీని విమర్శించే సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం లేపాయి. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపు తప్పిపోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. ఆలోచనారహితంగా బాధ్యతలు మరచి ముందువెనుక ఆలోచించకుండా వారి నోటివెంట మాటలు దొర్లుతున్నాయి. అయితే గతంలో తాము అలా మాట్లాడలేదని, పత్రికలే వక్రీకరిస్తున్నాయని సర్దిచెప్పుకునే ప్రయత్నాలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. కొందరు నాయకులు నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువే కాదు పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతుంది. అలా మాట్లాడడం వల్ల పార్టీపెద్దల నుంచి మంచి మార్కులు సంపాదించవచ్చనే భ్రమలో కొందరు నాయకులు ఉన్నట్లు కన్పిస్తున్నది. ఎంత పరుషపదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి తారాస్థాయికి చేరిందని చెప్పొచ్చు. ఎన్నికల నాటికి ఏ పరిస్థితికి చేరుతుందోనని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. పత్రికల్లో రాయలేని, రాయకూడని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో యధాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడడం లేదు. రాజకీయాల్లో మిత్రత్వం, శత్రుత్వం శాశ్వతం కాదని అందరికి తెలుసు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎప్పుడు, ఎవరు ఏపార్టీ నుండి మరే పార్టీకి గోడ దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడంలేదు. రాబోయే రోజుల్లో ఈ పరిస్థితులు ఇంకా ఎలా మారిపోతాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచలో చేరి వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సివస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనో విడిపోయేటప్పుడు, విమర్శించే టప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవలసిన పరిస్థితులు వస్తాయనే ఆలోచన ఉండాలి. అలానే కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయం కూడా మనసులో ఉంచుకొని ఎవరి హద్దుల్లో వారు ఉండాలి. అప్పుడే విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. ఇక కొందరు నేతలు తమ స్థాయి మరిచి రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారిపై ఇష్టానుసారంగా విమర్శలు గుప్పిస్తూ అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్నారు. బహిరంగ సభల్లో అలాంటి భాష వాడినప్పుడు ప్రజలు చప్పట్లు కొట్టొచ్చు. కీలకమైన పదవుల్లో ఉన్నవారి నోటివెంటకూడా కొన్ని సందర్భాల్లో అలాంటి భాష వెలువడుతున్నది. ఈ దుస్సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యంలో నాయకులు అనుకునేవారు ఐదేళ్లకోసారి ప్రజలవద్దకు పోక తప్పదు. అందుకే అంటారు ఎన్ని వంకర్లుతిరిగినా కావడి ఇంటికి చేరక తప్పదని. ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శణీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీతదాటుతూ మాట్లాడితే తాము కూడా అలా వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి నేతలు మనసుపెట్టి ఆలోచించాలి.

ప్రముఖ రాజకీయ పక్షాలు
ఫలితాలకుగాక, విధానాలకు
ప్రాధాన్యమిస్తాయి.



డి. టోక్విల్లి

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం
అవసరం లేని వృత్తి రాజకీయాలు
ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

## ప్రజావాక్కు



### పార్టీల తీరు విడ్డూరం!

రాష్ట్రంలో ఎన్నికల ప్రచార హడావిడి కొనసాగుతోంది. ఆయా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల నుంచి ఓట్లు రాబట్టే ప్రయత్నంచేస్తున్నాయి. ఇందులో అధికార పార్టీ నాయకులు పెన్షన్‌వస్తుందా? రైతు బంధు, రైతు బీమా అందుతుందా అని అడుగుతున్నారు. ప్రతిపక్ష, విపక్షాలు మాత్రం గెలిచాక మేము అది చేస్తాం, ఇది చేస్తాం అంటున్నాయి. అదే విధంగా గ్యాస్ రూ.500కే ఇస్తామని ఓ పార్టీ, రూ.400కే అందిస్తామని కొన్ని పార్టీలు ప్రగల్భాలు పలుకుతున్నాయి. కానీ ఇక ఇంట్లో ఎంతమంది విద్యావంతులున్నారు? ఎందరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది? రైతులు, చేనేతలు ఉన్నారా? వాళ్లు ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నారా? అని ఎందుకు అడగడం లేదు? అసలు ఇలాంటివి ఏవైనా ఆరా తీస్తున్నారా?

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధాకరం. ప్లాట్‌ఫాంపై ఉండాల్సిన బస్సు ప్రయాణికులు వేచిఉండే ప్రాంగణంలోకిదూసుకురావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. క్షణాల వ్యవధిలో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంవారిలో ఏడునెలల చిన్నారి కూడా ఉండడం కలిచి వేస్తుంది. శిక్షణ ఎంతో అనుభవం కలిగిన డ్రైవర్లు ఉన్నప్పటికీఇటువంటి ప్రమాదం జరగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాధిత కుటుంబాలను ఆర్టీసీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆర్థిక సాయం అందించడమే కాక కుటుంబంలో ఒకరికి సంస్థలో ఉద్యోగం కల్పించే అవకాశాలను పరిశీలించాలి. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి. ప్రయాణికులకు అన్ని సౌకర్యాల కల్పనతోపాటు భద్రత కూడా ఆర్టీసీ మీదనే ఉందన్న విషయాన్ని గ్రహించాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న మోసగాళ్లు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలో రెండవ వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వివాహం అయినా కూడా భార్య ఉండగానే మరొక అమ్మాయితో రెండవ వివాహంచేసుకుంటున్నారు. ఈ విషయం స్థానిక పోలీసు స్టేషన్ ఎసిపి జిల్లా స్థాయి పోలీసు అధికారుల దృష్టికి వచ్చినా మోసగాళ్లు పట్టించుకోవడం లేదు. వీరిపై దిశా చట్టం, నిర్భయ చట్టం, గృహహింస చట్టం కింద కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### నిబంధనలు పాటించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల30వ తేదీన శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్స్‌లో పోటీచేస్తోన్న అభ్యర్థులందరూ నామినేషన్లు వేయడం ప్రారంభించారు. కేంద్రఎన్నికల సంఘం ఈసారి ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారికి నేరచరిత్ర ఏమైనా ఉంటే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. అలాగే అన్ని వార్తాపత్రికల్లో యధాతథంగా ప్రజలందరికి తెలిసే విధంగా వాటిని ప్రచురించాలని పేర్కొంది. దీనివల్ల ఓటు వేసే వారందరికీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న అభ్యర్థుల నేర చరిత్ర తెలుస్తుంది. ఎన్నికల ప్రచారం చేసే వారందరూ ప్లాస్టిక్‌తో తయారు చేసిన జెండాలను, పార్టీ కండువాలను వాడకూడదని సిఈసి తెలిపింది. ఇప్పటికే విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం నిత్యం పెరుగుతూ వస్తోంది. కావునా కేంద్ర ఎన్నికలసంఘం రూపొందించిన ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అభ్యర్థులందరూ పాటించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఎన్నికల సమరం

ఈనెల 30న తెలంగాణలో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇదివరకు ప్రజలను పట్టించుకోనివారు, వారి ఇబ్బందులను గమనించనివారు ఇప్పుడు విపరీతమైన ప్రేమను ఒలకబోస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి పార్టీలన్నీ పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. రాజకీయ పక్షాలు అట్టహాసంగా తమతమ ప్రచార కోలాహలాన్ని ప్రారంభించాయి. అయితే రాష్ట్రానికి నేడు కావాల్సింది సుస్థిర ప్రభుత్వం. ఏ పార్టీ అయినాసరే నిలకడగా ఉండి, అయిదేళ్ల పరిపాలించే ప్రభుత్వం రావాలి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి. అందుకు దృఢమైన ప్రభుత్వం కావాలి. అందుకు వీలుగా ప్రజలు తమ తీర్పునివ్వాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### క్రీడా స్ఫూర్తి పెరగాలి

ఇటీవల కాలంలో మనదేశంలో ఏ క్రీడలోనైనా మనదేశమే గెలవాలి. ముఖ్యంగా క్రికెట్‌లో అని అభిమానులు ఎదురు చూడడం సబబుకాదు. ఎప్పుడూ మనదేశమే ఎలా గెలుస్తుంది. మనదేశం గెలవాలి అనుకుంటే తప్పులేదు. కాని ఆ అభిమానం వెర్రితలలు వేయరాదు. క్రీడలు ఇతర దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడడానికే కాని ఏ దేశం గెలిచినా మనం ఆనంద పడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒప్పంద అధ్యాపకుల హామీ అమలుకు నోచుకునేనా?

**ప్రస్తుత పరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించి వారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా కొనసాగించడానికి చర్యలు చేపట్టాలని పలువురు భావిస్తున్నారు.**



వేదాంతం
హరి కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల జీవితాలు గాలిలో దీపాలు అయ్యాయి. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే బతుకులు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో 2001నుండి 2014 వరకు జరిగిన మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ఉద్యోగస్తులు చేసిన పోరాట పటిమ మరువలేనిది. రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమ కేంద్రాలైన విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురికావడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఊరూరా తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులు చేయడంలో విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులు మొదటి వరుసలో ఉన్నారు. రైల్‌రోకో, రాస్తారోకో, వంటవార్పు, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలను తమ భుజానా వేసుకొని జైలు జీవితం కూడా గడిపినారు. రాష్ట్రం సాధిస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని భావించిన వారందరికీ నేడు ఎదురుచూపే ఆఖరిచూపు అవుతుంది. రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించడానికి అనేక ఆటంకాలను అధిగమించినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడం విచారించదగ్గ విషయం. గత 25-30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారడంతో ఒప్పంద అధ్యాపకులు, తమ అనుభవాన్ని, అర్హతలను పరిశీలించి శాశ్వత ప్రాతిపదికన నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో 1445 మంది ఒప్పంద అధ్యాపకులు పనిచేస్తున్నారు. గతంలో అనేకసార్లు శాసనమండలి, శాసనసభలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని చెప్పి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015వ సంవత్సరంలో 1059 లెటర్‌ను తీసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్టిఫికేషన్ కూడా విశ్వవిద్యాలయాల్లో చేయడం జరిగింది. కానీ అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా అడుగు ముందుకుపడలేదు. అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించి ఇందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రసాధన సమయంలో రాష్ట్రంలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగస్తులు అందరిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని నాటి ఉద్యమనేత నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే. కానీ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయకపోవడం శోచనీయమని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జూనియర్, డిగ్రీ, కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు ఏప్రిల్ 30వ తేదీ సచివాలయ ప్రారంభ సమావేశంలో మొదటి ఫైల్‌పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్రవిశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పందం అధ్యాపకుల విషయంలో అందులో లేకపోవడం వర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులకు బాధకలిగించడంసహజం. రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో 69 శాతం ఖాళీలు ఉన్నాయి. ప్రొఫెసర్, అసిసోయేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ మూడు కలిపి రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో 2880 పోస్టులకు కేవలం ఈ రోజు 800 మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులుగా



పనిచేస్తున్నారు. 69శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు 2080 పోస్టులవరకు ఖాళీగా ఉంటే ఇప్పుడు యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు మొత్తం కూడా కేవలం 1356 (పివి నరసింహారావు వెటర్నటీ యూనివర్సిటీలో 22 మంది కాంట్రాక్టు అధ్యాపకులుపనిచేస్తున్నారు వీరిని కలుపుకొని) వీరందరినీ రెగ్యులరైజ్ చేసినా, ఇంకా చాలా ఖాళీలు మిగులుతాయి. వీటి ఖాళీలలో పార్ట్‌టైం అధ్యాపకులు కూడా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టు అధ్యాపకులని రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పింది. కాబట్టి ఆ హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల అందరిని క్రమబద్ధీకరించాలని, అప్పుడే విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెరుగుతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు. ఉన్నత విద్యకు నిధులు కేటాయింపు తగ్గించి, 25శాతం విద్యార్థుల ప్రవేశాలను పెంచడం, దానికి అనుగుణంగా అధ్యాపకుల సంఖ్యను పెంచకపోవడం విచారకరం. దీంతో ఆర్థిక భారాన్ని మోయలేక సౌకర్యాల లేమితో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికితోడు పరిశోధనలు వినూత్న ఆవిష్కరణలకు ఎనిమిది శాతం నిధుల కోతను విధించడంతో గోరుచుట్టుపై రోకలిపోటులా యూనివర్సిటీ విద్య, పరిశోధనలు, మౌలిక వసతులు కొరవడి వెలవెలబోతూ, యువతను ఉన్నతవిద్యతో ప్రయోజకులను చేయడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లైబ్రరీ నిధుల కోతలతో జర్నల్స్ /పుస్తకాల కొరత, జీతభత్యాల చెల్లింపులో జాప్యం, సౌకర్యాల కొరత, తరగతి గదుల్లో అతిగా విద్యార్థుల సంఖ్య, వసతులు లేని హాస్టల్స్, పారిశుధ్యలేమి లాంటి అనేక సమస్యలు చుట్టుముట్టి విద్యాబోధన, పరిశోధనలు అంతరించే స్థాయికి చేరడం రాష్ట్ర ప్రగతికే గొడ్డలిపెట్టు కానున్నాయి. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 2.7 శాతం మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు, అధ్యాపకుల నిష్పత్తిలో వ్యత్యాసాలు పరిశోధనా నిధుల కోతలు, పిహెచ్‌డి ప్రోగ్రామ్స్ లేకపోవడం, విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు తరగడం, కనీస అవసరాలకునిధులు కాకపోవడం లాంటి అనేక తీవ్ర సమస్యల వలయంలో చిక్కుకున్న విశ్వవిద్యాలయాలు యువభారతానికి ఆశించిన స్థాయిలో ఉన్నత విద్యను అందించడంలో విఫలం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో తగ్గిన విద్యాప్రమాణాలు, ప్రయోగశాల సౌకర్యాల లేమి, అధ్యాపకుల కొరత లాంటి పలుసమస్యలకు సమీప భవిష్యత్తులో సమాధానం దొరికే దారులు కనిపించడం లేవు. విశ్వవిద్యాలయ ఉమ్మడి నియామకాలకు సంబంధించిన ఫైలు గవర్నర్ టేబుల్ మీది నుంచి రాష్ట్రపతి భవనానికి చేరి కొన్ని నెలలు గడుస్తున్నా ప్రగతి కనిపించడం లేదు. విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని కాపాడడం, అవసర నిధులను కేటాయించడం, విద్యను పరిశోధనలకు ముడిపెట్టడం, విద్యాప్రమాణాలు పెంచడం, విద్యార్థులు, అధ్యాపకుల నిష్పత్తిని కాపాడటం, పాలనాసంస్కరణలు తేవడం, క్యాంపస్‌లో విద్య వాతావరణాన్ని నెలకొల్పడం, అధ్యాపకుల నియమకాల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించడం, ఆధునిక డిజిటల్ యుగ మేధోవికాసం ఫలించడం, నైపుణ్య యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ఉన్నత విద్యలక్ష్యం. అలాంటి యూనివర్సిటీలనునిర్లక్ష్యం చేయడం సమాజానికి హానికరం. యువత నిర్వీర్యమైతే దేశపురోగాభివృద్ధి కుంటుపడుతుంది. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం, కాకతీయ యూనివర్సిటీలో జరిగిన మాజీ ఉపకులపతుల సదస్సు, జెన్టీయూహెచ్ హైదరాబాద్‌లో జరిగిన సదస్సులలో అనేకమంది మేధావులు, పూర్వపు ఉపకులపతులు, ప్రస్తుతపరిస్థితుల్లో ఒప్పంద అధ్యాపకులను శాశ్వత అధ్యాపకులుగా పదోన్నతి కల్పించివారిని పరిశోధనల దిశగా ప్రేరేపిస్తేనే విశ్వవిద్యాలయాలకు మనుగడ ఉంటుందనే అభిప్రాయాలనువ్యక్తం చేశారు. మేధావుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయాల ప్రమాణాలను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందించాలనే సంకల్పంతో ఒప్పందఅధ్యాపకులను శాశ్వతఅధ్యాపకులుగా కొనసాగించడానికి చర్యలుచేపట్టాలని పలువురు భావిస్తున్నారు. ●

# సమ్మిళిత వృద్ధిలో దివ్యాంగుల పాత్ర పెరగాలి

ఐ.పి.రావు

భారతదేశంలో సుమారు 21 మిలియన్ల మంది అనగా రెండు శాతం జనాభా దివ్యాంగులుగా ఉన్నట్లు తెలుస్తోంది. దేశ సమ్మిళిత అభివృద్ధిలో వీరిపాత్ర కూడా సముచితంగా ఉండాలని పలు నివేదికలు చెబుతున్నాయి. చిన్న చిన్న లోపాలు, అంగవైకల్యం ఉన్నంత మాత్రాన వీరిపట్ల ఎవరూ వివక్షత చూపరాదు. నేరం అని కూడా గ్రహించాలి. అంతెందుకు ఇటీవల చైనాలో జరిగిన పారా ఆసియన్ గేమ్స్‌లో వీరు క్రీడా నైపుణ్యాలు, సామర్థ్యాలు ద్వారా మనదేశానికి 111 పతకాలు సాధించి దేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేశారు. ఇకదేశ ఆర్థికాభివృద్ధికి కేంద్రాలు అయిన పరిశ్రమలు, ఆఫీసులు, ఉద్యోగ ఉపాధి కేంద్రాల్లో అనగా 'వర్క్‌ఫోర్స్'లో వీరికి అవకాశాలు బహు తక్కువగా ఉంటున్నాయి. మొత్తం దివ్యాంగుల్లో కేవలం 36 శాతం మాత్రమే పనిలో భాగస్వామ్యం ఉండుట గమనార్హం. ఈ 36 శాతంలో పురుషులు 47 శాతం కాగా, మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. ఇక్కడ కూడా లింగ వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాకుండా దివ్యాంగుల్లో గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 16 శాతం మంది మాత్రమే ఉపాధి అవకాశాలు పొందుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ రంగాల్లో దివ్యాంగులకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. ప్రతి వంద మంది దివ్యాంగుల్లో నలుగురు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా కార్పొరేట్ రంగంలో ఒక్క శాతం మందికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించుట అత్యంత బాధాకరమైన విషయం. భారతదేశంలో



దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం 'రైట్స్ ఆఫ్ పెర్సన్స్ విత్ డిజెబిలిటీస్ యాక్ట్ 2016' ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రైవేట్ రంగంలో సమాజంలో దివ్యాంగులకు సరైన సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. 2019 ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం అవిద్య, నైపుణ్యాలు లేమి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబాటుతనం, చిన్నచూపు, వివక్షత లాంటి కారణాల వల్ల దివ్యాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోవుతున్నారు. వీరికి పని ప్రదేశాలు అందుబాటులో లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో వర్క్‌ఫోర్స్‌లో భాగస్వామ్యం కాలేకపోతున్నారు. కార్పొరేట్ వ్యక్తులు తమతమ కంపెనీల సియస్ఆర్ నిధులు కూడా సరిగ్గాప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయడంలేదు. విద్యాసౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరిభవిష్యత్తులో మనదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్న ప్రస్తుత సమయంలో, దేశంలో రెండుశాతంగా ఉన్న దివ్యాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చదువుతోపాటు నైపుణ్యాలు అభివృద్ధికి శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వరంగంలో వలే ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు జరిగేటట్లు చూడాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించాలి. స్టార్టప్, చిన్నచిన్న పరిశ్రమల స్థాపనలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకేషనల్ కోర్సులు అందుబాటులోకి తేవాలి. వీరికి అనుకూలంగా పని గంటలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మీడియా, సమాజం కూడా దివ్యాంగులకు బాసటగా నిలవాలి. దేశాభివృద్ధిలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించడం ద్వారా సమ్మిళిత అభివృద్ధి మరింత మెరుగ్గా ఉంటుంది. ●

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయసేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీనవర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తిచేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం. విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతివ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలు చేసేవిగా ఉండాలి. మేలు చేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగదారునికి విన్నవించుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కుతో అవసరాలు తీర్చడమే కాకుండా దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కుతో అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ చేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు కూడా ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం, వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తులోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం, వినియోగదారుల విద్యాహక్కుతో వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మంది మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుత ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్‌లో, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీనివల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్న




ది. దీంతో వినియోగదారుల హక్కురక్షణ కోసం కొత్తచట్టాల అవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో అతి తక్కువ రుసుముతో దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020జులై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా వేర్వేరుస్థాయిల్లో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కారం సంస్థ ఏర్పాటుకు మార్గం సుగమంచేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసి జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం, ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తుఅనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటుచేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్రసంఘంగా కూడా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసి వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పనిచేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించి అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలుశిక్షను, పది లక్షల రూపాయల వరకు జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభై శాతం లేదా రూ. 25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలోఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తోపాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేళ్లకు బదులు నాగేళ్లకు కుదించారు. గరిష్ట వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ ఆథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కు పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య, చట్టం, ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ చేయాలి. ●

# 50 వేల మందికి నాలుగే టాయిలెట్లు



## గాజా శిబిరాల్లో దీనస్థితి!

**టెల్అవీవ్, నవంబరు 8:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న ప్రతిదాడులతో పాలస్తీనియన్లు విలవిల్లాడిపోతున్నారు. ఇప్పటికే 10వేల మంది మృత్యువాత పడగా వేల మంది తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. లక్షల మంది నిరాశ్రయులతో దక్షిణ గాజాలోని శిబిరాలు నిండిపోతున్నాయి. ఈ క్రమంలో తమ ప్రాణాలు పోతాయని తెలిసినా పాలస్తీనా వైద్యులు, నర్సులు అక్కడే ఉంటూ యుద్ధక్షేత్రంలో సేవలందిస్తున్నారని, వారే నిజమైన హీరోలని అమెరికాకు చెందిన ఓ నర్సు పేర్కొన్నారు. గాజాలో మొన్నటి వరకు సేవలందించిన ఆమె అక్కడ ఎదురవుతోన్న సవాళ్లు, పౌరుల దీనస్థితి గురించి ఓ ఇంటర్వ్యూలో వివరించారు. దక్షిణ గాజాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఖాన్ యూనిస్ కేంద్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. దాదాపు 50 వేల మంది ఉంటే నాలుగు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయి. రోజుకు నాలుగు గంటలు మాత్రమే నీటిని సరఫరా జరుగుతోంది. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పిల్లల్ని వెంటనే డిశ్చార్జి చేయాల్సి వస్తోంది. దాంతో కాలిన గాయాలు, స్వల్పంగా కాళ్లు, చేతులు విరిగిన చిన్నారులు అటూ ఇటు తిరుగుతుండటం కలచివేస్తోంది. సాయం కోసం వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నప్పటికీ వైద్య పరికరాల సరఫరా లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. నీరు, ఆహారం ముప్పు మాకూ ఏర్పడింది. స్థానిక సిబ్బంది రక్షించకపోతే మేముచనిపోయేవాళ్లం. మేమున్న ప్రాంతాల మీద కూడా దాడులు జరుగుతున్నాయి. గాజాలో సురక్షిత ప్రదేశమంటూ ఏదీలేదు. ప్రతిచోట బాంబులు కురిపిస్తున్నారు. ఆసుపత్రులు మొత్తం నిండిపోతున్నాయి. అయినప్పటికీ పాలస్తీనా సిబ్బంది మాత్రం అక్కడే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. భీకర దాడుల్లో చనిపోయే ప్రమాదం ఉందని తెలిసినా సాధ్యమైనంత మంది ప్రాణాలు కాపాడేందుకే మొగ్గుచూపుతున్నారు. వాళ్లే నిజమైన హీరోలు అని అమెరికన్ నర్సు వివరించారు. అమెరికాకు చెందిన ఎమిలీ కల్లాహన్ సంక్షోభ సమయాల్లో మానవతా సేవలందించే డాక్టర్స్ విత్‌అవుట్ బార్డర్స్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సంక్షోభం నెలకొన్న గాజాలోని అనేక ప్రాంతాల్లో 26 రోజులపాటు సేవలందించారు. తాజాగా అక్కడ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారడంతో వారిని అక్కడ నుంచి తరలించారు. దీంతో ఆమె తిరిగి అమెరికాకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే సిఎన్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె గాజాలోని దీనస్థితిని వివరించారు. ఇదిలా ఉంటే దాదాపు 23 లక్షల జనాభా కలిగిన గాజాలో ప్రస్తుతం 70శాతం మంది ఐక్యరాజ్యసమితి శిబిరాల్లో తలదాచుకున్నారని, సరైన సదుపాయాలు లేక అక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితి శరణార్థి విభాగం వెల్లడించింది.



## ఢిల్లీలో తీవ్ర వాయుకాలుష్యం

### పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశరాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా కీలక ప్రకటన చేసింది. రాజధానిలో తీవ్ర వాయుకాలుష్యం నేపథ్యంలో ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటించింది. నవంబరు 9 నుంచి 18వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు ముందస్తు శీతాకాల సెలవులు ప్రకటిస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. సాధారణంగా ఢిల్లీలో పాఠశాలలకు శీతాకాల సెలవులు జనవరిలోఇస్తుంటారు. అయితేఈసారి తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ముందుగానే ప్రకటించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. కాలుష్యానికి తోడు పెద్ద ఎత్తున పొగమంచు నగరాన్ని కమ్మేస్తోంది. దీంతో నగరంలో గాలి నాణ్యత భారీగా పడిపోయింది. పంజాబీ బాగ్‌లో గాలి నాణ్యత సూచీ 460కి చేరింది. ఆనంద్ విహార్‌లో 452, ఆర్‌కెపురంలో 433గా నమోదైందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. ఢిల్లీ అంతటా గాలి నాణ్యత అధ్వాన్నంగా కొనసాగుతోందని పేర్కొంది.

కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలోని గౌతమ్ బుద్ధానగర్, ఘజియాబాద్‌లో ఉన్నత పాఠశాలలను ప్రభుత్వం ఇప్పటికే మూసివేసింది. రాబోయే ఆరురోజులపాటు ఢిల్లీలో వాతావరణం మరింత అధ్వాన్నస్థాయికి చేరుకుంటుందని అంచనా. ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని దాంతోకాలుష్యం స్థాయి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే నవంబర్ 10న ఢిల్లీలో తేలిక పాటి వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం పేర్కొంది. 13వ తేదీ వరకు ఉదయం వేళల్లో పొగమంచు పేరుకుపోతుందని పేర్కొంది.

## అమెరికా ప్రతినిధుల సభలో అరుదైన ఘటన

### తోటి సభ్యురాలి ప్రకటన సెన్సార్!

**వాషింగ్టన్, నవంబరు 8 :**పాలస్తీనా మూలాలున్న అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు ఒకరు చేసిన వ్యాఖ్యలను ప్రతినిధులు సెన్సార్ చేసింది. ఇందుకోసం ఓటింగ్ నిర్వహించారు. అమెరికా ప్రతినిధుల సభలో పాలస్తీనా మూలాలున్న ఏకైక సభ్యురాలు రషీదా త్లైబ్ ఇజ్రాయెల్ హమాస్ వార్‌పై మాట్లాడుతూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ దశలో 'నదులనుంచి సముద్రాలవరకు' అనేపదం వాడారు. ఇజ్రాయెల్ నిర్మూలనను సూచించే విధంగా దీనిని వాడారంటూ చాలా మంది సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమె ప్రసంగాన్ని సెన్సార్ రిపబ్లికన్లు పూర్తితీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా .. 22 మంది డెమోక్రాటిక్ పార్టీ సభ్యుల మద్దతు కూడా లభించింది.

## 'లాఫింగ్ గ్యాస్'పై యుకె నిషేధం!

**యూకే, నవంబరు 8 :**యూకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా లాఫింగ్ గ్యాస్‌గా పిలిచే నైనరటస్ ఆక్సైడ్‌ను వినోదభరిత కార్యకలాపాల కోసం వినియోగించడంపై బ్రిటన్ ప్రభుత్వం బుధవారం నిషేధంవిధించింది.ఆ డ్రగ్‌ను ఉత్పత్తిచేయడం, సరఫరా లేదా విక్రయించడం వంటివి చేస్తే.. జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఆ గ్యాస్ కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్న నేపథనయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో సుదీర్ఘ కాలం ఈ పదార్థాన్ని (నైట్రస్ ఆక్సైడ్) వినియోగించడం.. సంఘం వ్యతిరేక ప్రవర్తనకు కారణమయ్యే అవకాశముంది. ఇది కమ్యూనిటీలకు, ప్రజలార్యోనికి ముప్పు దీన్ని మేం అంగీకరించం అని నరబిటన్ పోలీసింగ్ మినిస్టర్ క్రిస్ ఫిలిప్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించారు. వాస్తవం నుంచి దూరం చేసి ఓ భ్రమలో ఉండే అనుభూతినిచ్చే ఈ పదార్థం ఇబ్బందికర ప్రవర్తనలకు ఆజ్యం పోస్తుంది. ప్రజల ఆరోగ్యానికి కూడా ఇది ముప్పుగా మారుతోంది అని యూకే సర్కారు మరో ప్రకటనలో వెల్లడించింది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే, ఆరోగ్య సంరక్షణ కోసం, ఇతర పరిశ్రమల్లో చట్టబద్ధంగా నైట్రస్ అక్సైడ్‌ను వినియోగించడంపై ఈ నిషేధం నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త నిబంధనల కింద



ఎవరైనా ఈ లాఫింగ్ గ్యాస్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉటుంది. కనిష్టంగా ఒండేళ్ల నుంచి గరిష్ఠంగా 14 ఏళ్లవరకు జైలు శిక్ష పడే అవకాశముంది. బ్రిటన్ ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం.. యూకేలో 16-24 ఏళ్ల వయసు వారు అత్యధికంగా వినియోగిస్తున్న మూడో డ్రగ్ నైట్రస్ ఆక్సైడ్ దీని ఎక్కువగా ఉపయోగించడం వ్లల రక్తహీనత బారిన పడే అవకావమున్నట్లు ఆరోగ్యనిపుణులు వెల్లడించారు. దీని తీవ్రత ఎక్కువైతే నరాలు దెబ్బతినడంతో పాటు పక్షవాతానికి దారితీసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది మార్చిలోనే లాంఫింగ్ గ్యాస్‌ను నిషేధించాలని రిషి సునాక్ ప్రభుత్వం ప్రతిపాదించగా..తాజాగా దీన్ని అమల్లోకి తెచ్చారు. వచ్చే ఏడాది యూకేలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈనిర్ణయం కీలకంగా మారింది.



## మహువాపై సిబిఐ విచారణ

### - బిజెపి ఎంపి ట్వీట్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** రాజకీయంగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోన్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై దర్యాప్తుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని అవినీతినిరోధకసంస్థ లోక్‌పాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐని ఆదేశించింది. ఈ విషయాన్ని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ట్విటర్ వేదికగా వెల్లడించారు. నా ఫిర్యాదు ఆధారంగా మహువా పాల్పడిన అవినీతిపై లోక్‌పాల్ సిబిఐ విచారణకు ఆదేశించింది అని దూబే వెల్లడించారు.అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా రూ.2 కోట్లతోపాటు ఐఫోన్ వంటి ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబే లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి చేరడంతో ఆమె కొద్ది రోజుల క్రితం దానిముందు హాజరయ్యారు. అలాగే ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు ఉపయోగించారని దూబేఆరోపించగా ఆ లాగిన్ వివరాలు తానేఇచ్చినట్లు మహువా అంగీకరించారు.

## ఇండోనేసియాను వణికించిన భూ ప్రకంపనలు

**జకర్తా,నవంబరు 8 :** శక్తిమంతమైన భూ ప్రకంపనలు ఇండోనేసియా దీవులను మరోసారి వణికించాయి. వీటిలో కొన్ని రిక్టర్ స్కేలుపై 6.9, 7.0 తీవ్రతతో నమోదు కాగా.. మరో రెండుసార్లు 5.1 తీవ్రతతో సంభవించాయి. ఇలా వరుసగా తీవ్ర స్థాయిలో భూమికంపించినప్పటికీ.. సునామీ ప్రమాదం లేదని ఇండోనేసియా వాతావరణ, భూ భౌతిక విభాగం వెల్లడించింది. అయితే మరిన్ని ప్రకంపనుల వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. భూ కంపం నేథ్యంలో అక్కడ అస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, మలుకు ప్రావిన్సులోని తువాల్ పట్టణానికి 341కి.మీ. దూరంలో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భూకంప కేంద్రం 10కి.మీ లోతులో ఉన్నట్లు అంచనా. అదే ప్రాంతంలో మరోసారి 7.0 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం వచ్చింది. అనంతరం 5.1 తీవ్రతతో మరో రెండుసార్లు ప్రకంపనలు వచ్చాయి. ఈ ప్రకంపనుల కొన్ని నిమిషాల పాటు వచ్చినట్లు తనింబర్ దీవుల్లోని గ్రామాల ప్రజలు తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి ప్రమాదం లేదని స్థానిక జాతీయ విపత్తు నియంత్రణ సంస్థ వెల్లడించింది. తనింబర్ దీవులకు సమీపంలో బందా సముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఇదిలా ఉంటే సుమారు 27కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాను భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటాలు వెంటాడుతూనే ఉంటాయి. రింగ్ ఆఫ్ ఫైర్‌గా పిలిచే అగ్ని పర్వతాల జోనల్‌లోఈ ప్రాంతం ఉంటుంది. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పటిన భూకంపంతో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ అనేక దేశాల్లో తీవ్రవిషాదంనింపింది. ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

## కర్ణాటకలో కాలువలో పడిన కారు అయిదుగురు మృతి

**బెంగళూరు, నవంబరు 8:** కర్ణాటకలో ఘోర ప్రమాదం జరిగింది. మాండ్య జిల్లాలోని పాండవపుర సమీపంలోని కాలువలో కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు మరణించారు. విశ్వేశ్వరయ్య కాలువలో బుధవారం కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న అయిదుగురు వ్యక్తులు మరణించారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలానికిచేరుకున్న సహాయ సిబ్బంది కాలువ నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులందరూ తుముకూరు జిల్లాలోని తిప్తూర్‌కు చెందిన వారని పోలీసులు వెల్లడించారు.

మైసూర్‌లో జరి గిన ఓ ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయింది. బాధితుల స్వస్థలం తుమూకూరు జిల్లాలోని తిపతూర్ కాగా, వారంతా ప్రస్తుతం భద్రావతిలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు.

## వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ సక్సెస్

**ముంబయి,నవంబరు 8 :** దేశంలోని పలు నగరాల్లో త్వరలో 'వందే సాదారణ్ ఎక్స్‌ప్రెస్'లు పరుగులు తీయనున్నాయి. తాజాగా నిర్వహించిన ఈ రైలు ట్రైల్ రన్ విజయవంతమైంది. భారతీయ రైల్వే నూతనంగా ప్రవేశపెట్టబోతోన్న వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ విజయవంతమైంది. ముంబయి నుంచి బయలుదేరి రైలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అహ్మదాబాద్ చేరుకుందని అధికారులు ప్రకటించారు. ఈట్రయల్ రన్‌కు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. పలువురు రైల్వే ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ బోగీలతో కూడిన వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వాటితరహాలోనే వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్‌లను రూపొందించారు. కాకపోతే ఇవి పూర్తిగా నాన్ ఏసీ బోగీలను కలిగి ఉంటాయి. మొత్తం 22 కోచ్‌లతో కూడిన ఈ నూతన రైళ్లలో స్లీపర్, జనరల్ క్లాస్‌లు ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీటిలో సిసి టివి




కెమెరాలు అమర్చారు. పొంచి ఉన్న ప్రమాదాల గురించి ముందుగానే అప్రమమత్తం చేసేందకు భద్రతా సెన్సార్లను ఏర్పాటు చేశారు. వందే సాధారణ్ రైళ్లకు రెండు చివరల ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యవంతంగా ప్రయాణం చేయొచ్చు గరిష్ఠ వేగం130 కిలోమీటర్లు కావడంతో 500 కిలోమీటర్లకు పైగా ఉండే మార్గాల్లో ప్రయాణం సమయం ఆదా అవుతుంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల గుండా ఈ వందే సాధారణ్ రైళ్లుపరుగులు తీయనున్నాయి. ముంబయి-న్యూఢిల్లీ, పట్నా-న్యూఢిల్లీ, హౌవ్ డా-న్యూఢిల్లీ, హైదరాబాద్-న్యూఢిల్లీ, ఎర్నాకులం-గుహవాటి మార్గాల్లో వాటిని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దశలవారీగా ఈ సర్వీసులను పెంచేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

## క్షమాపణలు చెప్పిన నితీశ్ కుమార్

### జనాభా నియంత్రణ వ్యాఖ్యలపై దుమారం

**పాట్నా,నవంబరు 8 :** తన వ్యాఖ్యలు వివాదస్పదం కావడంతో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ స్పందించారు. తన వ్యాఖ్యలతో తప్పుడు సందేశం వెళ్లి ఉంటే క్షమించాలని కోరారు.జనాభా నియంత్రణ విషయంలో మహిళ విద్యకున్న ప్రాముఖ్య తను ప్రస్తావిస్త బీహార్ సీఎం నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బిజెపి నేతలతో సహా పలువురు నేతలు ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖా శర్మ స్పందిస్తూ.. నీతీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. నా వ్యాఖ్యలకు క్షమాపణ చెప్తున్నారు. నామాటలతో తప్పుడు సందేశం వెళ్లిఉంటే వాటి వెనక్కి తీసు కుంటా అని అన్నారు. ఇటీవల బీహార్‌లో నిర్వహించిన కుల గణనకుసంబంధించిన నివేదికను మంగళ వారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ.. 'భర్తల చర్యల వల్ల జననాలు పెరిగాయి. అయితే చదువుకున్నమహిళకు భర్తను ఎలా



నియంత్రించాలో తెలుసు. అందుకే ఇప్పుడు జననాల రేటు తగ్గుతూ వస్తోంది అని మాట్లాడారు. దీనిపై బీజేపీ స్పందించింది.

నీతీశ్ తన వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య హుందాతనాన్ని దెబ్బతీశారని విమర్శించి అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఆయన మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు కనపడుతోంది. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేసి, వైద్యుడిని సంప్రదించాలి' అని పేర్కొంది.

## పాలస్తీనా అధినేత అబ్బాస్ కాన్వాయ్‌పై దాడి

### ఆ వార్తలు అవాస్తమన్న పాలస్తీనా దళాలు



**రఫా,నవంబరు 8 :** పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ కాన్వాయ్‌పై వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూపు దాడి చేసినట్లుగా అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఆ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలు తెలిపాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో పర్యటిస్తున్న అబ్బాస్ కాన్వాయ్‌పై 'సన్స్ ఆఫ్ అబు జందాల్ అనే మిలిటెంట్ గ్రూపు దాడి చేసిందని పలు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో దాడికి సంబంధించిన దృశ్యాలు అంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పాలస్తీనా దళాలు స్పందించాయి. సోమవారం వెస్ట్ బ్యాంక్‌లో డ్రగ్స్ ముఠాకు, పాలస్తీనా దళాలకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌తో భేటీ అనంతరం.. కాల్పులు జరుగుతున్న ప్రాంతం గుండా మహమూద్ అబ్బాస్ కాన్వాయ్ వెళ్లడంతో ఆయనపై దాడి జరిగిందనే వార్తలు వెలువడ్డాయి. ఈ కథనాలు అవాస్తమని పాలస్తీనా దళాలువెల్లడించాయి. గతవారం గాజాలో పరిస్థితులపై చర్చించేందకు పాలస్తీనా అధ్యక్షుడితో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ భేటీ అయ్యారు.ఈసమావేశంలో గాజపైదాడులను ఇజ్రాయెల్ తక్షణ ఆపాలని అబ్బాస్ కోరారు. అయితే, హమాస్‌ను నాశనం చేసేంతవరకు దాడులను ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజినమణన నేతన్యాహు స్పష్టం చేసిన తెలిసిందే.

## ఆస్ట్రేలియాలో లక్షమందికి కమ్యూనికేషన్లు బంద్!




**క్యాన్‌బెర్రీ ,నవంబరు 8 :** ఆస్ట్రేలియా రెండో అతిపెద్ద టెలికామ్ కంపెనీలో తీవ్రమైన సాంకేతిక సమస్య తలెత్తింది. లక్షమందికిమొబైల్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. సమయం గడుస్తున్నా.. సమస్య కారణం మాత్రం గుర్తించలేకపోయారు. ఆస్ట్రేలియా టెలికామ్ దిగ్గజం ఆప్టస్‌లో తీవ్ర సాంకేతిక సమస్య ఎదురైంది. ఫలితంగా లక్షల మందికి ఇంటర్నెట్, మొబైల్ సర్వీసులు నిలిచిపోయాయి. ఆస్ట్రేలియాలో రెండో అతి పెద్ద టెలికామ్ సంస్థ ఇదే. దీనికి దాదాపు కోటిమంది కస్టమర్లు ఉన్నారు. ఇక వందల సంఖ్యలో కంపెనీలతో ఇది వ్యాపారం చేస్తోంది. తాజాగా కమ్యూనికేషన్లలో ఇబ్బందులతో ట్రాన్స్‌ఫోర్ట్ రంగం, వైద్యశాలల్లో, చెల్లింపుల వ్యవస్థల్లో సమస్య మొదలైయ్యాయి. ఈ సాంకేతిక సమస్యకు కారణం ఏంటనేది ఆప్టస్ వెల్లడించలేదు. సైబర్ దాడి అనడానికి ఆధారాలు ఏమీ లేవని పేర్కొంది.

ఆప్టస్ నెట్‌వర్క్‌పై ఆధారపడిన ఇతర సర్వీసు ప్రొవైడర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీటిల్లో ఆమైసిమ్, ఆసీ బ్రాడ్ బ్యాండ్, మూసే మొబైల్స్ వంటివి ఉన్నాయి.గతేడాది ఈ సంస్థకు చెందిన డేటా లీకైంది.ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్దడేటా లీకైంది. ఆస్ట్రేలియా చరిత్ర లోనే అతి పెద్ద డేటా లీక్‌గా నిలిచింది. అప్పట్లో దీనికి సైబర్ దాడే కారణమని అనుమానించారు. తాజాగా ఆప్టస్‌లో సోమవారం మధ్యాహ్నం సాంకేతిక సమస్యను గుర్తించారు.దాదాపు ఏడు గంటల తర్వాత కంపెనీ సీఈవో కెల్లీ బాయర్ రోస్మరిన్ నుంచి తొలి అప్‌డేట్ వచ్చింది. సమస్య ఏమిటో అర్థంకావడం లేదని ఆయన వెల్లడించారు. 'మా బృందాలు సమస్య పరిష్కరించడానికి విభిన్న కోణాల్లో ప్రయత్నాలు చేస్తున్నాయి. సర్వీసును బ్యాకప్ చేసేవరకూ మా బృందాలు అవిశ్రాంతంగా పనిచేస్తాయి అని కెల్లీ చెప్పారు. ఈ కమ్యూనికేషన్ల అంతరాయంతో దేశ వ్యాప్తంగా చాలామంది అత్యవసర ఫోన్‌కాల్స్ చేయడానికి అవస్థలు పడుతున్నారు. ఆస్ట్రేలియన్ కమ్యూనికేషన్ మంత్రి మిచెల్ రాల్యాండ్ మాట్లాడుతూ' ఈసమస్యపై ఆస్ట్రేలియా ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఎప్పటి కప్పుడు వారికి అప్‌డేట్లు ఇవ్వాలని కంపెనీని కోరుతున్నా అని పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణా.. 8 రాష్ట్రాలోఎన్ఐఎ దాడులు

**న్యూఢిల్లీ,నవంబరు 8 :** మానవ అక్రమణ రవాణా కేసు విచారణలో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాడులు చేపట్టింది. మానవ అక్రమ రవాణా కేసుకు సంబంధించి నిందితులు అరెస్టు చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ దేశ వ్యాప్తంగా దాడులు చేపట్టినట్లు ఎన్ఐఎ ఒక ప్రకటనలో తెలిపింది. మానవ అక్రమం రవాణ కేసులతో సంబంధం ఉన్న మయన్మార్‌కు చెందిన వ్యక్తిని జమ్మూలో ఎన్ఐఎ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక,పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, రాజస్థాన్,హరియాణాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరిలో ఈ దాడులు నిర్వహిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన సోదాల్లో మయున్మార్‌కు చెందిన రోహింగ్యా ముస్లిం జాఫర్ అలామ్‌ను బథిండి ప్రాంతంలో ఉదయం రెండు గంటల సమయంలో ఎన్ఏఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడితోపాటు ఉన్న మరో నింది తుడు




పరారైనట్లు తెలిపారు. మయన్మార్ నుంచి వలస ఇచ్చి రోహింగ్యాలు నివసిస్తున్నప్రాంతాల్లో ఈ దాడులు చేపట్టారు. పాస్‌పోర్టు చట్టాలను అతిక్రమించడం, మానవ అక్రమ రవాణాకు సంబంధించిన నమోదైన కేసుల విచారణలో భాగంగా ఈదాడులు చేస్తున్నట్లు ఎన్ఐఏ తెలిపిన గత నెలలో శ్రీలంకకు చెందిన పలువురిని తమిళనాడు మీదుగా బెంగళూరు, మంగళూరుకు అక్రమంగా తరలించినకేసులో ఇమ్రాన్ ఖాన్ అనే వ్యక్తిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# వైభవంగా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న 7వ రోజు బ్రహ్మోత్సవాలు.

## - ఆలయ ఈవో ము దునూరి సత్యనారాయణ

**ఆత్రేయపురం, నవంబర్ 8( ప్రభాతవార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం అత్యంత వైభవంగా ఏడవ రోజు బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఆలయఅర్చకులు, వేద పండితుల బృందం సభ్యులు ఆగమ శాస్త్రానుసారం టీటీడీ వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద ఆచార్యులు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ, నవనీత హారతి, విశ్వక్సేన పూజ,పుణ్యాహవాచనము, విశేస అర్చనలు, అష్టోత్తర కలశాభిషేకం, లక్ష తులసి పూజ, ప్రధాన హొమములు ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రంనవగ్రహ హొమములు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మూల మంత్ర పూర్వక వెంకటేశ్వర హొమము, రాత్రి కన్నుల పండు వ గా రాజాధిరాజా అలంకరణలో స్వామివారికి వేలాది మంది భక్తుల సమక్షంలో మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్య కళాబృందాల నడుమ గజవాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆల ఈవో రాజు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పెన్మత్స వెంకట సత్య సూర్యనారాయణ రాజు ( సురేష్ రాజు ), మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, మన్యం సూర్యకుమారి భాను, కే శారదాంబ శ్రీనివాస్, శనగన సత్యనారాయణ, ఏపుగంటి కనకారావు, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది సేవా కార్యకర్తలు భక్తుల సౌకర్యార్థం ఉత్సవాల నిర్వహణ, వసతుల కల్పనకు, తీర్థ ప్రసాదాల వితరణకు సహాయ సహకారాలు అందించారు. ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.



# రిక్షాలకు చెత్త నుండి మోక్షం వార్త కథనానికి స్పందన

**అమలాపురం రూరల్, నవంబర్ 8, (ప్రభాతవార్త) :**



అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి పాత గ్రామ సచివాలయం వద్ద చెత్తలో మూలన పడవేసిన స్వచ్ఛ సంకల్పం రిక్షాలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఆ రిక్షాలను చెత్త నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పట్టుకెళ్లారు- మూలన పెట్టేశారు, చెత్తలో స్వచ్ఛ సంకల్పం రిక్షాలంటూ బుధవారం వార్త జిల్లా ఎడిషన్ లో ప్రచురితమైన కథనానికి అధికారుల స్పందించారు. ఈ విషయాన్ని జిల్లా పంచాయితీ అధికారిణి కృష్ణకుమారి సీరియస్ గా తీసుకున్నారు. రిక్షాలను ఎందుకు చెత్తతో మూలన పెట్టారంటూ వన్నెచింతలపూడి కార్యదర్శిని ఆరా తీశారు. వాటిని అక్కడ నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించడమే కాకుండా వినియోగంలోకి తీసుకురావాలంటూ ఆదేశించారు. అంతేకాకుండా పూర్తిస్థాయి వివరణ ఇవ్వాలంటూ కోరారు.

# గ్రావెల్ అక్రమ తవ్వకాలపై మా పోరాటం ఆపేదేలేదు

## -పోలీసు వ్యవస్థ అనేది దొంగలను శిక్షించటానికే కాని రక్షించటానికి కాదు

## -మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 8(ప్రభాతవార్త):**

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతి అక్రమాలను అడ్డుకుని దాన్ని వెలుగులోకి తేవడం ప్రతిపక్ష పార్టీల బాధ్యత అని మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (కుర్మాపురం అబ్బు) ఉద్ఘాటించారు. మండపేట నియోజక వర్గంలో వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు జగనన్న కాలనీలకు మెరక అనే పేరుతో కలెక్టర్ నుంచి అనుమతులు పొందారన్నారు. కలెక్టర్ ఆదేశాలను అడ్డం పెట్టుకుని వందలాది లారీలను వ్యక్తిగత స్వలాభం కోసం తరలించుకుపోయారన్నారు. ఒక్క లారీని కూడా జగనన్న కాలనీలకు మెరక వేయడానికి వినియోగించలేదన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును, జనసేన నాయకుడు వేగుళ్ల లీలా కృష్ణను పోలీసులు హౌస్ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారన్నారు. మళ్లీ రాత్రికి రాత్రే వారిని ఇంటికి బలవంతంగా తరలించడం జరిగిందన్నారు. గత రెండు రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు చాలా విచిత్రంగా ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ అనేది దొంగల బారిన ప్రజలు పడకుండా దొంగలను శిక్షించడానికి ఉందన్నారు. అంతేగానీ దొంగలను రక్షించడానికి వారి చుట్టూ వలయంగా ఏర్పడి యధేచ్ఛగా దోపిడీ చేసుకోమని కొమ్ము కాయడానికి కాదన్నారు. ఈ విషయంలో పోలీసు వ్యవస్థ సిగ్గుపడాలన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వేగుళ్ళ చేపట్టిన పోరాటం ఇంతటితో ఆగేది లేదన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీలు రెండు సంఘటితంగా కలిసి అవినీతికి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటం కేవలం ఆరంభం మాత్రమే అంతం కాదన్నారు.



# ప్రమాదాలు లేకుండా చర్యలు

## దీపావళి షాపులకు లైసెన్సులు తప్పనిసరి:జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

దీపావళి పండుగ నేపథ్యంలో తాత్కాలిక బాణాసంచా వ్యాపారులు తప్పకుండా లైసెన్సులు పొందాలని లేనిపక్షంలో సంబంధిత బాణాసంచా విక్రయ దారులపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి డివిజన్ లు, జిల్లాలోని 22 మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీపావళి బాణాసంచా విక్రయాలు అగ్ని ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు, అనుమతులు మంజూరు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాణాసంచా విక్రేతలు సంబంధిత రెవెన్యూ పోలీస్ వాణిజ్య పనుల అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. అనుమ తులు లేకుండా బాణాసంచా మందులు నిల్వ ఉంచరాదని ఆమె స్పష్టం చేశారు. అనుమతులు పొందిన వారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అగ్ని ప్రమాదా లకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. షాపులు ఏర్పాటు బాణాసంచా అమ్మకాలకు సంబంధించి ప్రజలకు ట్రాఫిక్ కు వాహనాలు పార్కింగ్కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికార బృందాలపై ఉందన్నారు. బాణాసంచా విక్రయాలకు సంబంధించి లైసెన్స్ పొందిన దుకాణదారులు మాత్రమే బాణసంచా అమ్మాలని సూచించారు. లైసెన్సు కలిగిన విక్ర యదారులు ప్రమేయంతో లైసెన్స్ లేని వారి ద్వారా బాణాసంచా విక్రయాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తే దానికి లైసెన్సు కలిగిన దుకాణ దారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయి బృందాలు తమ పరిధిలోని తాత్కాలిక బాణా సంచా వ్యాపారాలు నిర్వహించే వారితో సమావేశం నిర్వహించి అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. బాణాసంచా దుకాణాలు నివాసయోగ్య మైన ప్రాంతాల్లో కాకుండా బహిరంగ ప్రాంతంలో 50 కు మించి షాపులునిర్వ హించకుండా ఉండాలన్నారు. షాపుకు షాపుకు మధ్య మూడు మీటర్లు దూరం పాటించాలని ఆదేశించారు. పార్కింగ్ స్థలం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వాటిని అదుపులోకి తెచ్చేందుకు దగ్గర్లో అంబులెన్స్ ,పోలీసు అవుట్ పోస్ట్, అగ్నిమాపక విపత్తు స్పందన వాహనాలను అందుబాటులో ఉంచడం తోపాటు ప్రమాదాల సత్వర నివారణకై ఇసుకను కూడా సిద్ధం చేసుకోవాల న్నారు. జాయింట్ కలెక్టర్ లంక భూముల పట్టాలు పంపిణీ డేటా ఎంట్రీ ,ఈనాం భూములు డేటా ఎంట్రీ ,అసైన్ భూముల డేటా ఎంట్రీ పెండింగ్ అంశాల పురోగతిపై తహసీల్దార్ లతో సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లర్ల సమన్వయంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ విధానంలో గోనె సంచులు సరఫరా చేయాలన్నారు. ట్రక్కు జనరేషన్ గోనెసంచులు ఎకనాలజీ మెంటు నిబంధనలు పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల బయోమెట్రిక్ హాజరు తో ఫండ్స్ ట్రాన్స్ఫర్ ఆర్డర్ జనరేషన్ చేయాలని సూచించారు. ఆర్డర్ ప్రక్రియలు ఆన్లైన్ ద్వారా



ఒకదాని తదుపరి మరో అంశం జనరేట్ చేయాలన్నారు. ఎక్కడ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి ధాన్యాన్ని పండించిన రైతులకు కనీస మద్దతు ధరలు కల్పనలో ధాన్యం కొనుగోలు కేంద్రాల అనుసంధానంతో అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ సిస్టం అమర్చాలని సూచించారు.జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు మాట్లాడుతూ చైనా నుంచి వచ్చే బాణాసంచా లేకుండా కాలుష్య నియంత్రణ పట్ల, శబ్ద కాలుష్యం పట్ల నిర్దేశిత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత నివాసయోగ్యమైన ప్రాంతాల్లో బాణాసంచా కాల్చరాదని సూచించారు. ఎలక్ట్రికల్ వైర్లు క్రింద బాణా సంచా దుకాణాలు నిర్వహించరాదని సూచిం చారు. దీపావళి సందర్భంగా చేయ కూడని చేయాల్సిన పనుల నియమావళి నిబంధనలను తప్పనిసరిగా ఆచరించాలన్నారు. ఆయా పరిధిలోని హోల్ సేల్, బాణాసంచా తయారీ యూని ట్లను రెవెన్యూ పోలీస్ బృందాలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆయన సూచించారు. ప్రతి వ్యాపారి తప్పని సరిగా జిఎస్టి చెల్లించాలని వాణిజ్య పనులు శాఖ ఆదేశాలు అమలులో ఉన్నాయన్నారు. అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియం లో తాత్కాలిక బాణా సంచా దుకాణాల సముదాయం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన అధికారి పార్థసారథి వాణిజ్య పన్నుల శాఖ సిటిఓ టి ధర్మారావు, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల శాఖ ఎస్ సుధా సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి జిల్లా పంచాయతీ అధికారి వి కృష్ణకుమారి జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహాయ సంచాలకులు కె విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 550కోట్లతో నిర్మించనున్న ఆయిల్ ఫామ్ పరిశ్రమకు భూమి పూజ చేసిన మంత్రి గోవర్ధన రెడ్డి

## ఆయిల్ ఫామ్ లో కోకో అంతర్ పంటగా రైతులు పండించవచ్చు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



రైతుకు గిట్టుబాటు ధరను అందిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వ చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోపర్ధన రెడ్డి పేర్కొన్నారు.బుధవారం నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామంలో 3ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో 550 కోట్ల వ్యయంతో పర్యావరణహిత ఆయిల్ ఫామ్ పరిశ్రమకు మంత్రి గోపర్ధన రెడ్డి, ఎం.కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక పథకాలు అందించారని అధికారంలోకి రాగానే తెలంగాణ రైతులతో పాటు ఆంధ్ర రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల దృష్టిలో ఉంచుకుని వినియోగదారులపై నూనె ధరలు భారం పడకుండా ఉండేందుకు ఇతర దేశాల నుండి దిగుమతి సుంకం తీసి వేయడం జరిగిందన్నారు. తద్వారా 50 శాతం ఆయిల్ మన దేశానికి దిగుమతి అవుతుందని అందుచేత రైతులకు ప్రస్తుతం గిట్టుబాటు ధర ఉండటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి దేశంలో రైతుల పండించే ఉత్పత్తులు వినియోగించుకుని మిగిలిన వాటిపై 15శాతం సుంకం విధించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడుతామన్నారు. అయ్యవరంలో నెలకొల్పే పరిశ్రమల ద్వారా 1500 మందికి ప్రత్యక్ష పరోక్ష ఉపాధి కల్పన కల్పించబడిందని పేర్కొన్నారు. ఆయిల్ ఫాం నెలకొల్పేందుకు చాలా కంపెనీలు వస్తున్నాయన్నారు. ఆయిల్ ఫామ్ లో కోకో అంతర్ పంటగా రైతులు వేసుకోవచ్చునని తద్వారా రాబడి పెరుగుతుందన్నారు. ఇక్కడ కంపెనీలు నిర్మించాలంటే లక్ష టన్నుల సామర్థ్యం కలిగివుంటే తప్ప మనుగడ సాధించలేమంటున్నారన్నారు. తూర్పుగోదావరితో కలపి మొత్తం రాష్ట్రంలో లక్ష టన్నుల సామర్థ్యం ఉందన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగించకూడదనే నేపధ్యంలో పరిశ్రమలు విస్తరించే దిశగా ఇంపోర్టు ఛార్జీలను నియత్రించామన్నారు. పరిశ్రమల స్థాపనకు మండలలాకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని వారి అనుభవం, పరిశ్రమల విస్తరణ, సామర్థ్యం, సేవలను దృష్టిలో పెట్టుకొని వారందరికీ ఆయిల్ ఫాం కు సంబందించిన మండలాలను అలాట్ చేసామన్నారు. ఆయిల్ ఫాం పరిశ్రమలు అభివృద్ధి కొరకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు ఇస్తూ ఆయిల్ ఫాం విస్తరిస్తూ గిట్టుబాటను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి గోవర్ధన రెడ్డి అన్నారు. త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ చైర్మన్ సంజయ్ గోయింకా మాట్లాడుతూ నల్లజర్ల మండలం అయ్యవరం లో 550 కోట్లతో పర్యావరణహిత ఆయిల్ ఫామ్ పరిశ్రమను నెలకొల్పుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ చైర్మన్ సంజయ్ గోయింకా ఏలూరు ఎంపీ, కోటగిరి శ్రీధర్, గోపాల పురం ఎమ్మెల్యే, తలారి వెంకట్రావు, దెందులూరు ఎమ్మెల్యే, కే.అబ్బాయి చౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్, చావల బాబురావు, అయ్యవరం సర్పంచ్, గుడిసె వీరస్వామి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చతుర్థశ్యాంతి యమధర్మ స్థూపానికి విరాళాలు.

**అమలాపురం,అనవంబరు8,ప్రభాతవార్త.**



ప్రతీ నెలా బహుళ చతుర్థశి తిథిలో సమవర్తి యమధర్మరాజు పూజా మహొత్సవాన్ని, సాయంత్రం చతుర్థశ్యాంతి యమధర్మ స్థూపం లో వేలాది జ్యోతులు వెలిగిస్తూ జ్యోతిర్లింగార్చన నిర్వహిస్తామని, ప్రతీ సంవత్సరం నరకచతుర్దశికి మహాపూర్ణాహుతి జరుగుతుందని దీక్షాపరులు శ్రీ పరానందనాథ తెలిపారు.స్థానిక ఆదిశేష నిలయం లో జరిగిన వారాహిపూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పితృదేవతల ద్వారా మన పూర్వీకులకు, జ్ఞాతులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతీ నెలా అమావాస్యకు పితృదేవతా పూజా మహొత్సవాన్ని నిర్వహించి, మహాలయ అమావాస్యకు మహాపూర్ణాహుతి నిర్వహిస్తా మన్నారు.లక్షా యాభై వేల రూపాయలతో నిర్మిస్తున్న చతుర్థశ్యాంతి యమధర్మ స్థూపానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శ్రీ జాస్తి చలమేశ్వర్ తనయుడు జాస్తి భూపాల్ రూ50 వేలు,సలాది వలీబాబు,సత్య శిరీష దంపతులు రూ25 వేలు, గారపాటి శేఖర్,పంజా బోగిరాజు రూ5 వేలు చొప్పున విరాళాలు అందించారు.కార్యక్రమంలో పూర్ణదీక్షా పరులు పరానంద నాథ, పర సుఖానంద నాథ అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఎంతో ప్రతిభావంతులు

## ఎమ్మెల్యే చిట్టిబాబు

**అంబాజీపేట నవంబర్ 8 (ప్రభాతవార్త):**



సమాజంలో ఉన్న దివ్యాంగులు విభిన్న రంగాల్లో ఎంతో తమ ప్రతిభను చాటుతూ ప్రతిభావంతులుగారాణిస్తున్నారని, వారికి మరింత ప్రోత్సాహం అందించాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో డాక్టర్ బీఆర్ అంబేదర్ సమగ్ర సహిత విద్యా విభాగం సమగ శిక్ష, జిల్లాసాయి దివ్యాంగుల క్రీడా పోటీలను సమగ్రశిక్ష ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ అధ్యక్షతనబుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే చిట్టిబాబు మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతి కోసంసీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లోసీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి మరెన్నో అవకాశాలు కల్పించి ఉన్నత స్థితికి చేర్చేందుకు పథకాలను సిద్ధంచేస్తున్నారన్నారు. పాఠశాల స్థాయిలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భవిత పాఠశాలలనుమరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దివ్యాంగుల పట్ల స్నేహపూరిత వాతావరణం కల్పించి వారిలో చైతన్యంనింపాలన్నారు. జిల్లా డీఈఓ ఎం. క్రమలకుమారి మాట్లాడుతూ 6 నుంచి 8 ఏళ్లు, 9 నుంచి 11 ఏళ్లు, 12నుంచి 14, 15 నుంచి 18 ఏళ్లు వయస్సువ వారికి నాలుగు కేటగిరిలుగా విభజించి పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. సమావేశంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, బొంతుశ్రీనివాస్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, కొప్రపాటి కోటబాబు,బత్తుల రాము, ఎంఈఓలు కె. వెంకటేశ్వరరావు, ఎం.ప్రకాష్, హెచ్ఎం కె.సాయిరామ్, సీఎండ్లిబీవీవీ.సుబ్రహ్మణ్యం, ఎఫ్ ఓ బి. ప్రవీణ్ కుమార్, పీడీ, పీఈటీలు, ఐఈ ఆర్టీలు పాల్గొన్నారు.

# తాత్కాలిక లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ...

**అమలాపురం రూరల్, నవంబర్ 8, (ప్రభాతవార్త) :**

దీపావళి పండుగను పురస్కరించుకుని ఈనెల 11, 12 తేదీల్లో అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో దీపావళి బాణాసంచా, మందుగుండు సామాగ్రి విక్రయించుకునేందుకు తాత్కాలిక లైసెన్సుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆర్డీవో కేశవ వర్ధన్ రెడ్డి తెలిపారు. 10వ తేదీ నుండి ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. నిబంధన ప్రకారం సంబంధిత రశీదులు, చాలానాలతో దరఖాస్తులను తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అదే రోజు లాటరీ ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఆర్డీవో ఆధ్వర్యంలో డీఎస్పీ అంబికా ప్రసాద్, రూరల్ సీఐ వీరబాబు, తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, ఫైర్ అధికారులు, తాలూకా ఎస్ఐ పరదేశిలు బుధవారం బాలయోగి స్టేడియం ప్రాంగణాన్ని సందర్శించారు. దీపావళి మందుగుండు సామాగ్రి అమ్మకాలకు అనువుగా ఉందో లేదో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జయరాజు తదితరులు ఉన్నారు.



# తిమ్మాపురం లో ఘనంగా కర్రి సత్యనారాయణ 69వ జయంతి వేడుకలు

## : వెయ్యి మంది మహిళలకు చీరలు పంపిణీ

## : ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు

**కాకినాడ రూరల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):**

తిమ్మాపురం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా సేవకులు కర్రి సత్యనారాయణ 69వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ కర్రి సత్యనారాయణ చిత్రపటానికి వారి సతీమణి మాజీ సర్పంచ్ కర్రి ఆదిలక్ష్మి, కుమారుడు కర్రీ వెంకటరాజు దంపతులు, కుమార్తెలు సిద్దు వెంకటలక్ష్మి, బెండా నాగ లక్ష్మిలు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన తిమ్మాపురం గ్రామానికి చెందిన యువకునికి వైద్యం నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం సుమారు 1000 మంది పేద మహిళలకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కర్రి సత్యనారాయణ నిరంతరం ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే వారని, టి.డి.పి ప్రభుత్వ పాలన లో కాకినాడ రూరల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారని, నిరంతరం ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని కొనియాడారు. అనంతరం కర్రీ వెంకట రాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి ఎంతో పాటు పాడ్డరని, పెద ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు చేసేవారని, ప్రకృత్తి వైపరీత్యాల సమయంలో అన్న దానాలు, వస్త్ర దానలు,



చదువుకున్న పేద విద్యార్థులకు చదువుకునేందుకు పుస్తకాలు, ఆర్థికంగా సహాయ సహకారాలు అందించే వారని, వారు చూపిన మార్గాన్ని ఎన్నుకుని గ్రామ అభివృద్ది కి తోడ్పాటు అందిస్తూ, ఆయన పెరు మీద పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్రాది సాయిబాబా, చింతపల్లి గణపతి, మాగాపు సోమన్నదొర, జవ్వాది వీరబాబు, మోటుపల్లి బుజ్జి, విజయ్ గోపాల్, మల్లిపాము సూరిబాబు, గ్రామానికి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా అలీబేగ్.

**మామిడికుదురు.నవంబర్08 ప్రభాతవార్త.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడిగా మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన మొహమ్మద్ అలీ బేగ్ ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉర్దూ అకాడమీ నుండి ఆయనకు అందిన ఎంపిక పత్రాలను బుధవారం విలేకరులకు అందించారు. నవంబర్11వ. తేదీన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా విజయవాడలో జరుగనున్న జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో అలీబేగ్ అవార్డును అందుకోనున్నారు. అలీబేగ్ ప్రస్తుతం కొత్తపేట మండలం కమ్మిరెడ్డిపాలెం మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉత్తమ విద్యార్థి అవార్డు,ఇటీవల కొత్తపేట మండలం,కొత్తపేట నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు2023 ను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా తీసుకున్నానని,ఇప్పుడు రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయు డిగా ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. అవార్డుకు ఎంపికైన అలీబేగ్ ను కుటుంబ సభ్యులు,అభిమానులు,గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు

## వలవల శివరావు ...

**అమలాపురం టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త**

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిరసిస్తూ టీఎన్టీ యూసీ ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం నల్లవంతెన దిగువన ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. నియోజకవర్గం టీఎన్ టీయూసీ అధ్యక్షుడు వలవల శివరావు ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా చేశారు. జోన్ 2 ఇంఛార్జి సబ్బతి ఫనేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై చేపట్టిన ఉద్యమం 1000 రోజులు పూర్తి అయ్యిందన్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. శివరావు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణతో కొన్ని వందల కుటుంబాలు రోడ్లున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. పట్టణ శాఖ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ,అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి కాశిన జయనాథ్,, బూసి సోమన్న,పట్నాల రమణ, చిట్టిమేను దత్తు, గుండుమోగుల పెద్దకాపు, నాతి లెనిన్ బాబు, తోట విష్ణు,కొల్లు ఏడుకొండలు, బండి సుబ్బారావు, ఎం రమణ, అడ్డాల శంకర్రావు,నల్లా సుబ్బారావు, గంధం శ్రీను ,మిద్దేల సూర్య చంద్రరావు, మట్టపర్తి శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు...




# సిఎం రంగసామి, మంత్రి లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గొల్లపల్లి కలిసి అధికారులతో సమీక్ష

**యానం నవంబర్ 8, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం లోని మత్స్యకారులకు ఓఎన్ జి సి మంజూరుచేసిన వేటనష్టపరిహారం సొమ్ము పంపిణీకి సంబంధించిన మొదటి జాబితా లబ్దిదారులతో పాటు అర్హులైన మరికొందరితో కూడిన రెండవ జాబితాను సైతం విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సిఎం రంగసామి స్పష్టం చేశారు. బుధవారం సిఎం రంగసామి ఆధ్వర్యంలో అసెంబ్లీ సెక్రటరీయేట్లో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ ఆశోక్, ఫిషరీస్ మంత్రి లక్ష్మి నారాయణ, కలెక్టర్ వల్లవన్. ఫిషరీస్ సెక్రటరీ నెడుంజలియన్ తదితరులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటివిడత విడుదల చేసిన లబ్దిదారుల జాబితాలో కొందరు ఆర్హులైన పేర్లు లేవని అనేక పిర్యాదులు వచ్చిన నేపధ్యంలో వారి పేర్లు సైతం పెట్టి రెండవ జాబితా విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా లబ్దిదారులు తమ పేర్లు జాబితాతో సరిచూసుకోవాలని లేనట్లయితే మత్స్యకారశాఖ అధికారులను అడగాలని కోరారు. కొందరు తమ ఉనికి చాటుకోవడానికి మభ్యపట్టే ప్రయత్నం చేస్తున్నారని పరిహారం కోసం ఎవరి వద్దకు తిరగాల్సిన పనిలేదని అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందుతుందని తెలిపారు.



# చంద్రబాబు దృష్టిలోపం వల్లే రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమం కనపడలేదు....

## : మళ్ళీ జగనే ఎందుకు కావాలి నేటి నుండి శ్రీకారం:ఎమ్మెల్యే కురసాల

**కాకినాడ రూరల్,నవంబర్ 8(ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుచంద్రబాబుకు దృష్టిలోపం ఉండటం వల్లే పేద ప్రజలు కనిపించడం లేదని, ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ,సంక్షేమాన్ని చూడలేకపోతున్నాడని మాజీ మంత్రి, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. రమణయ్యపేట వైద్య నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనే కార్యక్రమం నేటి నుండి డిసెంబర్ 19 వరకు ప్రతి సచివాలయాల పరిధిలోని గడపగడపకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం జగన్మోహన్ రెడ్డి సంపాదించుకున్నారని అన్నారు. విద్యా, వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ సంక్షేమం తోనే అభివృద్ధి సాధ్యమని సీఎం జగన్ నిరూపించారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని పూర్తి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. స్కీముల పేరిట చంద్రబాబు అన్ని స్కాములే చేశారన్నారు. చంద్రబాబు స్కిల్ స్కాంలో ఎవరికి కనీసం ఒక చిన్న నైపుణ్యత ఇవ్వకుండా,నేరుగా అతనే సంతకాలు చేసి 371 కోట్లు స్కాం కు పాల్పడితే ఆధారాలతో సహా పట్టుకున్నాది కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైతే జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్ట్ చేసినట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధమని జగన్ మోహన్ రెడ్డి చెప్పారని సంక్షేమ పథకాలకు పేర్లు పెట్టిన వారు, ఈ రాష్ట్రాన్ని శ్రీలంక ను చేసేస్తారా అన్నవాళ్లే ఇప్పుడు మేమొస్తే గ్యారంటీ ,ష్యూరిటీ అంటున్నారని వాళ్ళకే గ్యారంటీ లేదని ఎద్దేవా చేశారు. ఇసుక మీద దృష్పచారం చేస్తున్నారని గతంలో దొంగ ఇసుక రవాణాలో శ్రీకాళహస్తి లో ఇసుకను పట్టుకెల్లే క్రమంలో వేగంగా వెళ్తూ పుట్పత్ పై 17మందిపై చనిపోయారని , ముమ్మిడివరం లోని ఓ గ్రామంలో ఇసుక దోపిడీని అడ్డుకుంటే 137మంది ఎస్సీ బీసీ లపై కేసులు కట్టించిన ఘనత తెదేపా దన్నారు. చేసేదంతా వాళ్ళే చేసి ఎదుటి వాళ్లపై నిరంతరం బురద జల్లుతూ ఉంటారన్నారు. చంద్రబాబు హయాంలో తలసరి ఆదాయంలో 17వ స్థానంలో ఉంటే నేడు జగన్ ప్రభుత్వంలో 9వ స్థానంలో



ఉందన్నారు. ఐదేళ్ల చంద్రబాబు పాలనలో 34,108 ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే ఈ ప్రభుత్వంలో 4లక్షల 93 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. వ్యవసాయ రంగంలో చంద్రబాబు హయాంలో 27వ స్థానంలో ఉంటే నేడు మొదటి స్థానంలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ఏపీ అగ్రగ్రమిగా ఉంటే చూడలేని ఓర్వలేని తనం చంద్రబాబుదన్నారు. జగన్ బలమైన నాయకుడని ఆయన్ని ఎదుర్కోవడానికి ఒకరు సరిపోరనే అందరూ కలిసికట్టుగా వస్తున్నారని,రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలన్న దానిపై ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు ఇంటింటికి వెళ్లి అబద్ధాల చంద్రబాబు భాగోతం ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసి సభ్యులు నురుకుర్తి రామ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను,సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ,వైసీపీ నాయకులు గగారిన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.15కోట్లు ఇంటింటా సంక్షేమ పథకాలు..

## రూ. 2 కోట్లు తో బిటి రహదారి..

## ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 8, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయితీ చిన్నయ్య పాలెం, రేవటిపాలెం, జమ్మిచావిడి గ్రామాల్లో బుధవారం గడప గడప కూ మనప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఇంటింటా తిరిగి లబ్ది పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకొన్నారు. ఇంటింటా అన్ని గ్రామాలు కలిపి రూ.15 కోట్లు సంక్షేమ పథకాలను ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి అన్నారు.. ఉప్పరివీది చిన్నారులకు స్కూల్ కావాలని, అభయహస్తం సొమ్ములు ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్సీ అనంత బాబు సంభందిత ఎం. ఈ. ఓ ను సమస్యను పరిష్కరించాలన్నారు.. సెర్ఫ్ సి. ఈ. ఓ చెప్పి అభయ హస్తం సొమ్ములు వచ్చేలా చేస్తామని, వీధిరోడ్లు వేయిస్తామని అనంతబాబు అన్నారు. జమ్మిచావిడిలో ఇల్లు కావాలని గిరిజనులు కోరారు. విద్యుత్ సమస్యను తెలిపారు. చిన్నయ్యపాలెం లో సీసీ రోడ్లు, ఇల్లు కావాలని ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, మండల కో ప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, కుంట్ర కాంతం, కించు వెంకటలక్ష్మి, ఆగురి సుబ్బలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, చీడి శివ, , అవుగడ్డ నిర్మలాదేవి, కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, ఎంపీడీఓ ఎల్. యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ వై. వి. సుబ్రమణ్యాచారి, ఏపీఎం ఆదినారాయణ, ఏ. పి. ఓ సురేష్ కుమార్, హౌసింగ్ శ్రీనివాస్ విద్యుత్ ఏ. ఇ చిన్నబాబు, ఎం. ఇ. ఓ 2 సూరయ్యరెడ్డి , సీడిపి ఓ ఎల్



దేవమణి, వైస్సార్సీపీ నాయకులు అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, సింగిరెడ్డి రవి, దొంగర శ్రీను, ముంగారి పొన్నాలు, అర్జున్, నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్ ,బదిరెడ్డి శ్రీధర్, సి. ఐ షేక్ బాజీలాల్, ఎస్. ఐ టి. రఘునాదరావు, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, పోలీసులు, సచివాలయం సిబ్బంది, ఎం ఆనంద్, ప్రవీణ్, ప్రసన్న, తేజ శ్రీ, నాగమణి,పంచాయతీ కార్యదర్శి, పావని,పాల్గొన్నారు

# వీలైనంత త్వరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఏర్పాటుకు చర్యలు-ఎమ్మెల్యే పర్వత ప్రసాద్.

**ప్రత్తిపాడు నవంబర్ 08 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియను వేగవంతంగా అమలు చేసి త్వరితగతిన అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఏలేశ్వరం మండల ప్రింట్ మీడియా ప్రతినిధులు ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్మవరంలో ఎమ్మెల్యే పర్వత క్యాంపు కార్యాలయంలో ఆయనని కలిసి నియోజకవర్గంలో వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ ఇళ్ల స్థలాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై క్యాబినెట్ సానుకూలంగా నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ శాలువా కప్పి పూలమాలలు వేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులంతా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియా సభ్యులు మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులు అందరికీ వీలైనంత తొందరగా స్థలాలు ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అక్రిడిటేషన్ ఉన్న వారికే కాకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్ సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. అందుకే ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే ఎన్నికలలోపు ఇళ్ల స్థలాలను ఇచ్చే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనిపై విధి విధానాలను కూడా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.



# జోనల్ స్కూల్ గేమ్స్ విజేతలను అభినందించిన విద్యాశాఖ అధికారి ప్రవీణ్

**యానం నవంబర్ 8, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జోనల్ స్కూల్ గేమ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుర విభాగంలో అండర్ 14 మరియు అండర్ 17 క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. అండర్ 14 బాలుర విభాగంలో యానం పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 17 బాలుర విభాగంలో యానం పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా రిజెన్సీ జూనియర్ కాలేజ్ ద్వితీయ స్థానం సాధించాయి. జోనల్ స్కూల్ గేమ్స్ విజేతలను యానం విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అభినందించారు. ఈ క్రీడా పోటీలలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పి శివ ప్రకాష్, నక్కల సుబ్బన్న, చింతం రామకృష్ణ, కొప్పనాతి భాస్కర్, ఐ వి కె మోహన్, చంద్రశేఖర్ ,సన్యాసిరావు, వరప్రసాద్, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాము సత్యనారాయణ పాల్గొన్నారు.



# కాపు సంక్షేమసేన ఉపాధ్యక్షుడిగా యర్రంశెట్టి

**అమలాపురం టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త**

రాష్ట్ర కాపు సంక్షేమసేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య సూచనల మేరకు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ప్రకారం కాపు సంక్షేమ సేన యువజన విభాగం అమలాపురం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా అమలాపురం రూరల్ మండలానికి చెందిన యర్రంశెట్టి సతీష్ ని నియమించడం జరిగింది. బుధవారం స్థానిక జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు కోనసీమ జిల్లా యూత్ ప్రెసిడెంట్ డీఎస్ఎన్ కుమార్ అమలాపురం నియోజకవర్గ ప్రెసిడెంట్ సాధనాల మురళీ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు



# మూడవ రోజు కొనసాగుతున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మె

**యానం నవంబర్ 8, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు సమ్మె మూడవ రోజు కూడా కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర వరకు సమ్మె విరమించేది లేదన్నారు. అవసరమైతే మా భార్య పిల్లల్ని కూడా సమ్మెలో భాగం చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రటరీ నాగబాబు ఆధ్వర్యంలో యానంలో ఉన్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు పాల్గొంటున్నారు.




# ఎమ్మెల్యే వేగుళ్ళ గృహ నిర్బంధం

-అక్రమం కాకపోతే భయమెందుకు-

వల్లూరులోనూ ఉద్రిక్తత..

-జనసేన లీలా కృష్ణ గృహ నిర్బంధం



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 8 (ప్రభాతవార్త):**



కుర్రవాని మెట్ట వివాదం ముదురుతోంది. అక్రమ గ్రావెల్ తవ్వకాలు అడ్డుకునేందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండవ రోజు బుధవారం మండపేట రూరల్ స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఇటు కేశవరం అటు వల్లూరు లో ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చిన పోలీసులు అక్కడికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో కపిలేశ్వరపురం రోడ్ లోని వేగుళ్ళ జోగేశ్వరరావు గృహంలో ఆయన ను పోలీసులు గృహనిర్బంధించారు. ఎక్కడికి వెళ్లే వీలు లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేశవరం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేస్తున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు ఎక్కడ బయటపడతాయో అన్న భయంతోనే తనను కదలనివ్వడం లేదని విమర్శించారు.కేశవరంలో నిజంగా ఎటువంటి అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరగపోతే అక్కడకి వెళ్తానన్న ప్రతిపక్ష నాయకులను ఎందుకు హౌస్ అరెస్టులు చేయిస్తున్నారో ప్రజలు అందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**వల్లూరు లో ఉద్రిక్తత..**

**జనసేన లీలా కృష్ణ హౌస్ అరెస్ట్.**

**-ఎలాగైనా కేశవరం వెళ్తా.**

పోలీసులు తనను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా తాను కుర్రవాని మెట్ట కు వెళ్తానని మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ పేర్కొన్నారు. వల్లూరు లోని లీలా స్వగృహం వద్ద బుధవారం ఉదయం నుండి ఉద్రిక్తత నెలకొంది. అటు పోలీసులు మోహరిస్తుండగా ఇటు జన సైనికులు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా లీలా ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో వారి నుండి తప్పించుకోవడానికి లీలా వ్యూహం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు.ప్రజా గొంతు వినిపిస్తుంటే అణిచివేస్తారా అంటూ మండి పడ్డారు. జగనన్న కాలనీల పేరిట కోర్టు ఆదేశాలకు తుంగలో తొక్కారని పేర్కొన్నారు. కేశవరం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దోచుకుంటున్న అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవడం నేరమా అంటూ నిలదీశారు.

# పేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తా. ఏం పీక్కుంటావో పీక్కో.

## -ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 8 (ప్రభాతవార్త):**

తాను అనుకున్న పని సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని కేశవరం కుర్రవాని మెట్ట లో కొండను తొలగించి అక్కడ పేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తానని ఎవరు ఏం పీక్కుంటారో పీక్కోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కపీలేశ్వరపురం వైసీపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల ముందు హడావిడి కుర్రవాని మెట్ట లో 380 మంది కి ఎమ్మెల్యే పట్టాలు ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం ఆ పేదలకు మొండి చేయి చూపారని పేర్కొన్నారు. లబ్ధిదారులు తన వద్దకు వచ్చి ఈ పట్టాలు నాలుక తీసుకోవడానికి కూడా పనికి రావడం లేదని, మూర్ఛ బిళ్ళ మాదిరి ఉందని వాపోయారన్నారు.దీంతో తాను ముఖ్యమంత్రి, ఇతర అధికారులతో మాట్లాడి ఆ కొండ ను తొలగించి మట్టి జగన్నన్న కాలనీ లకు తరలిస్తూ ఉంటే వేగుళ్ళ ద్వయం అడ్డుపడుతున్నారని విమర్శించారు. తాను ప్రజలు నుండి ఎన్నికైన ప్రతినిధి కాదని ముఖ్యమంత్రి ఏరి కోరి తనని ఎమ్మెల్సీ చేసారన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రజల ఓట్ల తో ప్రతినిధి అయి వారికి ఎలాంటి ప్రయోజనం చెయకపోవడమే కాక పేదలకు అడ్డు పడుతున్నారని విమర్శించారు. తాను ప్రజా పక్షాన నిలిచి వారి సమస్యలను పరిష్కారం చేస్తున్నానని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన కుర్రవాని మెట్ట కొండ తొలగించి జనవరి నాటికి అక్కడ పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ళు నిర్మించి ఇస్తానని ప్రకటించారు. దీంట్లో సత్తా ఉంటే ఎవరైనా ఎం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. కుర్రవాని గట్టు లోని మట్టి నియోజకవర్గ పరిధిలో చెల్లూరు, వెదురుపాక, ఎన్నో గ్రామల్లో జగనన్న లే అవుట్ ల్లో మెరక పోస్తున్నారని వివరించారు. వేర్వేరు పార్టీ ల్లో ఉంటూ వారికి వారే కొట్టుకుంటున్నట్లు ముసుగులు వేసిన వేగుళ్ళ ద్వయం తాను వచ్చిన తర్వాత ఆ ముసుగులు తొలగించి అందరూ ఓ గొడుగు కిందకు వచ్చి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని ఆరోపించారు.తమ అడ్డాలో కి తోట త్రిమూర్తులు ను రానివ్వకుండా భయం తో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.తనకున్న ప్రజా బలం ముందు వారి కుట్రలు పనిచేయవని




పేర్కొన్నారు.పోలీసులు రక్షణ లేనిదే వేగుళ్ళ జోగేశ్వరరావు కేశవరం లో అడుగు పెట్టె పరిస్థితి లేదని అంతగా ఆయనపై వ్యతిరేకత ఉందన్నారు. ఇప్పుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కేశవరం లో దాదాపు 500 మంది కోడి గుడ్లు, టమాటాలు, చీపుర్లు తో సిద్ధంగా ఉన్నారని అక్కడికి వెళితే తమ పరిస్థితి ఏమిటో తెలిసే పోలీసులు వెళ్ళనీయడం లేదని డ్రామాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. తాను ఒంటరిగా వస్తానని, వైరి వర్గం అంతా గంప గుప్తం గా కలిసి ప్రజా ఎన్నికల క్షేత్రం లో రావాలని సవాల్ విసిరారు. తన గెలుపు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని త్రిమూర్తులు ధీమా వ్యక్తంచేశారు

# కాలువలో మొసలి కాపురం...

## కాపలా కాస్తున్న అధికారులు...

**అమలాపురం రూరల్, నవంబర్ 8, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలం చల్లపల్లి ప్రధాన పంట కాలువలో మొసలి కాపురం పెట్టేసింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నెల రోజులు పైబడి కాపురం సాగిస్తోంది. చల్లపల్లి ప్రధాన పంట కాలువను స్థావరంగా మార్చుకుని దర్జాగా ఇటువైపు అటువైపునకు చక్కర్లు కొడుతూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కానీ ఈ మొసలిని బంధించాల్సిన ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తు కంటిమీద కునుకు వేసుకుంటున్నారు. ఈ అధికారుల తీరు చూస్తుంటే ఆ మొసలి కాపురానికి వీరు కాపలా కాస్తున్నట్లుగా కనిపిస్తుంది. కాలువలో నేనున్నానంటూ ప్రత్యక్షంగా కనబడి మరీ మొసలి సవాల్ విసిరుతుంటే దానిని పట్టుకోలేక ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. రాత్రి సమయాల్లో మొసలి బీభత్సం సృష్టిస్తుంటే పగల సమయాల్లో అధికారులు వచ్చి ఇటు ప్రజాప్రతినిధులు అటు ప్రజల వద్ద హాజరు వేయించుకుంటున్నారు. ఈ మొసలి వల్ల ప్రమాదం పొంచి ఉందన్న ఆలోచన కూడా అధికారులు చేయకుండా తూతూ మంత్రంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ అధికారులు ఎందుకిలా మొక్కుబడి గాలింపు చర్యలు చేపడుతున్నారో ఎవరికి అంతుపట్టడం లేదు. ఈ మొసలి జాడపై గతంలో కొన్ని ఫేక్ మెసేజ్ లు వచ్చినప్పటికీ సమనస లాకుల వద్ద మాత్రం మొసలి జాడ స్పష్టంగా కనిపించింది. రోడ్డెక్కి మరీ అందరికీ తన జాడను నిరూపించుకుంది. అప్పటి నుండి ప్రతీ రోజు రాత్రి సమయాల్లో మొసలి నీటిపై తేలుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఆ పరిసర ప్రాంతాల్లో చికెన్ బిర్యానీ షాపులు, మాంసం దుకాణాలు ఉండడంతో ఆ ప్రదేశాల్లోనే మొసలి తిరుగుతోంది. చికెన్ వ్యర్థాలను కాలువలో పడవేయడంతో వాటికోసం మొసలి అక్కడే తిష్ట వేస్తుంది. రాత్రి సమయం దానికి అనువుగా ఉండడంతో సంచరిస్తుంది. ఈ మొసలి భయంతో చాలామంది మహిళలు కాలువలో బట్టలు ఉతికేందుకు భయపడుతున్నారు. బకెట్లతో నీటిని తోడుకుని బట్టలు ఉతుక్కుంటున్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలు కాలువలోకి దిగేవందుకు



వెనుకడుగు వేస్తున్నారు. పశువులకు కాలువలో నీళ్లు పెట్టేందుకు పశు రైతులు భయపడుతున్నారు. ఇటు వంటి పరిస్థితులు ఎదురవుతున్న ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మాత్రం తమ బాధ్యతలను నిర్వర్తించలేకపోతున్నారు. ఆ మొసలిని బంధించేందుకు ఈ అధికారులకు ధైర్యం చాలకపోతే అనుభవిజ్ఞులైన అధికారులను రంగంలోకి దింపి మొసలిని బంధిస్తే ప్రజానీకం ఊపిరి పీల్చుకుంటుంది. ఏ విధమైన ప్రాణహాని జరగకముందే అధికారులు మేల్కొనాలని ప్రతీ ఒక్కరు కోరుతున్నారు. లేదంటే అధికారులే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు. ఈ మొసలిని బంధించే విషయంలో డైనమిక్ కలెక్టర్ గా పేరొందుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తక్షణమే స్పందించాలని ప్రజలు వేడుకుంటున్నారు. అయితే కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

# నేటి నుండి ఆదిత్య లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలు

**-మంత్రి రోజా,ఎంపి, ఎమ్మెల్యే హాజరు -ఆదిత్య వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి**

**గండేపల్లి నవంబర్ 8 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ(పురుషులు) టోర్నమెంట్ 2023 కు ఏర్పాటు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 9,10,11,12 తేదీల్లో నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు దక్షిణాది ఆరు రాష్ట్రాలకు చెందిన 113 యూనివర్సిటీలకు చెందిన సుమారు 1200 మంది ఆటగాళ్లు ఈ పోటీల్లో పాల్గొంటారని 9 వ తేదీ గురువారం సాయంత్రం 3-00 గంటలకు ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. జె.ఎన్.టి.యు.కె ఆదిత్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రో.జి.వి.ఆర్.ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఆర్.కె.రోజా ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని, అతిధులుగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీతా విశ్వనాథ్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రో. హేమచంద్రారెడ్డి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.పద్మ రాజు, ఇండియన్ యూనివర్సిటీస్ జాయింట్ సెక్రటరీ డా. బల్జీత్ సింగ్ సేఖోన్ ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా. నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# ఆధునిక సాంకేతికతతో బహుళ ప్రయోజనాలు

## గైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే వల్లి మాధవి

**రాజమండ్రి బ్యూరో నవంబర్ 8 (ప్రభాతవార్త):**

విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని గైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే వల్లి మాధవి విద్యార్థులకు సూచించారు. గైట్ డిగ్రీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ట్రెండ్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే అంశంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్ఏ కొలంబస్ లో పనిచేస్తున్న శ్రీనివాస్ తో విద్యార్థులు ముఖాముఖి అయ్యారు. భవిష్యత్తు ప్రణాళిక పై విద్యార్థులు అడిగిన సందేహాలను శ్రీనివాస్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి చంద్రయ్య కంప్యూటర్ సైన్స్ విభాగ్యపతి జి శేష్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి సోమశేఖర్ రాజు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




# బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ.

## మాజీ మేయర్ సుంకర పావని

**కాకినాడ నవంబర్ 8 (ప్రభాతవార్త):**



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను కాకినాడ పెద్ద మశీదు సెంటర్ నుండి మెయిన్ రోడ్డు లో వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణి చేస్తూ భవిష్యత్ కు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ మాజీ మేయర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో ప్రజలవద్దకు తీసుకువెళ్లవలసిన భాద్యత ప్రతీ తెలుగు దేశం కార్యకర్తకు ఉందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి జగన్ చేతిలో మోసపోయారని, వారందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకే పూర్ టు రిచ్, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత తాగునీటి కనెక్షన్, మహాశక్తి, యువగళం, బీసీలకు రక్షణ చట్టం ఈ ఆరు పథకాలను చంద్ర బాబు రూపొందించారన్నారు. మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో కీ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని పథకాలు చంద్ర బాబు ప్రకటిస్తారని పావని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర ప్రదేశ్ రావాలంటే చంద్ర బాబు ముఖ్య మంత్రి కావాలని రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కీ ఓటు వేసి చంద్రబాబుని ముఖ్య మంత్రి గా గెలిపించుకుందామని సుంకర పావని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చల్లా పార్వతి,సత్య ,కుమారి,శేషాచలం, రాజ్యలక్ష్మి, అరుణా, సింహాచలం, దుర్గ, అష్టలక్ష్మి, సుందరి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యబృందం అంకితభావసేవలు

## - రెండేళ్లలో 2,030 గుండె శస్త్రచికిత్సలు



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో వైద్యబృందం అంకితభావ సేవలతో రెండేళ్ళ వ్యవధిలో 2,030 గుండె శస్త్రచికిత్సలు పూర్తిచేశారని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితెలిపారు. అదేవిధంగా ఎనిమిదిమందికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయగా ఏడు విజయవంతమై ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపిల్లల కోసం ఆస్పత్రి ఉండాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2021 అక్టోబర్‌లో ఆస్పత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. పద్మావతి హృదయాలయం ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 15మంది వైద్యబృందం, నర్సుల బృందం కలసి ఎంతో అంకితభావంతో రోగులకు సేవలందిస్తున్నారని తెలిపారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో బుధవారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సౌమ్య కస్తూరి, డాక్టర్ గణేశ్‌తో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆస్పత్రి అభివృద్ధిపై, మెరుగైన వైద్యసేవలపై మీడియాప్రతినిధులకు వివరించారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చేసిన శస్త్రచికిత్సల్లో 95శాతం విజయవంతంగా ఉందని తెలిపారు. సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ఆస్పత్రిగా ఇటీవల అవార్డు కూడా లభించిందన్నారు. ఆరోగ్యశ్రీతోబాటు కేంద్రప్రభుత్వ హెల్త్‌స్కీమ్ క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజుల వయసు వున్న చిన్నపిల్లల నుండి పెద్దల వరకు సంక్లిష్టమైన గుండె సమస్యలకు నిపుణులైన వైద్యబృందంతో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ ఖర్చుతో కూడిన హైరిస్క్‌ఆపరేషన్లకు కూడా ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్ , ఎస్వీప్రాణదాన ట్రస్టు క్రింద గుండెవైద్యం అందిస్తున్నామని ఇఒ తెలిపారు. ఓపన్‌హార్ట్‌సర్జరీ అవసరం లేకుండా నరంద్వారా కవాటాలు మార్చడం, ధమనుల శస్త్రచికిత్సలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. త్వరలో 350 పడకలతో సూపర్‌స్పెషాలిటీ చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మాణం పూర్తికానుందని ,ఇక్కడ కిడ్నీ, మెదడు, బోన్‌మ్యారో తదితర చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని విభాగాలకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంటుందని వివరించారు. రాయలసీమప్రాంతంలో అవయవమార్పిడిపై అవగాహన పెరగాలని, అవయవమార్పిడికి ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి సూచించారు. అనంతరం గుండె మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని విజయవంతంగా కోలుకున్న కర్నూలుకు చెందిన కోటేశ్వరరెడ్డి(32), గుంటూరుకు చెందిన సుమతి(31), కైకలూరుకు చెందిన కరుణాకర్(39)తో ఇఒ మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవలు,సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# యాంటిబయాటిక్స్ విచ్చలవిడి వాడకం ప్రమాదకరం

## - ప్రపంచవ్యాప్తంగా ఎఎంఆర్ ప్రమాద ఘంటికలు
## - ఎస్ఆర్ఎం వర్సిటీ అంతర్జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు వెల్లడి

**మంగళగిరి,నవంబర్ 8,ప్రభాతవార్త :** అన్ని దేశాల్లోనూ విచ్చలవిడిగా యాంటిబయాటిక్స్ వాడకం పెరిగిపోతుందని దీనివల్ల జాతి మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని బయోలాజికల్ సైన్సెస్ విభాగంలో పేరొందిన పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు.ప్రపంచ వ్యాప్తంగా యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ప్రమాద ఘంటికలు మోగిస్తుందని దీన్నుంచి బయట పడేందుకు ప్రత్యామ్నాయ మార్గలను అన్వేషించాలని అభిప్రాయపడ్డారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి యాంటిబయోటిక్స్ వాడకం,ప్రత్యామ్నాయ మార్గాలపై అంతర్జాతీయ సమ్మేళనం ప్రారంభమైంది.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును గురువారం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆరు దేశాలకు చెందిన 36మంది ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సదస్సుకు హాజరై యాంటిబయోటిక్స్ వాడకం ,వ్యాధి నిరోధకత,వివిధ రోగాల నివారణపై సమీక్షించారు.అనంతరం మంగళూర్ నిట్టే యూనివర్సిటీ,ఎఎంఆర్ ఇన్సైట్స్ నెదర్లాండ్ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ జయశీలన్ మురుగయ్యన్ సదస్సు ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.యూకే ఇన్నోవేట్,ఏఎంఆర్ ఇన్సైట్స్ వ్యాప్తంగా ప్రచారం జరుగుతుందని,ఇందులో భాగంగా భారత్ లోనూ ఎన్విరాన్‌మెంటల్ బయోలాజికల్ సైంటిస్టులు సదస్సుల ద్వారా



(నెదర్లాండ్స్)గ్లోబల్ ఏఎంఆర్ హబ్ (జర్మనీ) శాస్త్రవేత్తలు పలువురు ఏఎంఆర్ గురించి వివరించి యాంటిబయోటిక్స్ వాడకం పై విస్తృత ప్రచారం అవసరమన్నారు.ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా నుంచి హాజరైన ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ బుర్రి రంగారెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ల సలహా తీసుకొని మాత్రమే అవసరమైన మోతాదులో యాంటిబయోటిక్స్ వాడాలని ,చిన్నచిన్న జలుబు,జ్వరాలకు అవసరం లేదని చెప్పారు.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏటా నవంబర్ 18నుంచి 24వరకు ఏఎంఆర్ పై ప్రపంచ ప్రచారం జరుపుతున్నారని వివరించారు.త్వరలో విజయవాడలో జరిగే సమ్మేళనంలో పది సూత్రాలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నామని డాక్టర్ రంగారెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో సదస్సు నిర్వహణ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్,ప్రొఫెసర్ మార్టెన్ వాన్ దొంగెన్ (నెదర్లాండ్స్),డాక్టర్ ఇంద్రాణి కరుణసాగర్ (మంగుళూర్)ఎస్ఆర్ఎం రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజీత్ థాపా,రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి బొత్సకు అస్వస్థత

**విజయనగరం నవంబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అనారోగ్యానికి గురయ్యారు. విశాఖ అపోలో ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న ఆయనకు బైపాస్‌సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అయితే ఈ నెల 9వతేదీన తన చెల్లెలు కుమార్తె వివాహం ఉందని ఆ తరువాత బైపాస్ సర్జరీ చేయించుకుంటానని మంత్రి బొత్స అపోలో వైద్యులకు చెప్పారు. ఈ రోజు విజయనగరంలోని తన నివాసానికి చేరుకుంటున్న బొత్స తన చెల్లెల కుమార్తె వివాహం అనంతరం హైదరాబాద్ వెళ్ళి అక్కడి అపోలో ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకుంటానని ఆయన సన్నిహిత వర్గాలు కుటుంబీకులు తెలిపారు.

## విశాఖ స్టీల్ కార్మికులకు ఉద్యమాభి వందనాలు: టిడిపి నేత లోకేష్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' నినాదంతో ప్రజలు సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్.. జగన్ అనే అవినీతి నేర పాలకుడి వల్ల ప్రైవేటు బాట పడుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసగా పోరాట కమిటీ చేపట్టిన ఉద్యమానికి వెయ్యిరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా కార్మికులకు ఉద్యమాభివందనాలు అని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని లోకేష్ తెలియజేశారు.

# ఓటరు జాబితాలను నాయకులు సక్రమంగా సరిచూసుకోండి: ఆర్డీవో

**శ్రీకాళహస్తి, నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఓటరు జాబితాను పార్టీ నాయకులు సక్రమంగా చూసుకోవాలని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి కోరారు. బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మాత్రమే హాజర య్యారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పట్టణంలోని 35వార్డుల్లో ఓటరు జాబితాను సక్రమంగా పరిశీలించుకోవాలని ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలని, మృతులు ఎవరైనా ఉంటే వారిని తొలగించాలని కోరారు. అంతే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ఉన్న వారు వారి ఓటరు జాబితాను సక్రమంగా ఉన్నాయో లేవో బూత్ ఇన్‌ఛార్జులు సరిచూసుకోవాలని సక్రమంగా లేనిఓటరు జాబితాలు ఉంటే తమకు పిర్యాదు చేయవచ్చన్నారు. కొత్తగా ఓటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని లేదంటే తహాశీల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు పత్రాలు అందుబాటులోఉంటాయని లేదంటే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని వచ్చేనెల 12వ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్నామని వివరించారు.

**టపాకాయల దుకాణదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి:** దీపావళి పండుగను పురస్కరించుకుని బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో రెవెన్యూడివిజన్ అధికారి ఎన్.రవిశంకర్‌రెడ్డి, కమిషనర్ ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో టపాకాయల దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఏరియా ఆస్పత్రికి వెళ్ళే దారిలోఉన్న ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్నారని ఈఏడాది 14 దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవికాకుండా చెన్నై-శ్రీకాళహస్తిలో రోడ్డులోఉన్న టపాకాయల గోడౌన్, ఇక రిలయన్స్ పెట్రోలు బంకు ఎదురుగా కొత్తగా గోడౌన్‌ను ఏర్పాటు



టపాకాయల దుకాణదారులకు సూచనలిస్తున్న ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి

చేసినట్లు తెలిపారు. గోడౌన్ నిర్వాహకులకు అన్ని అనుమతులు ఉన్నాయా?లేవా అని తెలుసు కున్నారు. లైసెన్సులు లేకుండా గోడౌన్లు నిర్వహిస్తే చర్యలు తప్పవి హెచ్చరించారు. ప్రతి దుకాణం వద్ద రెండు నీటి డ్రమ్ములుఏర్పాటు చేసుకోవాలని దుకాణానికి ముందు మరియు వెనెకవైపు దారి ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్‌వైర్లు ఎక్కడా కూడా కూడా జాయింట్లు లేకుండా చూసుకుని ఎలాంటి ప్రమాదాలు లేకుండా చూసుకోవాలన్నారు.

విద్యుత్ అధికారుల వద్ద నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను పొందాలనానరు. దుకాణం నుంచి 100మీటర్ల వరకు ఎవ్వరు ప్రొగతారాదని 18సంవత్సరాల లోపు చిన్నారులను పనిలో ఉంచుకోరాదని స్పష్టం చేశారు. దుకాణ యజమానులందరు కలసి సెక్యూరిటీని ఏర్పాటుచేసుకోవడంతో పాటు కొనుగోలు దారులు వచ్చే వాహనాలను నియంత్రించాలన్నారు. ప్రతి దుకాణానికి బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణంలో 500కిలోల మించి టపాకాయలు ఉంచరాదన్నారు. కిరోసిన్ మరియు గ్యాస్‌లైటర్లు దుకాణాల్లో ఉండ రాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహాశీల్దార్‌లు ద్వారకా నాథ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, అర్బన్ ఎఎస్ఐ మణి, అగ్నిమాప సిబ్బంది ఎన్.నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీవిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

## - టిడిపి రీసెర్చ్, కమ్యూనికేషన్ కమిటీ సభ్యుడు గంగాధర్

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై టిడిపి రీసెర్చ్, కమ్యునికేషన్ కమిటీ సభ్యుడు టి.గంగాధర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. 'వ్యూహం' చిత్రం ట్రైలర్‌లో బాబు చెప్పిన అబద్ధాలు, వాళ్ల ఎలక్షన్ తర్వాతే తెలుసుకుంటారు.. అని ఆ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో దోచుకున్న సొమ్ము ఎవరి పాకెట్‌లోకి వెళ్లింది.. అని అజ్మల్ అమీర్ అనే పేరుగల నటుడి పాత్రతో చెప్పించారని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను చూపిస్తూ, ఎపుడో కపుడు మీరు కళ్యాణ్‌కు కూడ వెన్నుపోటు పొడుస్తారుగా.. అనే డైలాగ్ వినపడుతుండగా, వాడికంత సీన్‌లేదు. తన్ను తానే పొడుకుంటాడు.. అని బాబు గొంతును అనుకరిస్తూ , ఆయన వేషధారణలో ఉన్న పాత్రదారుడుతో చెప్పించారని పేర్కొన్నారు. పార్టీ అభిమానులు, పవన్ అభిమానుల మనోభావాలను దెబ్బతీసి, వారిని రెచ్చగొట్టి, తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతలకు భంగం కల్గించేలా ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారు. ఈమేరకు వ్యూహం మూవీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్‌పై, నటులు అజ్మల్ అమీర్, నటి నటులపైనా సినిమాకు పనిచేసిన 24 క్రాఫ్ట్ సిబ్బంది పైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో గంగాధర్ ఫిర్యాదు చేశారు.

# ఎస్సీ.ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు బస్సుయాత్రల పేరుతో నయవంచన!

## రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని ఎటువైపు దారిమళ్లించారు?
## అంబేద్కర్ పేరుతొలగించి 'జగనన్న విదేశీ విద్య'గా ఎందుకు మార్చారు?
## బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లలో కోత
## సిఎం జగన్‌కు టిడిపి నేతల బహిరంగలేఖ

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ.ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను 53 నెలలుగా సొంతకాళ్లపై నిలబడకుండా చేసి, ఇపుడు బస్సుయాత్రల పేరుతో నయవంచన చేస్తున్నది నిజం కాదా? అని తెదేపా పొలిట్ బ్యూరోసభ్యులు కొల్లురవీంద్ర, వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, గుమ్మడి సంధ్యారాణి, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ సంయుక్తంగా సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారు సొంతకళ్లపై నిలబడేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తే, ప్రస్తుతం వారి కాళ్లు విరిచి కట్టుకట్టి మహానుభావులుగా ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రూ.3లక్షలు సబ్సిడీతో ఇచ్చిన ఇన్నోవా కార్ల పథకాన్ని రద్దుచేసి, వాహనమిత్ర పేరుతో డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి రెండోవైపు డీజిల్, మద్యం రేట్లు పెంచి, పోలీస్టు, ఆర్టీవో జరిమానాలు, గ్రీన్ ట్యాక్స్ పెంచి ఒక్కో డ్రైవర్ నుంచి ఏడాదికి రూ.లక్షల గుంజుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ రకంగా పేదలను నిదుపేదలకుగా చేసి, ఓటు యంత్రాలుగా మార్చి, ఆధారపడే బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. 'ఆదరణ'తో చేతివృత్తుల వారికి పనిముట్లు అందించి, ఆదాయం పెంచే పథకాన్ని రద్దుచేశారని తెలిపారు.. పైగా మటన్‌మార్టులు, చేపలకొట్లు, 217 జీవోతో వ్యక్తుల వారి ఉపాధిని దెబ్బతీస్తున్నారని లేఖలోరాశారు.. పారిశ్రామిక రాయితీలు నిర్వీర్యం చేశారన్నారు. కాగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల తరపున అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా? అంటూ లేఖలో నేతలు నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధుల్నిదారి మళ్లించటం వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్, నిరుద్యోగ భృతి లాంటి 120 సంక్షేమ పథకాలనురద్దుచేయటం, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలవారిని అణగదొక్కటం నిజంకాదా? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు చెందిన 14లక్షల ఎరకాల అసైన్డ్ భూముల్ని కబ్జా చేసేందుకు కుట్రలుచేస్తుండటం వాస్తవం కాదా? అంటూ నిలదీశారు. 1.42 లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయకుండా, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను ఉద్యోగాలకు దూరం చేయటం కుట్ర కాదా? అని ప్రశ్నించారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లు కోత కోసి 16,800 మందికి రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారన్నారు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ను రద్దుచేసి, సుప్రీం కోర్టు వరకు వెళ్లి చీవాట్లు తిన్నారని, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను రద్దుచేశారని పేర్కొన్నారు. చివరికి విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుతొలగించి 'జగనన్న విదేశీ విద్య'గా మార్చి అంబేద్కర్‌ను అవమానించారా?లేదా? అని ప్రశ్నించారు. మద్యాన్ని నిషేధిస్తామని హామీ నిచ్చి, కల్తీ మద్యంతో జేబులు గుల్ల చేశారని, 40లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బతీశారన్నారు. 35వేల మంది ప్రాణాలు తీసి,మహిళల మాంగ్యాలను మంటగలిపారన్నారు. అందులో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలే అధికం అన్నది నిజం కాదా? అంటూ పేర్కొన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచారని, ఇసుక ధరలు పెంచి 40లక్షల మంది భవననిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతీశారన్నారు. ధరలు, పన్నులు మోత మోగిస్తూ, ఒక్కో కుటుంబంపై రూ.2.78 లక్షల భారం మోపారని పేర్కొన్నారు. ధరలు, చార్జీల బాధుడుకు అధికరంగా కుంగిపోతున్నది ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలు కాదా? అంటూ ప్రశ్నించారు.. సలహాదారులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్లను సొంతవారికి కట్టబెట్టి ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలను మోసం చేయటం కాదా? అని పేర్కొన్నారు. పై అన్యాయాలనను ప్రశ్నించినందుకు 74 మంది బిసిలను, 28మంది ఎస్సీలను, ముగ్గురు గిరిజనుల్ని, 8మంది మైనార్టీలను దారుణంగా హతమార్చారని, వేలాది మందిపై దాడులు, అక్రమ కేసులతో జైళ్లలో నిర్బంధించటం వాస్తవం కాదా? అంటూ టిడిపినేతలు సిఎం జగన్‌కురాసిన బహిరంగ లేఖలో నిలదీశారు.





# ట్రిపుల్ ఐటిల అభివృద్ధికి కేంద్రం కృషి

## కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహాన్
## రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందడం లేదు : పురందేశ్వరి
## కర్నూలు ట్రిపుల్‌ఐటి కళాశాలను సందర్శించిన బిజెపి బృందం

**కర్నూలు, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా కర్నూలు ట్రిబుల్‌ఐటీ డిఎం కళాశాలకు సహకారం అందిస్తోందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవి సిన్హా చౌహాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి దేవ్ సిన్హా చౌహాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూలు నగర శివారులో ఉన్న ట్రిపుల్ ఐటీడిఎం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం కళాశాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్లు అందించిందన్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ శాఖ ఆధ్వర్యంలో 5జి యూజ్ కేస్ ప్రయోగశాలను అందించినట్లు వివరించారు. అంతేకాక భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి కావలసిన సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ డిఎం కళాశాల అభివృద్ధికి కేంద్రం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం లేదని ఆమె విమర్శించారు. 300 కోట్లతో కేంద్రం కళాశాల నిర్మాణానికి కృషి చేయగా... కళాశాలకు అవసరమైన అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్ వాల్, నీటి సదుపాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరమన్నారు. కళాశాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ వాటాను ప్రజలకు వివరించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. కళాశాలలో జరిగే రీసెర్చ్ అంశాలలో అభివృద్ధి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యాలయంకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె గుర్తు చేశారు. ఇప్పటికైనా విద్యాలయాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్రప్రభుత్వం అందించి విద్యాలయాల ప్రతిష్ట మరింతగా పెరిగేందుకు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ డిఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఎంపి రఘురామ ఇంప్లీడ్ పిటిషన్‌పై

## వచ్చే వాయిదాల్లో నిర్ణయం: హైకోర్టు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్.అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్లపై నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు రాష్ట్ర హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేసారు.బుధవారం ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.వచ్చే వాయిదాల్లో ఇంప్లీడ్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు వెల్లడించింది.రఘురామ తరపు న్యాయవాదులు ఉమేష్‌చంద్ర,నర్రా శ్రీనివాసరావు వాదనలు విన్పించారు. కేసు కోర్టు విచారణలో ఉండగా ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్.అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్లు పెట్టడం సివిల్ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకమని, కేసులో నేరం నిరూపణ కాలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు.161,164 వాంగ్మూలను బాధ్యతా యుతమైన పదవుల్లో ఉన్నవారు ఎలా బహిర్గత పరుస్తారని న్యాయవాది ప్రశ్నించారు. వాదనలు విన్న ధర్మాసనం ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్. అసిస్టెంట్ అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పిన వివరాలను ఆంగ్లంలోకి అనువాదం చేసి న్యాయస్థానానికి అందజేయాలని పిటిషనర్‌కు సూచించింది.

## పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ సస్పెన్షన్

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం ఎస్కె యూనివర్సిటీ సమీపంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లైబ్రేరియన్ భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సెంట్రల్ స్కూల్‌లో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుపై పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టార్లు, అసభ్యంగా ప్రవర్తించిన తీరు నిజమే.. నిర్ధారించిన తర్వాత భాను ప్రకాష్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

# పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తా! ఏం చేస్తావో చేసుకో! :ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** తాను అనుకున్న పని సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని కేశవరం కుర్రవాని మెట్టలో కొండను తొలగించి అక్కడ పేదలకు ఇళ్ళు కట్టించి ఇస్తానని ఎవరు ఏం పీక్కుంటారో పీక్కోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కపిలేశ్వరపురం వైసిపి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల ముందు హడావిడి కుర్రవాని మెట్టలో 380 మందికి ఎమ్మెల్యే పట్టాలు ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం ఆ పేదలకు మొండి చేయి చూపారని పేర్కొన్నారు. లబ్ధిదారులు తన వద్దకు వచ్చి ఈ పట్టాలు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావడం లేదని, మూర్చబిళ్ళ మాదిరి ఉందని వాపోయారన్నారు. దీంతో తాను ముఖ్యమంత్రి , ఇతర అధికారులతో మాట్లాడి ఆ కొండను తొలగించి మట్టి జగనన్న కాలనీలకు తరలిస్తూ ఉంటే వేగుళ్ళ ద్వయం అడ్డుపడుతున్నారని విమర్శించారు. తాను ప్రజలు నుండి ఎన్నికైన ప్రతినిధి కాదని ముఖ్యమంత్రి ఏరికోరి తనని ఎమ్మెల్సీ చేశారన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రజల ఓట్లతో ప్రతినిధి అయి వారికి ఎలాంటి ప్రయోజనం చేయకపోవడమే కాక పేదలకు అడ్డు పడుతున్నారని విమర్శించారు. తాను ప్రజా పక్షాన నిలిచి వారి సమస్యలను పరిష్కారం చేస్తున్నానని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన కుర్రవాని మెట్ట కొండ తొలగించి జనవరి నాటికి అక్కడ పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ళు నిర్మించి ఇస్తానని ప్రకటించారు. దీంట్లో సత్తా ఉంటే ఎవరైనా ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. కుర్రవాని గట్టులోని మట్టి నియోజకవర్గ పరిధిలో చెల్లూరు, వెదురుపాక, ఎన్నో గ్రామాల్లో జగనన్న లేఅవుట్‌ల్లో మెరక పోస్తున్నారని వివరించారు. వేర్వేరు పార్టీల్లో ఉంటూ వారికి వారే కొట్టుకుంటున్నట్లు ముసుగులు వేసిన వేగుళ్ళ ద్వయం తాను వచ్చిన తర్వాత ఆ ముసుగులు తొలగించి అందరూ ఓ గొడుగు కిందకు వచ్చి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని ఆరోపించారు. తమ అడ్డాలోకి తోట త్రిమూర్తులును రానివ్వకుండా భయంతో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తనకున్న ప్రజా బలం ముందు వారి కుట్రలు పనిచేయవని పేర్కొన్నారు. పోలీసులు లేనిదే వేగుళ్ళ జోగేశ్వరరావు కేశవరంలో అడుగుపెట్టే పరిస్తితి లేదని అంతగా ఆయనపై వ్యతిరేకత ఉందన్నారు. ఇప్పుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కేశవరంలో దాదాపు 500 మంది కోడిగుడ్లు, టమాటాలు, చీపుర్లుతో సిద్ధంగా ఉన్నారని అక్కడికి వెళితే తమ పరిస్థితి ఏమిటో తెలిసే పోలీసులు వెళ్ళనీయడం లేదని తాను ఒంటరిగా వస్తానని, వైరివర్గం కలిసి ప్రజా ఎన్నికల క్షేత్రంలో రావాలని సవాల్ విసిరారు. తన గెలుపు కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

# రూ.550 కోట్లతో నిర్మించనున్న ఆయిల్‌పామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి గోవర్ధన్‌రెడ్డి



- ఆయిల్ ఫామ్‌లో కోకో అంతర్ పంటగా రైతులు పండించవచ్చు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** రైతుకు గిట్టుబాటు ధరను అందిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వ చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామంలో 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో 550 కోట్ల వ్యయంతో పర్యావరణహిత ఆయిల్ ఫామ్ పరిశ్రమకు మంత్రి గోవర్ధనరెడ్డి, ఎం.కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అనేక పథకాలు అందించారని అధికారంలోకి రాగానే తెలంగాణా రైతులతో పాటు ఆంధ్ర రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ఎన్నికల దృష్టిలో ఉంచుకుని వినియోగదారులపై నూనె ధరలు భారం పడకుండా ఉండేందుకు ఇతర దేశాల నుండి దిగుమంతి సుంకం తీసి వేయడం జరిగిందన్నారు. తద్వారా 50శాతం ఆయిల్ మన దేశానికి దిగుమతి అవుతుందని అందుచేత రైతులకు ప్రస్తుతం గిట్టుబాటు ధర ఉండటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి దేశంలో రైతులు పండించే ఉత్పత్తులు వినియోగించుకుని మిగిలిన వాటిపై 15శాతం సుంకం విధించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. అయ్యావరంలో నెలకొల్పే పరిశ్రమల ద్వారా 1500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన కల్పించబడిందని పేర్కొన్నారు. ఆయిల్ ఫాం నెలకొల్పేందుకు చాలా కంపెనీలు వస్తున్నాయన్నారు. ఆయిల్ ఫామ్‌లో కోకో అంతర్ పంటగా రైతులు వేసుకోవచ్చునని తద్వారా రాబడి పెరుగుతుందన్నారు. ఇక్కడ కంపెనీలు నిర్మించాలంటే లక్ష టన్నుల సామర్థ్యం కలిగి ఉంటే తప్ప మనుగడ సాధించలేమంటున్నారన్నారు. తూర్పుగోదావరితో కలిపి మొత్తం రాష్ట్రంలో లక్ష టన్నుల సామర్థ్యం ఉందన్నారు. రైతులకు ఇబ్బందులు కల్గించకూడదనే నేపథ్యంలో పరిశ్రమలు విస్తరించే దిశగా ఇంపోర్టు చార్జీలను నియంత్రించామన్నారు. పరిశ్రమల స్థాపనకు మండలాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని వారి అనుభవం, పరిశ్రమల విస్తరణ, సామర్థ్యం, సేవలను దృష్టిలో పెట్టుకుని వారందరికీ ఆయిల్ ఫాంకు సంబంధించిన మండలాలను అలాట్ చేశామన్నారు.ఆయిల్ ఫాం పరిశ్రమలు అభివృద్ధి కోరకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు ఇస్తూ ఆయిల్ ఫాం విస్తరిస్తూ గిట్టుబాటు ధరను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి గోవర్ధనరెడ్డి అన్నారు. త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ చైర్మన్ సంజయ్ గోయింకా మాట్లాడుతూ నల్లజర్ల మండలం అయ్యవరంలో 550 కోట్లతో పర్యావరణహిత ఆయిల్‌ఫాం పరిశ్రమను నెలకొల్పుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ చైర్మన్ సంజయ్ గోయింకా , ఏలూరు ఎంపి, కోటగిరి శ్రీధర్, గోపాలపురం ఎమ్మెల్యే తలార వెంకట్రావు, దెందులూరు ఎమ్మెల్యే కె.అబ్బాయి చౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్, చావల బాబురావు, అయ్యవరం సర్పంచ్, గుడిసె వీరస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధాలను వెంటనే జప్తు చేయాలి

### కొత్వాల్ సందీప్ శాండిల్య ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు వాటిని వెంటనే సమీప పోలీసు స్టేషన్లలో జప్తు చేయాలని సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా కోరారు. ఈ మేరకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ ఆయుధాలు కలిగిన వారు వాటిని తమ వద్దవుంచుకోరాదని, వెంటనే జప్తు చేయాలని, ఇదే సమయంలో తమ చిరునామాలను మార్చుకున్నవారు కూడా ఆయుధాల వివరాలను సమీప పోలీసు స్టేషన్లలో వివరించి ఎన్నికలు ముగిసేవరకు వాటిని పోలీసు స్టేషన్లలో అప్పగించాలని ఆయన కోరారు. ఆయుధాలు అప్పగించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## జాతీయ స్థాయి వైద్యుల క్రీడా ఉత్సవాలకు సిఎం జగన్‌కు ఆహ్వానం



**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఈ నెల22 నుంచి 26 వరకు జాతీయ స్థాయిలో వైద్యుల క్రీడా ఉత్సవాలు జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఏపీ మెడికల్ కౌన్సిల్ సీఎం జగన్‌ను ఆహ్వానించింది.సీఎం జగన్ కార్యాలయానికి బుధవారం వెళ్ళిన కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాంబశివారెడ్డి,ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జీ.రవికృష్ణ,డాక్టర్ జి.సమరం,డాక్టర్ ఎం. రవీంద్రనాథ్‌రెడ్డి ,క్రీడాపోటీల నిర్వహక కార్యదర్శి డాక్టర్ సీఎం జగన్‌ను కలుసుకుని ఆహ్వానం అందించిన వారిలో ఉన్నారు.వీలును బట్టి ఉత్సవాలకు హాజరవుతానని సీఎం జగన్ వారితో వ్యాఖ్యానించారు. అనంతరం వైద్యసంఘాల నాయకులు సీఎం జగన్‌కు దుశ్శాలువాను కప్పిసత్కరించారు. కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేసారు.

## గొడవలతో కన్న కుమార్తెనే కడతేర్చారు

**అనంతపురం క్రైం నవంబరు 8, ప్రభాతవార్త** కుమార్తె పెళ్లి విషయంలో గొడవపడిన కుటుంబ సభ్యులు కన్న కూతురినే కడతేర్చిన సంఘటన గార్లదిన్నె మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన ఎర్రితాత, అంజినమ్మలు భార్యాభర్తలు. వీరికి కుమార్తె కోమలి (17) ఉంది. ఈ మధ్యకాలంలో సంబంధాలు చూస్తున్నారు. పెళ్లి చేసుకోవాలని ఆమెకు చెప్పగా, నాకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని చెబుతూ వస్తోంది. తాను ఒక యువకుడిని ప్రేమించానని, అతన్నే పెళ్లి చేసుకుంటానని చెప్పింది. ఈ విషయమై కొన్ని రోజులుగా ఇంట్లో తరుచూ గొడవపడుతున్నారు. మూడు రోజుల కింద ఆ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మంగళవారం తల్లి అంజినమ్మ, కుటుంబ సభ్యులు చున్నీతో మెడకు బిగించి కోమలిని హత్య చేశారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులే పోలీసు స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇచ్చి లొంగిపోయారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ శివారెడ్డి, సిఐ అస్రాల్‌బాషా, ఇన్‌ఛార్జి ఎస్ఐ రాజశేఖరరెడ్డిలు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్సీ పభుత్వం : మంత్రికాకాణి

**నెల్లూరు సిటీ నవంబర్ 8 ప్రభాతవార్త** సుధీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తు ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయింత్ర సాయింత్రం నెల్లూరు రూరల్ మండలం వావిలేటిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తోటపల్లిగూడూరు మండలం వరిగొండకు సంబందించి నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు రూ 56.75 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్లను 10 లక్షలతో ఏర్పాటు చేసిన 11 కెవి పీడర్ బ్రేకరన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వీచ్ ఆన్ చేసిప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ,తిరుపతి ఎంపి గరుమూర్తి పాల్గోన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు వరిగొండగ్రామానికి సంబందించి ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు నెల్లూరు రూరల్, తోటపల్లి గూడూరు మండలలాకు సంబందించి ఉమ్మడి సబ్‌స్టేషన్ అయిన వాయిలేట్‌పాడు వద్ద నూతన ట్రాన్స్‌పార్మర్లు,11 కెవి పీడర్ బ్రేకప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వరిగొండ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చామని అన్నారు.ఈకార్యక్రమంలో నెల్లూరు మున్సిఫల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రూప్‌కుమార్, తహసిల్దారు లావణ్య, స్దానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గోన్నారు.

## ప్రేమ జంటలను టార్గెట్ చేస్తూ

# వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ పోలీసు అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త:** నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ పరిసర ప్రాంతాలలో ప్రేమ జంటలను టార్గెట్ చేసుకుని వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ పోలీసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి లక్షా 38వేల రూపాయల నగదుతో పాటు పల్సర్ వాహనం, టార్చ్‌లైట్, సెల్‌ఫోన్లు జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికాపంత్ బుధవారం మీడియాకు వెల్లడించారు. జనగాంజిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మరాఠి సృజన్‌కుమార్ అలియాస్ సూర్య (45)ఓ నకిలీ పోలీస్. ఇతని భార్య గతంలో ఎపిలో ఎస్ఐగా పనిచేస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఇతని వేధింపులు తాళలేకే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులవిచారణలో తేలింది. కొన్నేళ్లుగా ఇతను హైదరాబాద్‌తోపాటు మరికొన్ని చోట్ల నకిలీ పోలీసు అవతారం ఎత్తాడు. సంజీవయ్య పార్క్‌తో పాటు నెక్లెస్ రోడ్ పరిసరాలలో సాయంత్రం వేళ ఎవరూలేని ప్రాంతంలో వుండే ప్రేమ జంటలను టార్గెట్ చేయసాగాడు, ఇలా ఒంటరిగా వుండేవాళ్ల దగ్గరకు వెళ్లి హఠాత్తుగా వారి ముఖాలపై టార్చ్‌లైట్ వేస్తూ నేను పోలీసు అధికారిని, మీబాగోతం తెలిసి పోయింది, పదండి పోలీసు స్టేషన్‌కు, మీపై ఎఫ్ఐఆర్ దాఖలు చేసి, జైల్లో పడేస్తాను, జైలు శిక్ష పడేలా చేస్తాను, అంటూ వారిని బెదర గొడతాడు. అనంతరం వారి నుంచి అందినంతా దండుకుంటాటు. ఇలా ఇటీవల నెక్లెస్ రోడ్‌లో ఓ జంటను బెదిరించి ఐదు లక్షల రూపాయలు, బతుకమ్మ ఘాట్ వద్ద మరో జంటను బెదిరించి 20వేల రూపాయలు వసూలు చేశాడు. ప్రేమ జంటలను బెదిరించే సమయంలో ఇతగాడు తన భార్య కూడా ఎస్ఐ అని గతంలో తన సతీమణి పోలీసుయూనీఫాంతో వున్న ఫోటోలను చూపేవాడు. ఇదే సమయంలో తుపాకితో తాను వున్న మరో ఫోటోను చూపేవాడు. దీంతో పాటు నంబర్ లేని పల్సర్ వాహనంపై పోలీస్ అని రాసివున్న వాహనాన్ని చూపేవాడు. నెక్లెస్ రోడ్‌పై ఇతగాడి బెదిరింపులకు భయపడి డబ్బులు పోగొట్టుకున్న ప్రేమజంటలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దీనిపై రెండు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో ఇతని కోసం గాలించగా మంగళవారం రాత్రి సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడిని విచారించగా ఇతగాడి పేరు మరాఠి సృజన్ కుమార్‌గా తేలింది. ఇతగాడికి చరణ్, శెట్టి అనే పేర్లు కూడా వున్నట్లు తేలింది. ఇతను ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా తేలింది. ఇతనిపై ఇప్పటి వరకు ఇలాంటి కేసులు 18 వున్నట్లు తేలింది. తాజాగా ఆసిఫ్‌నగర్ పరిధిలో నమోదైన రెండు కేసుల్లో ఇతనిపై ఎన్‌బిడబ్ల్యు వారంట్లు వున్నట్లు తేలింది. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం సచివాలయం పోలీసు స్టేషన్‌కు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్

# కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు..బ్లండర్

### బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు వండర్ కాదు, ఇంజినీరింగ్ బ్లండర్ అని బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగటంపై ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. 2014లో రూ.30వేలకోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో రూ.1.20లక్షల కోట్లకు పెంచారన్నారు. అక్టోబరు 21న కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక బ్యారేజీ ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రాత్రికి రాత్రే 10 టిఎంసిల నీటిని వదిలేశారన్నారు. రైతుల కోసం పంటలకు ఇవ్వాల్సిన 10టిఎంసిల నీటిని వృధాగా వదిలివేశారన్నారు. ప్రజల పన్నులతో కట్టిన ప్రాజెక్టును నిధుల పేరుతో దోచుకున్నారన్నారు. ప్రతి ఎకరాకు ఆదాయం రూ.40వేలు ఉంటే నిర్వహణ రూ.80వేల రూపాయలు అవుతుందన్నారు. రైతులకు నీళ్లు ఇస్తున్నామని చెప్పి లక్ష కోట్ల నిధులను కాజేశారన్నారు. రైత్సుల పేరు చెప్పి ఒక కుటుంబానికి నిధులు సమకూర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారన్నారు. ఇప్పుడు అవే డబ్బులతో దేశ వ్యాప్తంగా కొన్ని పార్టీలకు ఎన్నికల ఖర్చులకు డబ్బులిస్తామం టున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులలోని తప్పిదాలపై సంబంధిత ఇంజనీరింగ్‌పై చర్యలు చర్యలు ఎందుకు తీసుకోలేదు? బిఆర్ఎస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రాజెక్టును తానే డిజైన్ చేశానని చెప్పుకున్న కెసిఆర్, అనేక తప్పిదాలకు కారణమయ్యారు. లక్ష కోట్ల రూపాయలు ఎవరి జేబులోకి పోయాయనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.5లక్షల కోట్ల రూపాయల రుణాలు చేసిందన్నారు. మొదటి మేడిగడ్డ, తరువాత అన్నారం దగ్గర సరస్వతి బ్యారేజీ ఇలా ప్రాజెక్టు మొత్తం వైఫల్యంతో నిర్మించారన్నారు. ఇప్పుడు పంటలకు ఒక్క చుక్క నీరందించే పరిస్థితి లేదన్నారు.

## టికెట్ రాలేదని పురుగుల మందు తాగిన కాంగ్రెస్ ఇంచార్జీ బాలరాజు

**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో టికెట్ రాలేదన్న బాధతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాసుల బాలరాజు బుధవాం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నంచేశారు. పరిస్థితి విషమించడంతో బాలరాజును నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.బాన్సువాడ కాంగ్రెస్ టికెట్ బిజెపి నుంచి ఇటీవల పార్టీలో చేరిన ఏనుగు రవీందర్ రెడ్డికి అదిష్ఠానం టికెట్టు ఇచ్చింది.ఇది తట్టుకోలేకపోయిన బాలరాజు పురుగుల మందు తాగారు. బాలరాజును బిఆర్ఎస్, బిజెపి నేతలు పరామర్శించారు. నిజానికి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు రవీందర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎల్లారెడ్డి నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆయన ఆ తరువాత ఈటెలతో బిజెపిలో చేరినారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, నవంబర్8,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై ఒంటికాలుపై లేస్తూ నిప్పులు చెరిగే ఇమ్లీ నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్‌పార్టీలో బుధవారం చేరినారు. ఏఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. టి.కాంగ్రెస్ ఎక్స్ వేదిక తెలిపింది. ఇప్పటికే పలువురు ప్రముఖ నేతలను కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన ప్రోత్సహించారు.

## గ్రావెల్ అక్రమ తవ్వకాలపై మా పోరాటం ఆపేదిలేదు : మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతి అక్రమాలను అడ్డుకుని దాన్ని వెలుగులోకి తేవడం ప్రతిపక్ష పార్టీల బాధ్యత అని మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (కుర్మాపురం అబ్బు) ఉద్ఘాటించారు. మండపేట నియోజకవర్గంలో వైసిపి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు జగనన్న కాలనీలకు మెరక అనే పేరుతో కలెక్టర్ నుంచి అనుమతులు పొందారన్నారు. కలెక్టర్ ఆదేశాలను అడ్డం పెట్టుకుని వందలాది లారీలను వ్యక్తిగత స్వలాభం కోసం తరలించుకుపోయారన్నారు. ఒక్క లారీని కూడా జగనన్న కాలనీలకు మెరక వేయడానికి వినియోగించలేదన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును, జనసేన నాయకులు వేగుళ్ళ లీలాకృష్ణను పోలీసులు హౌస్ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లో నిర్బంధించారన్నారు. మళ్లీ రాత్రికి రాత్రే వారిని ఇంటికి బలవంతంగా తరలించడం జరిగిందన్నారు. గత రెండు రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు చాలా విచిత్రంగా ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ అనేది దొంగల బారిన ప్రజలు పడకుండా దొంగలను శిక్షించటానికి ఉందన్నారు. అంతేగాని దొంగలను రక్షించటానికి వారి చుట్టూ వలయంగా ఏర్పడి యదేచ్ఛగా దోపిడీ చేసుకోమని కొమ్ము కాయడానికి కాదన్నారు.

ఈ విషయంలో పోలీసు వ్యవస్థ సిగ్గుపడాలన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వేగుళ్ళ చేపట్టిన పోరాటం ఇంతటితో ఆగేది లేదన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీలు రెండు సంఘటితంగా కలిసి అవినీతికి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటం కేవలం ఆరంభం మాత్రమే అంతం కాదన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ గృహ నిర్బంధం - అక్రమం కాకపోతే భయమెందుకు - వల్లూరులోనూ ఉద్రిక్తత - జనసేన లీలాకృష్ణ గృహ నిర్బంధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త :** కుర్రవాని మెట్ట వివాదం ముదురుతోంది. అక్రమ గ్రావెల్ తవ్వకాలు అడ్డుకునేందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండవ రోజు బుధవారం మండపేట రూరల్ స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఇటు కేశవరం అటు వల్లూరులో ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చిన పోలీసులు అక్కడికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈనే పథ్యంలో కపిలేశ్వరపురం రోడ్‌లోని వేగుళ్ళ జోగేశ్వరరావు గృహంలో ఆయనను పోలీసులు గృహ నిర్బంధించారు. ఎక్కడికి వెళ్లే వీలు లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేశవరం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేస్తున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతోనే తనను కదలనివ్వడం లేదని విమర్శించారు. కేశవరంలో నిజంగా ఎటువంటి అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరగకపోతే అక్కడికి వెళ్తానన్న ప్రతిపక్ష నాయకులను ఎందుకు హౌస్ అరెస్టులు చేయిస్తున్నారో ప్రజలు అందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వల్లూరులో ఉద్రిక్తత.. పోలీసులు తనను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా తాను కుర్రవాని మెట్టకు వెళ్తానని మండపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జివేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. వల్లూరులోని లీలా స్వగృహం వద్ద బుధవారం ఉదయం నుండి ఉద్రిక్తత నెలకొంది. అటు పోలీసులు మోహరిస్తుండగా ఇటు జన సైనికులు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా లీలాను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ క్రమంలో వారి నుండి తప్పించుకోవడానికి లీలా వ్యూహం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు.

ప్రజా గొంతు వినిపిస్తుంటే అణిచివేస్తారా అంటూ మండిపడ్డారు. జగనన్న కాలనీల పేరిట కోర్టు ఆదేశాలకు తుంగలో తొక్కారని పేర్కొన్నారు. కేశవరం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దోచుకుంటున్న అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవడం నేరమా నిలదీశారు.

# కాంగ్రెస్ ప్రభంజనం మొదలైంది

## డిసెంబర్ 3 కోసం ప్రజల ఎదురు చూపు: సిని నిర్మాత బండ్లగణేష్

**హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త:** ప్రజలు డిసైడ్ అవడంతో కాంగ్రెస్ ప్రభంజనం తెలంగాణలో మొదలైంది అని సిని నిర్మాత బండ్లగణేష్ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో జరిగే కురుక్షేత్ర మహాసంగ్రామంలో కాంగ్రెస్ అద్భుతాలు సృష్టిస్తుందని గణేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 కోసం అందరు వెయిటింగ్ చేస్తున్నారు.సోనియాగాంధీ ఆశీస్సులతో రేవంత్ దూసుకుపోతున్నారని బండ్లగణేష్ అన్నారు. డిసెంబర్ 9న ఎల్‌బి స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది సంబంధంలేదు. నేను పుట్టిన నాటి నుంచి కాంగ్రెస్ కార్యకర్తనే.

ఇంతవరకు కాంగ్రెస్ పార్టీకి తప్ప దేనికి ఓటు వేయలేదు.రాహుల్ ఏనాడు హద్దుమీరి మాట్లాడలేదు. దేశం కోసం రాజీవ్ గాంధీ బాడీ ముక్కలైంది రాజీవ్ బాడీ ముక్కలు ఏరుకొని స్మశానానికి రాహుల్ వెళ్ళా రని గుర్తుచేశారు. సోనియాగాంధీ కల కోసం కాంగ్రెస్ గెలిపించాలి. తెగించి సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీ, దేశం కోసం రాహుల్‌గాంధీ ,ప్రియాంక సేవ చేస్తు న్నారు. రాహుల్ ఎప్పుడు హద్దుమీరి మాట్లాడరు ఏకవచనంతో సంబోధించరు రాహుల్‌పై కూడా బిఆర్ఎస్ మంత్రులు హద్దుమీరి మాట్లాడుతారు. కాంగ్రెస్ తెలంగాణ ఏలాలన్నారు.సోషల్ మీడియాని నాయకులు మేనేజ్ చేయవచ్చుకానీ ప్రజాభిప్రాయం మేనేజ్ చేయలేరు.

మిత్రుడు వీరపల్లి శంకర్ నామినేషన్ కోసం వెళ్ళితే గంట సేపు పట్టింది వూరు దాటడానికి . రేవంత్ నాయకత్వం లో హామీలు అన్ని అమలు చేస్తారు.

## రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రిఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

# సామాజిక న్యాయం కోసం బిసి సిఎం కావాలని కోరుతున్నాం

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం బిసి సిఎం కావాలని కోరుతున్నామని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం బిజెపి మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొల్లాపూర్ నుంచి బిసి నాయకుడు, సంఘ సేవకుడు సింగోట రామన్న బిజెపి చేరారు. ఈసందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోడి బిసి బహిరంగ చూశామని, ప్రజల్లో అద్భుతమైన చర్చ జరుగుతుందన్నారు. బిజెపి గెలిస్తే బిసి ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు కోరుతున్నారన్నారు. గతంలో మోడి ప్రధాని అభ్యర్థిగా వస్తే తెలంగాణ ప్రజలు నిండైన మనస్సుతో ఆశీర్వదించడంతో ప్రధాని అయ్యారన్నారు. పది సంవత్సరాల తరువాత తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తూ ఓటేస్తూ బిసి సిఎం అవుతున్నారన్నారు. బిసిలు అందరూ ఒక్కటయ్యారని, వార్ వన్‌సైడ్ అయిందన్నారు. సామాజిక న్యాయం ఎన్‌టిఆర్ తరువాత బిజెపి మాత్రమే చేస్తుందన్నారు. టిఆర్ఎస్ ఒక కుటుంబం కోసం పనిచేసే పార్టీ అన్నారు. కాంగ్రెస్ దేశంలో ఒక కుటుంబం కోసం పనిచేసే పార్టీ అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. రాహుల్ బిసి సమాజాన్ని హేళన చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా గెలవలేని పార్టీ కాంగ్రెస్ చరిత్ర అన్నారు. బిసిలనే కాదు అన్ని వర్గాలకు కెసిఆర్ వచ్చించారన్నారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ ఇస్తే కూడా కెసిఆర్ తట్టుకోలేదన్నారు. కాంగ్రెస్, కెసిఆర్‌ను ఎవరిని నమ్మినా పెనం మీద నుంచి పోయిలో పడట్లు అవుతుందన్నారు. తెలంగాణ ప్రజలు అప్రమతంగా ఉండి ఓటు వేయాలన్నారు. అమ్మలాంటి తెలంగాణాను కెసిఆర్ అమ్మకానికి పెడుతున్నారన్నారు.

అమ్మలాంటి దేశంను కాం గ్రెస్ అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, మజ్లీస్ ఆర్డర్ మీద పనిచేసే పార్టీలు అన్నారు. బిసి సిఎం అయ్యే చారిత్రాత్మక నిర్ణయం తెలంగాణ ప్రజలు ఓటేయాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## సీఎం జగన్‌కు స్వయంగా కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించినందుకు గాను వారు బుధవారం ఏపీ సీఎం జగన్‌ను స్వయంగా ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.సుదీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఇళ్ళ స్థలాల సమస్యను ఎన్నికల వాగ్దానంలో భాగంగా పరిష్కరిస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఆయనను ఉచితరీతిన సన్మానించారు. ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,ఏపీ ప్రభుత్వ(జాతీయమీడియా) సలహాదారులు దేవులపల్లి అమర్,ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, స్వర్ణాంధ్ర సంపాదకులు కెబిజి తిలక్,రాష్ట్ర ఛాయాగ్రాహక పాత్రికేయ సంఘం అధ్యక్షుడు చలసాని విజయభాస్కర్,పాత్రికేయులు దారా గోపి,అప్పాజీ రెడ్డెం,ఎండీ ఇలియాస్,రెహానా ఎస్.హాసీనా తదితరులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# వెదురుతో వెలుగులు..



'ఇంటికి దీపం ఇల్లాలన్న' నానుడి మీరాదేవికి సరిగ్గా నప్పుతుంది. తన కుటుంబ పరిస్థితుల్ని చక్కదిద్దుకోవడానికి చేతివృత్తినే చేయూతగా మలుచుకుని భర్తకు భరోసా అందించింది. తాను ఆర్థిక సాధికారత సాధించడమే కాదు.. మరెంతో మందికి అండగానూ నిలబడింది. ఆమె కథ మనమూ తెలుసుకోవాల్సిందే...

మీరాది ఝార్ఖండ్‌లో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండే కేలో గ్రామం. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ గిరిజన ప్రాంతం రాజధానికి కేవలం 71 కి.మీ దూరంలో ఉంది. ఏళ్లుగా పేదరికంలో మగ్గిన ఇక్కడి మహిళలు మీరా కృషితో తమ జీవితాల్లో వెలుగులు నింపుకొంటున్నారు. అడవిలో దొరికే వెదురునే ముడిసరకుగా చేసుకుని తమ చేతి పనితనంతో అందమైన కళాకృతులెన్నో తయారు చేస్తున్నారు. వాటిని అమ్మగా వచ్చే ఆదాయంతో తమ కుటుంబాలను చక్కదిద్దుకుంటున్నారు. ఈ ఘనత వెనక మీరా కష్టం ఎంతో !

**అది చూశాకే..** మీరా భర్త బిర్సా మాంజీ తాపీ మేస్త్రి. ఆయనకొచ్చే అరకొర డబ్బులతోనే ఇద్దరు పిల్లలను, ఇంటినీ పోషించేవారా దంపతులు. ఓ సారి అనారోగ్యంతో కొన్నాళ్ల మాంజీ పనికి వెళ్లలేని పరిస్థితి ఎదురైంది. ఇంకోసారి స్థానిక సమస్యలతో చేసేందుకు దొరికేవి కావు.. ఇలాంటి సందర్భాల్లో ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. దాంతో తన వంతుగా ఏదైనా చేసి భర్తకు చేదోడువాదోడుగా ఉండాలనుకుంది మీరా. కానీ, తానేమోపెద్దగా చదువుకోలేదు. దాంతో మొదట్లో తమ గ్రామంలోని ఇతర స్త్రీల్లానే అడవి నుంచి లక్క చిరోంజి, ఇప్పపువ్వుతో పాటు వెదురు సేకరించి తెచ్చి అమ్మేది. కానీ ఎంత కష్టపడినా పెద్దగా ఆదాయం వచ్చేది కాదు. దాంతో మరేదైనా ఆలోచన చేయాలనుకుంది. అప్పుడే రాంచీలో ఉన్న 'మహిళా వికాస్ సంస్థ'లో వెదురు ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నారని తెలిసి వెళ్లి నేర్చుకుంది. ఆ నైపుణ్యంతో బుట్టలే కాదు.. అందమైన బొమ్మలు, పెన్సిల్/పెన్ స్టాండ్స్, దీపాలు, అలంకరణ వస్తువులు వంటివాటిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తయారు చేసి అమ్మడం ప్రారంభించింది. మీరాలోని ప్రతిభను గుర్తించిన 'ఝార్ఖండ్ స్టేట్ లైవ్లీ హుడ్ ప్రమోషన్ సొసైటీ' ఈ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది. దీంత వీటికి మంచి డిమాండ్ లభించింది. ఇలా మంచి ఆదాయం అందుకోవడం, ఆమె జీవితం మెరుగుపడటం చూసిన మరికొందరు మహిళలు తన సాయం కోరారు. దాంతో ఊళ్లోని ఆసక్తి ఉన్న ఆడవాళ్లందరినీ గ్రూపులుగా చేసి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలనూ చూపించడం ప్రారంభించింది. రాంచీతో పాటు దేశవ్యాప్తంగా హస్తకళా ఉత్పత్తుల తయారీ కేంద్రాలు, వివిధ ప్రదర్శనశాలల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అమ్మడం ప్రారంభించింది. మాస్టర్ ట్రైనర్‌గా మారి వివిధ ప్రాంతాల్లోని ఔత్సాహికులకూ శిక్షణ ఇస్తోంది. ఆడవాళ్లు చేయలేనిదంటై ఏమీ లేదు. వారికి స్వేచ్ఛ కావలంటే ఆర్థిక సాధికారత సాధించాలి అంటోంది మీరా. ❑

# నీటిలో వెలిగే దీపాలివి !

దీపం అనగానే నూనెతో వెలిగించడమే మనకి తెలుసు. కానీ, వీటిని మాత్రం నీళ్లల్లో వేస్తే వెలుగుతాయి. ఈ ఫ్లోటింగ్ ఎల్ఈడి లైట్స్ బ్యాటరీ సాయంతో పనిచేస్తాయి. గుమ్మం ముందు పళ్లెంలోనో, పూజ గది ఎదురుగానో నీళ్లల్లో అలంకరిస్తే చాలు. పండగ శోభంతా మీదే !



# బాధ పడనీయను



సాయిబాబా 15-10-1918 దేహాన్ని విడిచారు. సాయిబాబాకు ఎందరో భక్తులు, సందర్శ కులు, సాయి తన భక్తులతో అరమరికలు లేకుండ మాట్లాడువాడు. అట్లే తన బిడ్డలను కాపాడువాడు. ఈ రక్షణ స్వభావము సాయిబాబా జీవితచరిత్రలో అనేక సందర్భములలో కానవస్తుంది. సాయిబాబాయే స్వయంగా 'నేను నా భక్తుల నాపదలకు పాల్పడనీయను. భక్తులను గూర్చి యోచించుచుం దును. నా వాడు కూలచున్నసమ యమున నా చేతులను ఒక్కమారుగా చాచి ఆదుకొందును. నా భక్తుడగువాని నేతరుణమందయినను పడనీయను అని పలికేవారు. సాయి బాబా మహాసమాధి చెందాడు. అయినా కార్యాన్ని చేయుచున్నాడు. సాయివలెనె అట్టి కార్యక్రమమును చేపట్టినది శంకరమహారాజ్. ఆయన వైశాఖమాసం శుక్లపక్షం అష్టమినాడు తన దేహాన్ని విసర్జించారు. ఆదినాం నేడే మే.20.5.2021. అషర్‌బాయ్, ఆయన భార్య [illegible] అషర్‌బాయ్ వృద్ధాప్యం వలన మరణించాడు. ఆయన భార్యకు కూడా వృద్ధాప్యం వచ్చింది. అయినా తన పను లను తాను చేసుకొనగలిగేది. ఒకసారి ఆమె స్నానాల గదిలోనికి వెళ్లింది. ఆ గదిలో నున్నసబ్బు మీద ఆమె కాలును చూడకూడవేసింది. ఈ సంగతి ఆమెకు తెలియదు. ఆమె కాలిజారిపడిపోతున్నట్టు అన్పించింది. వెంటనే 'శంకర్' అని కేక వేసింది. ఆమెకు కేక వేయటం మాత్రమే తెలుసు. తరువాత ఏమి జరిగినదో తెలియదు. ఆమెను ఎవరో వచ్చి కింద పడకుండా పట్టుకున్నారు. ఎవరు? ఇంకెవరు? శంకర్‌మహా రాజ్ అంటుందామె.

ఆధ్యాత్మికం - యం.పి.సాయినాథ్

# పిల్లల్ని బందీలుగా మార్చకండి !

వ్యధ



మా ఇద్దరు పిల్లలు అనుకున్న స్థాయిలో మార్కులు లెచ్చుకోలేక పోతున్నారు. చాల పెద్ద పేరున్న స్కూలులో చదివిస్తున్నాము. వారి కోసం చాల ఖర్చు చేస్తున్నాము. అయినా ఆశించిన విధంగా వారు ప్రతిభ చాటు కోలేకపోతున్నారు. పైగా వారిలో శారీరక సామర్థ్యం కూడ తక్కువగానే ఉన్నట్టు అనిపిస్తున్నది. చురుగ్గా ఉండాల్సిన వయస్సులో చాల డల్‌గా ఉన్నారు. మా బాబుకు 11 ఏళ్ళు, ఆరవతరగతి చదువుతున్నాడు. పాపకు తొమ్మిది సంవత్సరాలు నాలుగవ తరగతిలో ఉంది. ఆ వయస్సు పిల్లలు చలాకీగా ఉంటారు. అయితే మావారు, పిల్లలు సాయంత్రం ఇంటికి వచ్చేటప్పటికి వాడిపోయిన తోటకూరకాడలా ఉంటారు. మావారు పెద్ద ప్రభుత్వ ఉద్యోగి కావడంవల్ల పిల్లలకు సకల సౌకర్యాలు సమకూర్చాము. ఎండ తగిలితే కమిలి పోతారన్నంత అపురూపంగా పెంచుతున్నాము. వారిద్దరూ రోజంతా ఎసి గదిలోనే ఉంటారు. స్కూలుకు వెళ్లే రావాడానికి ఎసి కారు వాడుతాము. వారి స్కూలు గది కూడ ఎసిదే అలాగే అందరిలాగా ఇడ్లీ, దోశ లాంటివి కాకుండా చాల ఖరీదైన, రుచికరమైన రకరకాల ఫుడ్ ఐటమ్స్ కొనిపెడుతుంటాము. అలాగే చిల్లర స్నేహాలు చేయకుండా ఎవరితో పడితే వారితో తిరక్కుండా కట్టడి చేస్తాము. చాలా క్రమశిక్షణగా పెంచుతున్నాము. అయినా వారు క్లాస్‌లో కనీసం టాప్ టెన్‌లో కూడా లేరు. మా అబ్బాయి వారంలో నాలుగు రోజులు తలనొప్పి, అంటుంటారు. కుదురుగా కూర్చుని చదవలేడు. పడుకుని చదువుతుంటాడు. చదివింది పరీక్షల్లో గుర్తుకు రావడం లేదని అందుకే మార్కులు తగ్గుతున్నాయని బాధ పడుతుంటాడు. మా అమ్మాయి పరిస్థితి దాదాపు అంతే, ఎప్పుడు ఏదో ఒక నొప్పి అంటుంటుంది. ఎంతసేపు చదివినా బుర్రకెక్కడం లేదని ఏడుస్తుంది. మా వారు పిల్లలను సరిగా పెంచడంలేదని నాపై కోపడుతుంటారు. నేను ఎంబిఎ చదివాను. మా వారు గ్రూప్ ఒన్ ఆఫీసరు అయినా పిల్లలు చదువులో వెనక బడటం చూసి బాధపడుతున్నాము. మా ఇంటిలో పని మనిషి కూతురు కూడా ప్రభుత్వ పాఠశాలలో ఐదవతరగతి చదువుతున్నది. ఆమెకు పదేళ్ళు ఉంటుంది. చాలా చలాకీగా తీరుగుతుంది. సెలవు రోజుల్లో తల్లితో పాటు వస్తుంది. తల్లికి సహాయపడాలన్న ఉద్దేశ్యంతో సగం పని తానే చేసేస్తుంది. చదువులో కూడా బాగా రాణిస్తున్నది. క్లాసులో ఎప్పుడు తానే ఫస్ట్ అని చెపుతుంది. ఇటీవల వారి పాఠశాలలో జరిగిన వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి పొందింది. ఆమెకు పాఠశాలవారు ఇచ్చిన సర్టిఫికెట్టు, మెడల్ తీసుకొచ్చి నాకుచూపి ఆశీస్సులు కోరింది. ఆ పాపను చూసి ముచ్చటవేసి 500 బహుమతిగా ఇచ్చాను. అయితే నా పిల్లలు అలా ఎందుకు రాణించలేకపోతున్నారో అర్థం కావడం లేదు. మా పిల్లలను గొప్పవారిగా తీర్చిదిద్దడానికి తగిన సలహాలు ఇవ్వండి. - ఒక సోదరి, విశాఖపట్నం

**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. నన్ను తప్పుగా అనుకోకపోతే మీరు పిల్లల పెంపకంలో చాల తప్పు చేస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే వారిని ఖైదీల్లా ఒక పరిధిలో బంధించారు. వారికి బాల్యం లేకుండా చేస్తున్నారు. హఠాత్తుగా వచ్చిన సంపద చూసి మురిసి పోయి పిల్లల్ని మరుగుజ్జులుగా మార్చేశారు. వారిని ఫారంకోళ్ళులాగా మార్చేశారు. పిల్లల పెంపకం అన్నది శాస్త్రీయమైన కళ లేదా కళాత్మక శాస్త్రం. పిల్లలకు ఇల్లు వికాస క్షేత్రం కావాలి. తల్లి గురువుగా, తండ్రి మార్గదర్శిగా ఉండాలి. వారిని సహజ సిద్ధంగా ఎదుగనివ్వాలి. ప్రకృతిని ఆస్వాదిస్తూ పెరగనివ్వాలి. స్నేహసంబంధాలు, ఆట, పాటలు, సరదాలు తీర్చుకోవడానికి అవకాశం కల్పించాలి. అప్పుడే వారిలో సమగ్ర వికాసం ఎదుగుదల ఉంటుంది. మీరు ముందు సమాజాన్ని, ప్రకృతిని గమనిచండి. మనం కుండీలో పెంచే మొక్కలు మూడునాలుగు రోజులు నీళ్ళు పోయకపోతే ఎండిపోతాయి. అదే అడవిలో మొక్కలు, చెట్టు నెలల తరబడి వర్షం పడకపోయినా బతికి ఉంటాయి. అంటే వాటి వేర్లు లోతుగా విస్తరించి ఉంటాయి. భూమిలో ఉన్న తేమను పీల్చుకుని జీవం సాగిస్తాయి. అలాగే గాలిలోని తేమను గ్రహిస్తాయి. అలాగే గొళ్లను పరిశీలించండి. కోళ్ళ ఫారాలలోని కోళ్ళను బయట వదిలితే ఎక్కువ దూరం నడవలేవు. గ్రామాలలో పెంచే నాటు కోళ్ల (దేశవాళి) పరుగులు తీస్తుంటాయి. అయితే అవి చాల ఎత్తుకు ఎగరలేవు. అడవిలో ఉన్న కోళ్ల ఒక చెట్టు మీద నుంచి మరొక చెట్టు పైకి ఎగిరి దూకగలవు. చాలా జోరుగా పరిగెత్త గలవు. అడవిలో ఉన్న ఏనుగుకు కోపం వస్తే చెట్టును కూడ తలతో గుద్ది నేలకు కూల్చివేయగలదు. అదే పెంపుడు ఏనుగు తనకాలికి కట్టబడి ఉన్న తాడును ఊడ తెంచలేదు. ఈ ఉదాహరణలు మీకు అర్థం అయితే మీ పిల్లలు ఎందుకు చురుగ్గా లేరో అవగతం అవుతుంది. మీకు ఎంత సంపద ఉన్నా పిల్లలు పిల్లలే అన్న విషయం గుర్తించండి. నిరంతరం ఎసి గదుల్లో ఉంటే రక్తప్రసరణ జీవన రసాయన చర్యలు సజావుగా ఉండవు. ఎండ తగలకపోతే విటమిన్ డి లభించదు. ఇంటి వంట లేదా భోజనాలు మానేసి కొని పెట్టే జంగ్‌ఫుడ్‌లో, చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది తప్ప పూర్తి పోషకాలు ఉండవు. ఎప్పుడూ ఇంటికి, గడికి పరిమితం అయిన పిల్లల్లో ఏకాగ్రత జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. కాబట్టి పిల్లల శరీరక, మానసిక వికాసం, ఆరోగ్యం, ఆనందం పట్ల శ్రద్ధ చూపండి. సమగ్ర వ్యక్తిత్వ వికాసం ముఖ్యమని గమనించండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

# స్నాక్స్‌తోనే సగం చేటు !



కుకీలూ కేకులూ మిఠాయిలూ కారప్పూసలూ.. ఇలా రకరకాల స్నాక్స్ తినే అలవాటు చాలామందికి ఉంటుంది. కానీ ఈ స్నాక్స్.. ఆరోగ్యకరమైన భోజనం తిన్న ఫలితాన్ని శరీరానికిఅందనివ్వడంలేదు. అంతేకాదు. ప్రపంచంలో నాలుగోవంతు మంది ఈ స్నాక్స్‌ను తినడం ద్వారా అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు అంటున్నారు కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్‌కు చెందిన నిపుణులు. అదెలా అంటే ఆరోగ్యకరమైన భోజనం చేసినప్పటికీ ప్రాసెస్ చేసిన అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర, కొవ్వు స్థాయులు పెరుగుతున్నాయి. దాంతో భోజన ఫలితం చేకూరకపోగా పక్షవాతం, గుండెజబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువవుతుంది. ఎందుకంటే రోజువారీ తినే ఆహారంలో 95 శాతం మందికి 25 శాతం క్యాలరీలు కుకీలూ, కేకులూ వంటి స్నాక్స్ నుంచే వస్తున్నాయి. అందువల్లే ఆరోగ్యసమస్యలు పెరుగుతున్నాయట. అదే వీటికి బదులుగా పండ్లూ, నట్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తడం లేదట. ఎందుకంటే ఇవి ఆకలిని తగ్గించి, జీవక్రియను పెంచడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. అంతేకాదు, స్నాక్స్‌ను రాత్రి తొమ్మిది తరువాత తినడం అస్సలు మంచిది కాదనీ హెచ్చరిస్తున్నారు. ❑

# పండుగ వేళ లక్ష్మీకళ ..









ఎన్ని నగలు ఉన్నా మన మగువల మనసు కొత్తవాటి కోసం ఎదురు చూస్తూనే ఉంటుంది. అసలే పండుగ. అమ్మవారిని భక్తితో పూజించే మనకు ఆమె రూపాలతో కొలువుదీరిన నగలు మరింత మెప్పిస్తాయనుకున్నారేమో! లక్ష్మీదేవి రూపాలతో ఉన్న చోకర్లు, నగలను సిద్ధం చేశారిలా ! ముచ్చటగా భలేగున్నాయి కదూ! ధరించిన మనకూ అందాన్ని తెస్తున్నాయి. కావాలంటే ప్రయత్నించి చూడండి.









# అత్తాకోడళ్లు స్నేహంగా..

కుటుంబ బాంధవ్యాల్లో అత్తాకోడళ్లది కొంచెం జటిలం. పిల్లీ ఎలుకల్లా గోడవపడతారని, ఉప్పునిప్పుల్లా చిటపట లాడతారని బోల్డన్ని వెక్కిరింతలూ వ్యంగ్యకు ఉన్నాయి. ఆ కోవకి చెందకుండా తల్లీబిడ్డల్లా ప్రేమగా, స్నేహంగా ఉండటం. కొందరు పిండి చేయడం, సముద్రాన్ని తోడిపోయడం అంత కష్టకాదు కానేకాదు. అందుకు మనోవిశ్లేషకులు సూచిస్తున్న ఈ సూత్రాలు పాటిస్తే చాలు.

- అత్తాకోడళ్ల ఇద్దరివీ చిన్న పరిస్థితులూ మనస్థితులూ అవడం వల్ల ఆలోచనలో. అలవాట్లలో తేడాలుండటం సహజం ముఖ్యంగా వంటావార్పూ, ఇల్లు సర్దడం లాంటి పనుల్లో కోడలి అలవాట్లను ఖండించబోతుంది లేదా సరి చేయబోతుంది అత్తమ్మ. ఆ మాత్రానికి వాదించడమో, కించ పడటమో కాకుండా వయసు పెద్ద అయ్యి నచ్చజెప్తే సరిపోతుంది.
- అవతలి వారి చర్యల కంటే మన ప్రతిచర్యల వల్లే కోపతాపాలు పెచ్చరిల్లుతాయి. ఒకవేళ అత్తగారు చెప్పింది సరికాదనిపిస్తే అందుకు రాద్ధాంతం చేసే బదులు శాంతంగా అభిప్రాయాం చెబితే ఆవిడ కూడా తన మనిషి అనే భావన కలగదు కదా!
- అందాకా తనచుట్టూ తిరిగిన కొడుకు కోడలికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో..ఏదో మిషంమీద కోపతాపాలు వ్యక్తం చేసి ఉండొచ్చు. ఆదేం శాశ్వతం కాదు.చిన్నపాటి ఉక్రోషమేనని అర్థం చేసుకుంటే సానుభూతి కలుగుతుందే తప్ప ద్వేషం కాలగదు. నిజానికి ఆలాంటి పరిస్థితి తలెత్తకుండా ఇద్దర్నీ సమంగా చూసుకోవాల్సిన బాధ్యత కొడుకుది. కాస్తంత సర్దుకుపోతే చాలు వాతావరణం కలుషితం కాదు.
- వయసు రీత్యా వచ్చే చిన్న చిన్న చాదస్తాలకు అగ్రం తెచ్చేసుకుని బీభత్సం సృష్టిచ కూడదు. అత్తను మామాలను అమ్మానాన్నలూ అనుకుని చూడండి. అత్తగారిలో తక్షణం మార్పొస్తుంది. తానూ ఒకనాటి కోడలినేనని గుర్తుచేసుకుని ఆత్మీయ సంబంధాన్ని కొనసాగిస్తుంది.
- పనంతా అత్తగారే చేయాలనుకుంటే ఆ దౌర్జన్యంతో మీమీద ప్రేమ ఇంకపోతుంది. వయసు పెరిగేకొద్దీ ఓపిక తగ్గుతుంది కనుక తేలికైన పనులే చేయనివ్వండి కొన్ని భర్తకూ అప్పగిస్తే ఎవరికీ భారమనిపించదు. ❑



# దీపాలతో పోటీపడి.. వెలిగిపోండి

వెలుగుల పండగ దీపావళికి.. సంప్రదాయ దుస్తులతో తళుక్కున మెరవాలనుకునేవారికి మొదటి ఎంపిక చీరే. దీన్ని కట్టడంతో పాటూ స్టైలింగ్ చేసుకోవడంలోనే దాగుంది సొగసంతా. మరి మీరు ముందుగానే సిద్ధం కావాలంటే ఈ చిట్కాలు పాటించాల్సిందే.



1. చీర కట్టుకుంటే.. బోలెడు నగలు వేసుకోవానలుకుంటారు కొందరు. హెవీ ఎంబ్రాయిడరీ బ్లవుజులు ఎంచుకున్నప్పుడు కాస్త పెద్ద ఇయర్ రింగ్స్, చేతికో బ్రాస్‌లెట్ సరిపోతుంది. అలాకాకుండా అన్నీ వేసుకుంటే అవి మిమ్మల్ని డామినేట్ చేసే అవకాశం ఉంది. సంప్రదాయంగా కనిపించాలనుకుంటే ప్లెయిన్ పట్టు చీరకట్టి.. ఒంటి నిండుగా నగలు వేసుకోండి తళుక్కుమంటారు.
2. చీర డిజైన్, రంగు విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో బ్లవుజుల విషయంలోనూ అంతే జాగ్రత్త తీసుకోవాలి. ఫ్యాషన్ పేరుతో మరీ బిగుతుగా ఉన్న బ్లవుజుల్ని ఎంచుకోకపోవడమే మంచిది. అవి పట్టకపోతే.. అసౌకర్యంతోపాటూ ఆహార్యం మొత్తం దెబ్బతింటుంది.
3. చీరలపైకి ప్లాట్‌ఫాం హీల్స్ లేదా వెడ్జెస్ వేసుకుంటుంటే మానేయండి. అవి ఏ మాత్రం బాగోవు. అలాగే ఫ్లాట్స్, సాధారణ స్లిప్పర్లు కూడా అంతగా నప్పవు. ఈ చెప్పులు మీ ఆహార్యాన్నే దెబ్బతీస్తాయి. ఇలాంటప్పుడు ఎత్తుమడమల చెప్పులు, స్టిలెట్టోలు బాగుంటాయి. దానివల్ల సన్నగానే కాదు.. పొడుగ్గానూ కనిపిస్తారు.
4. చాలామంది వెడల్పుగా పరచున్నట్లు ఉన్న పెట్టీకోట్లను ఎంచుకుంటారు. దానివల్ల లావుగా కనిపిస్తారు. చీ కూడా అసౌకర్యంగా అనిపిస్తుంది. అందుకే మీకు అతికినట్లు ఉండే రకాలనికే ప్రాధాన్యం ఇవ్వాలి.

# నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ విజయం




## 160 పరుగుల తేడాతో గెలుపు

## ఫోర్లతో విరుచుకు పడిన మలన్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** మెగా టోర్నీలో వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన ఇంగ్లాండ్ జట్టుకు ఎట్టకేలకు ఓ విజయం దక్కింది. నెదర్లాండ్స్‌పై ఇంగ్లాండ్ విజయం సాధించింది. 160 పరుగుల తేడాతో గెలిచింది. బట్లర్ సేన నిర్దేశించిన 340 పరుగుల ఛేదనలో నెదర్లాండ్స్ 37.2 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. తెలుగు మూలాలు ఉన్న నెదర్లాండ్స్ మిడిలార్డర్ బ్యాటర్ తేజ నిడమనూరు 34 బంతుల్లో 41 పరుగులతో నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మోయిన్ ఆలీ, అదిల్ రషీద్‌లు తలా మూడు వికెట్లు పడగొట్టారు. భారీ ఛేదనలో నెదర్లాండ్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగ లేదు. ఐదో ఓవర్లోనే ఆ జట్టు ఓపెనర్ మ్యాక్స్ ఔడౌడ్ 5 పరుగులతో వికెట్ కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ కొలిన్ అకర్‌మన్ డకౌట్ అయ్యాడు. వెస్లి బరెసి 37 పరుగులు, సిబ్రండ్ 33 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు.

ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. అయితే బరెసి రనౌట్ అవడంతో నెదర్లాండ్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. మహారాష్ట్రలోని పూణే వేదికగా బుధవారం జరిగిన వన్డ్ వరల్డ్ కప్ 40వ లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోరు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్, స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ సెంచరీతో నెదర్లాండ్స్ ఎదుట భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ వచ్చిన ఇంగ్లండ్ ఏడో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయింది. ఓపెనర్ జానీ బెయిర్ స్టో 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. కానీ మరో ఓపెనర్ డేవిడ్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్ ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన మలన్ రెండో వికెట్‌కు జో రూట్ 35 బంతులు, 28 పరుగులు, 1 ఫోర్ చచేసి 85 పరుగులు జోడించాడు. డేవిడ్ మలన్ 74 బంతుల్లో 87 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్సర్లు చేశారు. అలాగే స్టార్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ 84 బంతుల్లో 108 పరుగులు, 6 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ కొట్టి 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి ఇంగ్లండ్ జట్టు 339 పరుగుల భారీ స్కోరు చేసింది. మలన్, స్టోక్స్‌తో పాటు, చివర్లో క్రిస్ వోక్స్ 45 బంతుల్లో 51 పరుగులు, 5 ఫక్షర్లు, ఒక సిక్స్ చేయడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది. 20 ఓవర్లలో 130 పరుగులు, రెండు వికెట్లతో ఉన్న ఇంగ్లడ్ స్కోరు తర్వాత గాడితప్పింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ రివర్స్ స్వీప్ ఆడబోయిన రూట్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ 11 పరుగులతో పాటు, కెప్టెన్ జోస్ బట్లర్ 5 పరులుతో అలా వచ్చి ఇలా వెళ్లారు. మోయిన్ ఆలీ 4 పరులు చేసి అదే దారిలో నడిచాడు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో స్టోక్స్ కూడా ఆచితూచి ఆడాల్సి వచ్చింది. మరోపక్క 192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను బెన్ స్టోక్స్ ఆదుకున్నాడు. ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 81 బంతుల్లోనే 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన స్టోక్స్ ఆ తర్వాత రెచ్చిపోయి ఆడాడు. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4,6,6,6తో 80 పరుగుల్లోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90 పరుగుల్లోకి వచ్చిన స్టోక్స్ మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి వరల్డ్ కప్‌లో తన మొదటి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్టోక్స్ తర్వాత 50 పరుగులు చేయడగానికి 20 బంతులే తీసుకోవడం గమనార్హం. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. డచ్ బౌలర్లలో లీడె మూడు వికెట్లు తీయగా వాన్ బీక్, ఆర్యన్ దత్‌లు తలా రెండు వికెట్లు తీశాడు.

# ఐపిఎల్ బాటలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగాగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తన వైపునకు తిప్పుకునన ఐపీఎల్ విజయవంతం కావడానికి ఫ్రాంఛైజీలు తమ సొంత నగరాలలో ఆడటమేనన్నది జగమెరిగిన సత్యం.

ఈనేపథ్యంలో భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి బంగారు బాతుగుడ్డులా మారిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) బాటలోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పయనించేందుకు సిద్ధమైంది. 16 సీజన్లుగా దేశ వ్యాప్తంగానే గాక ప్రపంచ క్రికెట్ అభిమానులను తనవైపునకు తిప్పుకున్న ఐపీఎల్ విజయవంతం అయింది. గత ఏడాది ఐపీఎల్‌లో 10 జట్టు పాల్గొనగా హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగుళూరు, ఢిల్లీ, లక్నో, కోల్‌కతా, మొహాలీ, జైపూర్, అహ్మదాబాద్‌తో పాటు, రాజస్థాన్ ఆడిన పలు మ్యాచ్‌లో అస్సాంలోని గువహతిలో కూడా జరిగాయి. ఇప్పుడు ఇదే ఫార్ములా (హోం అండ్ అవే)ను డబ్ల్యూపీఎల్‌లో కూడా తీసుకువచ్చేందుకు బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో మొదలు కాబోయే రెండో సీజన్‌లో ముంబైతో పాటు, బెంగుళూరులో కూడా మ్యాచ్‌లను నిర్వహించే దిశగా బీసీసీఐ పావులు కదుపుతోంది.




# భారత్‌తో ఢీ కొట్టేది ఎవరు?

## ఆసక్తికరంగా మారిన ఫైనల్స్

## చివరి దశకు చేరిన వన్డే వరల్డ్ కప్

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్‌తో తలపడేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది. చివరి దశకు చేరిన వరల్డ్ కప్‌లో ఇప్పటికే రెండు జట్లు సెమీస్‌కు అర్హత సాధించగా, మరో రెండు బెర్తుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. వరల్డ్ కప్‌లో భారత్, దక్షిణాఫ్రికా ఇప్పటికే సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. లీగ్ దశలో 8 మ్యాచ్‌లు ఆడిన భారత్ అన్నింటిలోనూ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రత్యర్థిగా ఎవరు ఎదురుపడతారనేది సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. మిగిలిన రెండు సెమీస్ బెర్తుల కోసం నాలుగు జట్లు పోటీలో నిలిచాయి. వాటి పరిస్థితిని అంచనా వేస్తే ఆస్ట్రేలియా సెమీస్‌కు చేరుకుంది. అయితే ఏ స్థానమనేది మిగిలిన మ్యాచ్‌లు, జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంది. ఇక వరల్డ్ కప్‌లో భారత్ తర్వాత మొదట్లో సాధికారికంగా ఆడిన జట్టు కివీస్. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో గెలిచి సెమీస్ వైపు పరుగులు తీసింది. కానీ ఆ తర్వాతే




న్యూజిలాండ్ బోల్తా పడింది. మళ్లీ నాలుగు ఓటములను చవిచూసి సెమీస్ బెర్తు కోసం పోరాడాల్సిన పరిస్థితిని తెచ్చుకుంది. ప్రస్తుతం 8 మ్యాచ్‌ల్లోన నాలుగేసి విజయాలు, ఓటములతో ఎనిమిది పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఈ నెల 9వ తేదీన తలపడనుంది. ఇందులో గెలిచినా సెమీస్‌కు చేరుతుందనే నమ్మకం లేదు. పాక్, ఆఫ్ఘన్ తమ ఆఖరి మ్యాచ్‌ల్లో ఓడితేనే కివీస్ నాకౌట్ దశకు చేరుకుంటుంది. కివీస్‌కు ఓటమి ఎదురైతే మాత్రం సెమీస్‌పై ఆశలు వదులుకోవాల్సి ఉంటుంది. నెట్‌రన్‌రేట్ ప్రకారం బెర్త్ దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. పాకిస్తాన్ విషయానికి వస్తే ఇప్పటి వరకూ పాక్ జట్టు ఆడిన తీరును చూసిన తర్వాత సెమీస్ రేస్‌లో నిలుస్తుందని ఎవరూ భావించ లేదు. అందుకే పాక్‌ను ఎవరి అంచనాలకు అందని జట్టుగా భావిస్తుంటారు. ప్రస్తుత వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ 8 మ్యాచ్‌లలో 4 విజయాలు, మనో 4 ఓటములతో 8 పాయింట్లు సాధించింది. గత మ్యాచ్‌లో కివీస్‌పై అద్భుత విజయంతో నెట్‌రన్‌రేట్‌ను కూడా మెరుగుపరచుకుంది. తన చివరి మ్యాచ్ అయిన ఈ నెల 11వ తేదీన ఇంగ్లాండ్‌తో పాక్ తలపడనుంది. ఫామ్ పరంగా ఇంగ్లాండ్ అంత గొప్పగా ఏమీ లేదు. పాక్ భారీ విజయం సాధిస్తే మాత్రం సెమీస్‌లో బెర్తు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ ఓడినా చోటు కలిగివే చాన్స్ కూడా ఉన్నాయి. ఇతర జట్లు ఫలితాలు, రన్‌రేట్ కీలకంగా మారుతుంది. కాగా ఆఫ్ఘనిస్తాన్ విషయానికి వస్తే సంచలన విజయాలతో ఆఫ్ఘన్ జట్టు వరల్డ్ కప్ సెమీస్ రేసును రసవత్తరంగా చేసింది. ఇంగ్లాడ్‌ను ఓడించిన తర్వాత కివీస్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన ఆఫ్ఘన్ జట్టు వేగంగా పుంజుకుంది. వరుసగా పాకిస్థాన్, శ్రీలంక, నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీస్ రేస్‌లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 3 ఓటములతో 8 పాయింట్లను సాధించింది. అయితే ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పొందింది. న్యూజిలాండ్, పాకిస్థాన్‌తో పోలిస్తే సెమీస్ అవకాశాలు ఆఫ్ఘన్‌కే కాస్త ఇబ్బందికరం. ఇక దక్షిణాఫ్రికాతో ఈ నెల 10వ తేదీన ఆఫ్ఘన్ జట్టు ఆడనుంది. ఇప్పటికే సంచలన విజయాలు సాధించిన ఆఫ్ఘన్ అలాంటి ప్రదర్శననే పునరావృతం చేసి ఒక్క మ్యాచ్ గెలిచినా సెమీస్‌కు చేరే అవకాశం దక్కుతుంది. ఆఫ్ఘన్ చివరి రెండు మ్యాచ్‌లను గెలిస్తే మాత్రం పాక్, న్యూజిలాండ్ ఇంటిముఖం పట్టాల్సిందే. కానీ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో భారత్ తొలి స్థానాన్ని ఎవరూ ఆక్రమించే అవకాశలు లేవు. రెండు, మూడు స్థానాల కోసం దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి. నాల్గవ స్థానంలోకి ఎవరు వస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఇక సెమీస్‌లో తొలి స్థానంలో ఉన్న జట్టు నాలుగ స్థానంలో ఉన్న జట్టుతో ఆడనుంది. రెండో స్థానంలో ఉన్న జట్టు మూడో స్థానంలో ఉన్న జట్టుతో తలపడనుంది.

# అదానీ ప్రాజెక్టులోకి యుఎస్ నిధులు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** శ్రీలంక రాజధాని కొలంబోలో అదానీ గ్రూప్ అభివృద్ధి చేస్తోన్న నౌకాశ్రయానికి రుణం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. అగ్రరాజ్యానికి చెందిన ఆర్థికాభివృద్ధి సంస్థ 'ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డిఎఫ్‌సి)' 533 మిలియన్ డాలర్లు ఇవ్వనుంది. భారత్‌లో అతి పెద్ద పోర్టుల నిర్వహణ సంస్థ 'అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ (ఎపిసెజ్)', శ్రీలంకకు చెందిన జాన్ కీల్స్ హోల్డింగ్స్, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కలిసి 'కొలంబో వెస్ట్ ఇంటర్నేషనల్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్(సిడబ్ల్యూఐటి)' అనే కన్సార్షియాన్ని ఏర్పాటు చేశాయి. సిడబ్ల్యూఐటియే పోర్టు అభివృద్ధిని చేపడుతోంది. తాజాగా అమెరికా డిఎఫ్‌సి ఈ సంస్థకే నిధులు అందచేయనుంది. ఇలా అదానీ గ్రూప్ చేపట్టిన ఓ ప్రాజెక్టుకు అమెరికా నిధులు అందచేయడం ఇదే తొలిసారి. దక్షిణాసియాలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడం కోసమే అమెరికా ఈ నిర్ణయం తీసుకుందని నిపుణులు విశ్లేషిస్తుండడం విశేషం. కొలంబో పోర్టులోని డీప్‌వాటర్ షిప్పింగ్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధికి అమెరికా నిధులు అందచేస్తోందని, 'ఎపిసెజ్' ప్రకటించింది. శ్రీలంకలో ప్రైవేట్ రంగ వృద్ధికి ఈ నిధులు దోహదం చేస్తాయని పేర్కొంది. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు కావాల్సిన విదేశీ మారక నిల్వలూ సమకూరుతాయని తెలిపింది. స్మార్ట్, గ్రీన్‌పోర్టుల వంటి సుస్థిర మౌలిక వసతుల అభివృద్ధిలో అమెరికా, శ్రీలంక, భారత్‌ల సమన్వయం దీనితో మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడింది.



అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో కీలక ప్రాజెక్టులకు డిఎఫ్‌సి ఆర్థిక పరిష్కారాలను అందచేస్తుంటుంది. ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, మౌలిక వసతులు, వ్యవసాయం, చిరు వ్యాపారాలు, ఆర్థిక సేవలరంగానికి కావాల్సిన ఆర్థిక సాయం చేస్తుంటుంది. హిందూమహాసముద్రంలో కొలంబో పోర్టు అతిపెద్ద, అత్యంత రద్దీ నౌకాశ్రయం. 2021 నుంచి ఈ పోర్టు సామర్థ్యంలో 90శాతం వినియోగంలో ఉంది. తాజా ప్రాజెక్టు పూర్తయితే, 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతు రేవు అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా 24వేల టిఇయుల భారీ కంటైనర్ వెసెల్స్ కూడా ఆగేందుకు సదుపాయాలు ఉంటాయి. డిఎఫ్‌సి నిధులను ఎపిసెజ్ సిఇఒ కరణ్ అదానీ స్వాగతించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీలంక వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో గణనీయ మార్పు వస్తుందని తెలిపారు.

# వాణిజ్యం

## భారత్ వృద్ధి రేటింగ్‌ను సవరించిన ఫిచ్..




**న్యూఢిల్లీ, నవంబరు 8:** మాంద్యం పరిస్థితులు ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టేసినా, ఇండియా ఓ బ్రైట్ స్పాట్‌గా దూసుకుపోతోంది. అగ్ర రాజ్యాలు కూడా వృద్ధిబాటలో డకౌట్ అవుతున్న వేళ భారత్ మాత్రం పరుగులు పెడుతోంది. ఇప్పటికే పలు సంస్థలు ఇండియా వృద్ధిపై సానుకూల దృక్పథాన్ని కనబరిచాయి. తాజాగా భారత్‌పై ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ తన అంచనాలను విడుదల చేసింది. భారత్ మిడ్-టర్మ్ వృద్ధి అంచనాలను రేటింగ్ సంస్థ ఫిచ్ అప్‌డేట్ చేసింది. గతంలో ఇచ్చిన 5.5 శాతం వృద్ధి రేటుకు మార్పులు జోడించింది. 70 బేసిస్ పాయింట్ల మేర పెంచి 6.2శాతానికి తీసుకెళ్లింది. అయితే ఇదే సమయంలో పొరుగు దేశం చైనా రేటింగ్‌ను మాత్రం దారుణంగా కట్ చేసింది. ఇండియా, మెక్సికోల వృద్ధిరేటు పట్ల తమకు నమ్మకం ఉందని ఫిచ్ ప్రకటించింది. దీంతో ఈ దేశాల రేటింగ్‌ను గణనీయంగా అప్‌గ్రేడ్ చేసింది. మెరుగైన మూలధన వ్యయం, లేబర్ రేషియో ఆధారంగా తన ఔట్‌లుక్‌ను మార్చుకున్నట్లు నివేదికలో పేర్కొంది. ఉపాధి రేటు, కార్మిక ఉత్పాదకత అంచనాలు, పని వయస్సు జనాభాలో పెరుగుదల ఇందుకు కారణాలుగా చెప్పింది. ఇదే సమయంలో వివిధ దేశాల రేటింగ్‌ను ఫిచ్ తగ్గించింది. చైనా వృద్ధి అంచనాను 5.3శాతం నుంచి 4.6శాతానికి, రష్యా 1.6నుంచి 0.8, దక్షిణ కొరియా 2.3 నుంచి 2.1, దక్షిణాఫ్రికా మునుపటి అంచనాను 1.2శాతం నుంచి ఒక శాతానికి కట్ చేసింది. సానుకూల సర్దుబాట్లు ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చితి, మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావం వెరసి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లను ప్రభావితం చేసినట్లు పేర్కొంది.

## ఎస్ఎఆర్ టెలివెంటర్స్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, నవంబరు 8:** ఎస్ఎఆర్ టెలివెంటర్స్ ఐపిఒ ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలను అందించింది. వాస్తవంగా కంపెనీ ఇష్యూ ధర కంటే 91శాతం ప్రీమియం రేటు అయిన 105 రూపాయల వద్ద ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో స్టాక్ అరంగేంట్రం చేసింది. వాస్తవానికి కంపెనీ తన షేర్ ధరను ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం రూ.55గా నిర్ణయించింది. అయితే లిస్టింగ్ ముందు కూడా కంపెనీ షేర్ ధర 96శాతం గ్రేమార్కెట్ ప్రీమియం కలిగి ఉంది. గ్రేమార్కెట్ అంచనాలకు అత్యంత దగ్గరగా బలమైన ప్రవేశాన్ని ఎస్ఎఆర్




టెలివెంటర్స్ నమోదు చేసింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్ల సంపద అమాంతం రెండింతలైంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి 24.75 కోట్ల రూపాయలను సమీకరించింది. నవంబరు 1న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరచుకున్న ఐపిఒ నవంబరు 3న ముగిసింది. దీని కోసం కంపెనీ ప్రైస్ బ్యాంకు రూ.52-55గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఎస్ఎఆర్ టెలివెంటర్ ఇష్యూ 2678 సార్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. ఇష్యూ సైజు 32.28 లక్షల షేర్లు మాత్రమే ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్ల నుంచి 86.38 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 715 సార్లు, రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 222 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాల కంటే 77 రెట్లు దరఖాస్తులను అందుకుంది. తాజాగా సమీకరించిన సొమ్మును కంపెనీ 5జి/4జి టవర్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం ఉపయోగించనుంది. అలాగే రుణాల చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని చూస్తోంది.

# గోల్డ్ బాండ్లలో పెట్టుబడితో భారీ రిటర్న్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆర్‌బిఐ తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్లలో తొలి విడతలోనే ఇన్వెస్ట్ చేసిన వారికి అదిరిపోయే లాభాలు రానున్నాయి. దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని 2015 నవంబర్‌లో ఆర్‌బిఐ తీసుకొచ్చిన విషయం విదితమే. 8యేళ్ల కాలపరిమితితో వస్తున్న ఈ బాండ్ల గడువు ఈ యేడాది నవంబరు 30తో ముగియనుంది. ప్రస్తుతానికి బాండ్ల మెచ్యూరిటీపై ధరలను నిర్ణయించనప్పటికీ, ప్రస్తుత బంగారం ధర వద్ద లెక్కిస్తే మంచి ప్రతిఫలం లభించే అవకాశం ఉంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ ఈ గోల్డ్ బాండ్లను జారీచేస్తుంటుంది. ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ తేదీలను ప్రకటిస్తుంది. గ్రాము ధర నిర్ణయించేందుకు సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇప్పుడు మెచ్యూరిటీ విషయంలోనూ సూత్రం వర్తించనుంది. 2015 నవంబర్‌లో తొలి విడత గోల్డ్ బాండ్లను జారీచేసినప్పుడు గ్రాము ధరను రూ.2,684గా నిర్ణయించారు. ప్రస్తుతం అంతర్జాతీయ ధరలు అధికంగా ఉన్నాయి. దీపావళి సాధారణంగానే దేశీయంగా బంగారం ధరలు అధికంగా ఉంటాయి. ఆ లెక్కన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారం ధర గ్రాము రూ.6వేలు పైనే ఉండనుంది. నవంబరు 30న మెచ్యూర్ అయ్యే బాండ్లకు గాను ఆర్‌బిఐ నెలాఖరును ధర నిర్ణయించనుంది. ఆ లెక్కన దాదాపు డబుల్ కంటే ఎక్కువే రిటర్న్లు రానున్నాయి. సావరిన్ గోల్డ్ బాండ్లలో 8 యేళ్ల క్రితం ఓ లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి ఉంటే, ప్రస్తుత అంచనా ప్రకారం రూ.2.20 లక్షలపైనే ప్రతిఫలాన్ని అంచనా వేయొచ్చు. అంటే దాదాపు 120 శాతం ప్రతిఫలం లభిస్తుంది. యేడాదికి వార్షిక సమ్మిళిత వృద్ధిరేటు 10శాతానికిపైనే గిట్టుబాటు అవుతుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. యేటా 2.50 శాతం నామమాత్రం వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బిఐ చెల్లిస్తుంది. అంటే సగటున 12-13 శాతం వృద్ధితో ప్రతిఫలం పొందొచ్చు. ఒకవేళ గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేయాలంటే షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన తేదీలను ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది.




## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా దాదాపు అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 33.21 పాయింట్లు పుంజుకుని 64,975.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.80 పాయింట్లు పెరిగి 19,443.50 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.28 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఐటిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ఏకీకృత నికర లాభం ఆరింతలు పెరిగి రూ.850.9 కోట్లకు చేరింది. ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.1,474.7 కోట్ల నుంచి రూ.3,256 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు బుధవారం 5.01శాతం పెరిగి రూ.830.60 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ స్టాండలోన్ నికర లాభం రెండింతలకు పైగా పెరిగి రూ.16కోట్లకు చేరింది. క్రితం యేడాదితో పోలిస్తే ఆదాయం రూ.80.29 కోట్ల నుంచి రూ.201 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు 3.80శాతం పెరిగి రూ.827 వద్ద నిలిచింది.



## ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశంలో సేంద్రియ ఉత్పత్తులను పండించే వారి కోసం నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఎన్‌సిఒఎల్‌లో భాగంగా ఆరు ఉత్పత్తులతో 'భారత్ ఆర్గానిక్స్' బ్రాండ్‌ను అమిత్ షా విడుదల చేశారు. త్వరలో ఇది భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా నమ్మకమైన బ్రాండ్‌గా మారుతుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఒఎల్ లోగో, వెబ్‌సైట్‌ను విడుదల చేసి, ఐదు సహకార సంఘాలకు ఎన్‌సిఒఎల్ ధ్రువ పత్రాలను అంద చేశారు. 'భారత్ ఆర్గానిక్స్ బ్రాండ్ ద్వారా సేంద్రియ పద్ధతిలో పండించిన కందిపప్పు, శనగ పప్పు, పంచదార, రాజ్మా, బాస్మతి బియ్యం, సోనామసూరి బియ్యంలను విక్రయిస్తారు. డిసెంబర్ నాటికి ఈ బ్రాండ్ కింద మరో 20 ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొస్తాం. మదర్ డెయిరీ సఫల్ అవుట్‌లెట్లతో పాటు, ఆన్‌లైన్‌లో భారత్ ఆర్గానిక్స్ ఉత్పత్తులను కొనుగోలు చేయొచ్చు. క్రమంగా ఈ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తాం. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన లాభాల్లో 50శాతం నేరుగా వాటిని పండించిన వారి ఖాతాలకు బదలీ అవుతాయి' అని అమిత్ షా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో 749 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2020 నాటి డేటా ప్రకారం సేంద్రియ వ్యవసాయం చేసే దేశాల్లో భారత్ నాలుగో స్థానంలో ఉంది. భారత్‌లో 27 లక్షల హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం జరుగుతోంది. 2022-23 గణాంకాల ప్రకారం భారత్‌లో యేటా 29 లక్షల టన్నుల సేంద్రియ ఉత్పత్తులను పండిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.